## తెలంగాణ ప్రభుత్వం

## పాఠశాల విద్యాశాఖ

# విజయ పథం

## (ఎస్.ఎస్.సి. పరీక్షల కొరకు 40 రోజుల కార్యక్రమం)

# సాంఘిక శాస్త్రం

## జిల్లా విద్యాశాఖ, వరంగల్ (గ్రామీణ) జిల్లా

**KIND HEARTED PEOPLE GROUP-**
**HANAMKONDA వారి సౌజన్యంతో...**

www.bestsocialteacher.com

## ముందుమాట

దేశభవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మింపబడుతుందన్న పెద్దల మాటను గుర్తుంచుకొని, గుర్తించి కృషిచేయాల్సిన తరుణమిది. ఎన్నో సంవత్సరాల పోరాట ఫలితంగా సాధించుకున్న తెలంగాణ పునర్నిర్మాణానికి లేదా బంగారు తెలంగాణ నిర్మాణానికి "విద్యాభివృద్దే" ప్రధాన లక్ష్యం.

విద్యార్థి జీవితంలో పదవతరగతి ఒక మలుపు. ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులు, సమాజం ఆసక్తితో, ఉత్కంఠతో ఎదురుచూసే ఒక శాశ్వత ఫలితం, భవిష్యత్ పునాది.

ఈ ఆవశ్యకతను దృష్టియందుంచుకొని పదవతరగతి విద్యార్థులకు పరీక్షల పట్లగల భయాన్ని పోగొట్టడమే కాక, స్పష్టమైన అవగాహనను కల్పించి, ప్రతి విద్యార్థి స్వేచ్ఛగా (భయరహిత వాతావరణం) పరీక్షలకు హాజరు కాగల మానసిక స్థితిని కల్పించాలన్నదే మా ఉద్దేశం. దీనికి అనుగుణంగా పరీక్షలకు నలుభైరోజుల ముందు నుండి ప్రణాళికాబద్ధమైన పున:శ్చరణ జరుపాలని నిర్ణయించనైనది.

నిరంతర సమగ్ర మూల్యాంకనంలో భాగంగా నిరంతరం విద్యార్థి ప్రగతిని మదింపు చేస్తూ పరీక్షలంటే ప్రత్యేకం కాదు, చదువులో అంతర్భాగమే అను భావనను పెంపొందిస్తున్నాం. అయినప్పటికీ విద్యార్థిపై ఒత్తిడి లేకుండా విషయాల వారిగా, ఆయా విషయాలలో గల సామర్థ్యాల భారత్వం ఆధారంగా ప్రణాళిక సిద్ధం చేయడం జరిగింది. ఈ అమలు పరిచే క్రమంలో మీమీ పాఠశాలలోని విద్యార్థుల స్థాయి భేదాలను గుర్తించి, అమలు పరుచుకోవాల్సియుంటుంది. అంటే ఇందులో ఇచ్చిన అంశాలను విద్యార్థులకు అర్థమయ్యేలా అభ్యాసం చేయించాలి.

ప్రతి విద్యార్థి అతని తల్లిదండ్రులు అతని ఫలితం బాగుండాలని మంచి జిపిఎ సాధించాలని ఆశిస్తారు. వారి ఆశలకు, ఆశయాలకు ఉపాధ్యాయులు బలంగా నిలవాలి. అతని విజయానికి మార్గదర్శులు కావాలి.

ఆ దిశలో మీకు తోడుగా (సహాయకారిగా) ఉండేదే.

ఈ **'విజయ పథం"**

***నూతన సంవత్సర శుభాకాంక్షలతో....***

**మీ**

**జిల్లా విద్యాశాఖాధికారి**
**వరంగల్ రూరల్**


www.bestsocialteacher.com

# <u>సందేశము</u>

**ఉపాధ్యాయ మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.**

బంగారు తెలంగాణ నిర్మాణం విద్యాభివృద్ధితోనే జరుగుతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తూ, ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు ఈ పోటీ ప్రపంచాన్ని పరిచయం చేయగలిగినవారు మీరు మాత్రమే. వారి జీవితాన్ని ఉన్నత లక్ష్యంవైపు మళ్లించగల శక్తి సంపన్నులు మీరు.

ఆ దిశలో ఉన్నత ప్రమాణాలు గలిగిన నాణ్యమైన విద్యను అందించాల్సిన అవసరం ఉన్నది. నిరంతర సమగ్ర మూల్యాంకన విధానంలో (సిసిఇ) విద్యార్థి యొక్క స్వీయ వ్యక్తీకరణ ప్రధానం కాబట్టి, తరగతి గదిలో విద్యార్థి యొక్క భాగస్వామ్యాన్ని పెంచి, దైనందిన జీవితంలో తాను నేర్చుకున్న విషయాన్ని ఉపయోగించుకునేలా తీర్చిదిద్దాల్సిన ప్రయత్నం చేయాల్సియున్నదన్న విషయం మీకు తెలుసు.

పాఠశాల విద్యకు చివరి తరగతే కాక, భావి జీవితానికి పదవతరగతి మార్గదర్శిగా నిలుస్తుంది. ఈ విషయాన్ని గుర్తించి పరీక్షలకు నలుభై (40) రోజుల ముందునుంచి విద్యార్థిని పరీక్షలకు సంసిద్ధులను ఎలా చేయాలో తెలుపుతూ, వారిలోని భయాన్ని పోగొట్టే విధంగా మీరు రూపొందించిన ఈ “విజయ పథం” (కరదీపిక) బాగుంది. మీ కృషి అభినందనీయం.

**జిల్లా కలెక్టర్**
**వరంగల్ (రూరల్)**


www.bestsocialteacher.com

# సాంఘిక శాస్త్రం

## ముందుమాట

సాంఘిక శాస్త్ర విషయ పునర్విమర్శ ప్రణాళికాబద్ధంగా జరగాలి. ప్రతి పాఠ్యాంశంలో ఉన్న మౌళిక భావనలపై విద్యార్థులకు పూర్తి అవగాహన కలగాలి. పాఠ్యాంశాలలోని ముఖ్య భావనలను మరియు వాటి అంతరసంబంధాలను గుర్తించి ప్రశ్నల రూపాన్ని ముందే ఊహించే విధంగా విద్యార్థులను సంసిద్ధులను చేయాలి. ప్రతి పాఠ్యాంశాన్ని విద్యా ప్రమాణాల ద్వారా అధ్యయనం చేస్తూ ఆయా విద్యా ప్రమాణాల కనుగుణంగా సమాధానాలు రాసే విధంగా విద్యార్థులను సమాయత్తపరచాలి.

ఇందుకోసం ఒక్కొక్క పాఠ్యాంశానికి రెండు రోజుల సమయం కేటాయించబడింది. మొదటగా ఉపాధ్యాయుడు విద్యార్థులకు పాఠ్యాంశంలోని ముఖ్య భావనలు, వాటి అంతర సంబంధాల గూర్చి అవగాహన కలిగించాలి. ఆయా విద్యా ప్రమాణాలలో అడిగే ప్రశ్నలను ఊహించాలి. వారాంతంలో మూడు లేదా నాలుగు విద్యా ప్రమాణాలను పరిశీలించుటకు పరీక్ష నిర్వహించి, జవాబులను పరిశీలించి విద్యార్థులకు తగు సూచనలు, సలహాలు ఇవ్వాలి.

ఆ విధంగా 40 రోజులలో పాఠ్యాంశాలన్నింటినీ పునర్విమర్శచేసి విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధులను చేయాలి.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధను కనబరచి ఏ విద్యా ప్రమాణాలకు సంబంధించిన ప్రశ్నలు రాయడంలో వెనుకబడుతున్నారో గుర్తించి, తగిన తర్ఫీదు(సలహాలు, సూచనలు) నివ్వాలి. పటనైపుణ్యాలు, కరపత్రాన్ని తయారు చేయడం, లేఖలు రాయడం, నినాదాలు తయారు చేయడం, మహోన్నత వ్యక్తులలో నీకు నచ్చిన అంశాలను గుర్తించడం లాంటి వాటి పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి. ఆ విధంగా చేయడం ద్వారా సాంఘికశాస్త్రంలో వంద శాతం ఫలితాలను సాధించడమే కాకుండా అత్యధిక ఉత్తమ గ్రేడులను సాధించవచ్చు.

సాంఘికశాస్త్ర ఉపాధ్యాయ బృందం

వరంగల్ జిల్లా (గ్రామీణ)


www.bestsocialteacher.com

పదవ తరగతి విద్యార్థులకు

40 రోజుల పునఃశ్చరణ

# కరదీపిక

## విషయం: సాంఘికశాస్త్రం

**రూపకల్పనలో పాల్గొన్నవారు:**


యం. కనకయ్య, జి.ప.ఉ.పా. ఊరుగొండ,
మం. దామెర.

జి. నరేందర్‌రెడ్డి, జి.ప.ఉ.పా. దుగ్గొండి,
మం. దుగ్గొండి.

యన్. రాధాకిష్ణ, జి.ప.ఉ.పా. బుధరావుపేట,
మం. ఖానాపూర్.

వి. సతీష్ ప్రకాష్, జి.ప.ఉ.పా.మచ్చాపూర్,
మం. గీసుగొండ.

జి. భుజంగరావు, జి.ప.ఉ.పా. లోహిత,
మం. సంగెం.

## రివిజన్ ప్లాన్

| రోజు | పాఠం | |
|---|---|---|
| 1,2. | 22 | తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం |
| 3,4. | 21 | సమకాలీన సామాజిక ఉద్యమాలు |
| 5,6. | 20 | ప్రపంచ యుద్ధాల తర్వాత ప్రపంచం, భారతదేశం |
| 7,8. | 19 | రాజకీయ ధోరణుల ఆవిర్భావం : 1977-2000 |
| 9,10 | 18 | స్వతంత్ర భారతదేశం (మొదటి ముప్పై సంవత్సరాలు 1947-1977) |
| 11,12. | 17 | స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం |
| 13,14 | 16 | భారతజాతీయోద్యమం - దేశ విభజన, స్వాతంత్ర్యం : 1939-1947 |
| 15,16 | 15 | వలసపాలిత ప్రాంతాలలో జాతి విముక్తి ఉద్యమాలు |
| 17,18. | 14 | ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం - 1900-1950 భాగం -2 |
| 19,20 | 13 | ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం - 1900-1950 భాగం -1 |
| 21,22 | 12 | సుస్థిర అభివృద్ధి - సమానత |
| 23,24 | 11 | ఆహార భద్రత |
| 25,26 | 10 | ప్రపంచీకరణ |
| 27 | 9 | రాంపురం : గ్రామ ఆర్థిక వ్యవస్థ |
| 28 | 8 | ప్రజలు - వలసలు |
| 29 | 7 | ప్రజలు - నివాస ప్రాంతాలు |
| 30 | 6 | భారతదేశం - ప్రజలు |
| 31,32 | 5 | భారతదేశ నదులు, నీటి వనరులు |
| 33,34 | 4 | భారతదేశ శీతోష్ణస్థితి |
| 35,36 | 3 | ఉత్పత్తి ఉపాధి |
| 37,38 | 2 | అభివృద్ధి - భావనలు |
| 39,40 | 1 | భారతదేశం : భౌగోళిక స్వరూపం |


www.bestsocialteacher.com

# 1. భారతదేశం : భౌగోళిక స్వరూపాలు

## ముఖ్య భావనలు :

**1. ఉనికి :**

- భారతదేశం $8^0 4^1$ మరియు $37^0 6^1$ ఉత్తర అక్షాంశాల మధ్య, $68^0 7^1$ మరియు $97^0 25^1$ తూర్పు రేఖాంశాల మధ్య ఉంది.
- భారతదేశం ఉత్తర దక్షిణాల మధ్య గల దూరం 3214 కి.మీ. తూర్పు పడమరల మధ్య గల దూరం 2933 కి.మీ.లు.

**2. భూగర్భనేపథ్యం :**

- ప్రపంచ భూభాగం రెండు ప్రధాన భూఖండాల నుంచి ఏర్పడ్డాయి. ఇవి అంగారా భూమి (లారేషియా), గోండ్వానా భూమి.
- భారతదేశ భూభాగం గోండ్వానా భూభాగం లోనిది.

**3. ముఖ్యమైన భౌగోళిక స్వరూపాలు :**

హిమాలయాలు

- ఉత్తరం వైపు ఒక చాపం వలె పడమర నుండి తూర్పునకు 2400 కి.మీ. పొడవున.
- మధ్య తూర్పు ప్రాంతంలో 200 కి.మీ., పశ్చిమ ప్రాంతంలో 500 కి.మీ. వెడల్పు

**హిమాద్రి :**

- అన్నింటికన్న ఉత్తరంగా ఉన్న పర్వతశ్రేణి.
- సగటు ఎత్తు 6100 మీ.

**నిమ్న హిమాలయాలు :**

- హిమాద్రికి దక్షిణంగా ఉన్న పర్వతశ్రేణి
- ఎగుడు దిగుడులు కల్గి, 3700-4500 మీ ఎత్తు
- పిర్ పంజాబ్, మహాభారత శ్రేణులు ముఖ్యమైనవి.
- ప్రఖ్యాత లోయలు కాశ్మీర్, కంగ్ర మరియు కులు (హిమాచల్ ప్రదేశ్)
- ముఖ్యమైన వేసవి విడిది ప్రాంతాలు సిమ్లా, ముస్సోరి, నైనిటాల్, రాణిఖేల్.

**శివాలిక్ శ్రేణి :**

- హిమాలయాలలో దక్షిణంగా ఉన్న పర్వతశ్రేణి


www.bestsocialteacher.com

- 10–15 కి.మీ. వెడల్పు.
- పర్వతాల ఎత్తు 900–1100 మీ.

**వివిధ ప్రాంతాలలో పేర్లు :**

జమ్ము కొండలు – జమ్ము

మిష్మికొండలు – అరుణాచల్ ప్రదేశ్

కచార్ – అసోం

డూన్ :

- నిమ్న హిమాలయాలు, శివాలిక్ పర్వత శ్రేణుల మధ్య ఉండే లోయలను 'డూన్'లు అంటారు.

ఉదా ॥ డెహ్రాడూన్, కోట్లిడూన్, పాట్లిడూన్

- హిమాలయాలకు తూర్పు సరిహద్దుగా బ్రహ్మపుత్రలోయ ఉంది.




## 2. గంగా – సింధు మైదానం :

- గంగా, సింధు, బ్రహ్మపుత్ర మరియు వాటి ఉపనదుల వల్ల ఏర్పడిన విశాల ఉత్తరమైదానం.

**అంతర్వేది :** రెండు నదుల మధ్య గల ప్రాంతం

**భాబర్ :** శివాలిక్ పర్వత భాగంలో 8–16 కి.మీ. వెడల్పు గల రాళ్ళు, గులకరాళ్ళు వంటి ప్రాంతం.

**టెరాయి :** చిత్తడి ప్రదేశం


www.bestsocialteacher.com




| **పడమటి కనుమలు** | **తూర్పు కనుమలు** |
|---|---|
| – పడమటి తీరంలో | – ఉత్తరాన మహానది లోయనుండి నీలగిరి పర్వతాల వరకు |
| – అవిచ్ఛిన్న శ్రేణులగా ఉండి మధ్యలో కొన్ని కనుమలు | – విచ్ఛిన్న శ్రేణులు |
| – ఎత్తు ఎక్కువ | –ఎత్తు తక్కువ (సగటు ఎత్తు 900 మీ॥ మించదు) |
| –1600 కి.మీ. పొడవు | –ఎత్తైన పర్వతం అరోమాకొండ చింతపల్లి (ఆం.ప్ర) |
| – పళని (తమిళనాడు),అనైముడి, కార్డమం (కేరళ) కొండలు. | – నల్లమల, వెలికొండ, పాలకొండ, శేషాచలం కొండలు. |

| **పశ్చిమ తీర మైదానం** | **తూర్పుతీర మైదానం** |
|---|---|
| 1. పశ్చిమకనుమలకు అరేబియాసముద్రానికిమధ్య | 1. తూర్పుకనుమలకు బంగాళాఖాతానికిమధ్య |
| 2. రాన్ ఆఫ్ కచ్ నుండి కన్యాకుమారి వరకు (గుజరాత్) | 2. మహానది (ఒడిశా) నుంచి కావేరి డెల్టా (తమిళనాడు) వరకు |
| 3. వెడల్పు తక్కువ | 3. వెడల్పు ఎక్కువ |
| 4. కొంకణ్ తీరం (మహారాష్ట్ర, గోవా), – కెనరా తీరం(కర్ణాటక), – మలబార్ తీరం (కేరళ) | 4. ఉత్కళ్ తీరం (ఒడిశా), –సర్కార్ తీరం(ఆంప్ర), –కోరమాండల్తీరం(తమిళనాడు) |
| 5. ఎత్తు పల్లాలుగా ఉండి కొండలతో వేరు | 5. సారవంతమైనది. |


థార్ ఎడారి
శుష్క వాతావరణం చెట్లు తక్కువ
రాజస్థాన్‌లో ఎక్కువ భాగం
ఇసుక
ఒకే ఒక్క నది లూని
ఇందిరాగాంధీ కాలువ 650 కి.మీ. పొడవు
సంవత్సర వర్షపాతం 100–150 మి.మీ.


దీవులు
అండమాన్, నికోబార్ దీవులు
లక్షదీవులు


అండమాన్, నికోబార్
అగ్నిపర్వతాలు నార్కొండం, బారెన్
బంగాళాఖాతంలో
సముద్రంలో మునిగిన పర్వతాలలో పైకి వచ్చిన శిఖరాలు
భారతదేశ దక్షిణ అంచు నికోబార్ దీవిలోని ఇందిరా పాయింట్
2004లో సునామీ వల్ల ముంపు


లక్షద్వీప దీవులు
అనేక వృక్ష, జీవజాతులకు నిలయం
32 చ॥కి॥ విస్తీర్ణం
ప్రవాళ భిత్తికలచే ఏర్పడినవి
అరేబియా సముద్రంలో

## 2. అభివృద్ధి భావనలు

- **అభివృద్ధి :-** మానవుని యొక్క అవసరాలను, ఆకాంక్షలను తీర్చడమే అభివృద్ధి.
- **అభివృద్ధి పట్ల వివిధ వర్గాల ప్రజల ఆకాంక్షలు :-** అభివృద్ధి భావన చాలా క్లిష్టమైనది. అభివృద్ధి పట్ల అందరికీ ఒకే రకమైన భావన లేదా అభిప్రాయము ఉండకపోవచ్చు. విభిన్నమైన వ్యక్తులకు విభిన్నమైన అభివృద్ధి లక్ష్యాలు ఉండవచ్చు. ఒకరికి అభివృద్ధి అయినది మరొకరికి అభివృద్ధి కాకపోవచ్చు. ఉదా :- పారిశ్రామిక వేత్తలు విద్యుత్తు కొరకు ఆనకట్టలు కోరితే, వాటివల్ల ముంపునకు గురై నిర్వాసితులైన వారు వాటిని వ్యతిరేకించి చిన్న చిన్న చెక్ డ్యామ్‌లను కోరవచ్చు.
- **మానవాభివృద్ధి చరిత్ర పరిణామ క్రమ కాలసూచి :**

  1. వేట సేకరణ 2 లక్షలు సంవత్సరాలు
  2. వ్యవసాయం ప్రారంభించి 12 వేల సంవత్సరాలు
  3. పారిశ్రామికీకరణ మొదలై 400 సంవత్సరాలు




- **వేరు వేరు దేశాలను లేదా రాష్ట్రాలను ఎలా పోల్చుతాం:-**

  1. దేశాలను పోల్చటానికి ముఖ్యమైన ప్రామాణికాల్లో వాటి ఆదాయం.
  2. దేశ ఆదాయం (జాతీయ ఆదాయం)
  3. సగటు ఆదాయం (తలసరి ఆదాయం)

- సగటు ఆదాయం (తలసరి ఆదాయం) = దేశం మొత్తం ఆదాయం /దేశ జనాభా

- దేశాలను వర్గీకరించటానికి ప్రపంచబ్యాంక్ అభివృద్ధి నివేదికలో ఈ ప్రామాణికాన్ని ఉపయోగించింది.

1. **అధిక ఆదాయ దేశాలు (లేదా) ధనిక దేశాలు:–** 2012 సం॥నికి 12,600 అమెరికన్ డాలర్లు (లేదా) అంతకంటే ఎక్కువ తలసరి ఆదాయం ఉన్న దేశాలు .
2. **మధ్య ఆదాయ దేశాలు :–** 12,600 –1,035 అమెరికన్ డాలర్లు.
3. **తక్కువ ఆదాయ దేశాలు :–** 2012 సం॥నికి 1,035 అమెరికన్ డాలర్ల కంటే తక్కువ తలసరి ఆదాయం ఉండే దేశాలు

- పశ్చిమ ఆసియా దేశాలు, మరికొన్ని చిన్న దేశాలు మినహా ధనిక దేశాలను సాధారణంగా అభివృద్ధి చెందిన దేశాలు అంటారు. ఉదా॥ అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్.
- పోలికకు “సగటు” ఉపయోగకరంగా ఉన్నా అది ప్రజల మధ్య అంతరాలను వెల్లడి చేయదు.
- **ఆదాయం, ఇతర ప్రామాణికాలు :**

  1. విద్య
  2. సగటు ఆయు ప్రమాణం
  3. సాధారణ ఆరోగ్యస్థాయి
  4. అక్షరాస్యతా శాతం
  5. పారిశుధ్య కార్యక్రమాలు

- **కొన్ని రాష్ట్రాల తలసరి ఆదాయం 2012 సం॥లో (రూ॥లో)**
  - పంజాబ్ 78,000
  - హిమాచల్ ప్రదేశ్ 74,000
  - బీహార్ 25,000
- **కొన్ని రాష్ట్రాల కొన్ని తులనాత్మక గణాంకాలు**

| **రాష్ట్రం** | **శిశుమరణాలు వెయ్యికి (2006)** | **అక్షరాస్యత శాతం 2011** | **నికర హాజరు శాతం 2006** |
|---|---|---|---|
| పంజాబ్ | 42 | 77 | 76 |
| హిమాచల్ ప్రదేశ్ | 36 | 84 | 90 |
| బీహార్ | 62 | 64 | 56 |


www.bestsocialteacher.com

- **శిశు మరణాలు :–** సజీవంగా పుట్టిన ప్రతి వెయ్యిమంది పిల్లల్లో సంవత్సరం పూర్తి అయ్యేసరికి ఎంతమంది చనిపోతున్నారో తెలియచేసే సంఖ్య.

- **అక్షరాస్యతా శాతం:–** ఏడు సంవత్సరాలు, అంతకు మించిన వయస్సు వాళ్ళల్లో అక్షరాస్యతను తెలియజేస్తుంది.

- **నికర హాజరు శాతం :–** 6–17 సం॥ల వయస్సు పిల్లల్లో బడికి హాజరవుతున్న పిల్లల శాతం.

- **ప్రజా సదుపాయాలు :–** దేశ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రజలకు కల్పించే సౌకర్యాలు.

  ఉదా॥ 1. ఆరోగ్యం, 2. విద్యా సౌకర్యాలు, 3. శిశుమరణాలు, 4. ప్రజా పంపిణీ వ్యవస్థ

- **మానవాభివృద్ధి :–** అభివృద్ధికి కొలమానంగా ఆదాయంతో పాటు ఆరోగ్యం మరియు విద్యలను కూడా పరిగణనలోకి తీసుకొని లెక్కించే అభివృద్ధి.

- **యుఎన్‌పిడిపి :–** యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమము)

- **వ్యక్తి జీవించే సగటు కాలం :–** జన్మించిన నాటి ఉండి ఒక వ్యక్తి యొక్క సగటు జీవిత కాలాన్ని సూచిస్తుంది.

- **సగటున బడిలో గడిపిన కాలం :–** 25 సం॥ల వయస్సు దాటిన వాళ్ళు సగటున బడిలో గడిపిన సం॥లు.

- **పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాలు :–** ప్రస్తుతం బడిలో పిల్లలు చేరుతున్నదాన్ని బట్టి బడి ఈడు పిల్లలు బడిలో ఎన్ని సం॥లు ఉంటారన్న అంచనా.

- **ప్రపంచ మానవ అభివృద్ధి సూచిక :–** మొత్తం 187 దేశాలలో ఆయా దేశాల స్థానాన్ని ఇస్తుంది. భారతదేశ స్థానం 2015 ప్రకారం 130వ స్థానం.

  **1. అత్యధిక హెచ్‌డిఐ దేశాలు :–** అమెరికా, కెనడా, అర్జెంటీనా, చిలీ

  **2. అధిక హెచ్‌డిఐ దేశాలు :–** రష్యా, బ్రెజిల్, కొలంబియా, ఫ్రాన్స్

  **3. మధ్యస్థ హెచ్‌డిఐ దేశాలు :–** భారత్, చైనా, మంగోలియా, బాలి

- **మానవాభివృద్ధిలో ముఖ్యమైనవి :** 1. ప్రజలు, 2. ప్రజల ఆరోగ్యం, 3. ప్రజా సంక్షేమం

- **పురోగతిగా అభివృద్ధి :–**

  “హిమాచల్ ప్రదేశ్ విద్యా విప్లవంగా మార్పు తీసుకురావటానికి ఎన్నో అంశాలు దోహదం చేశాయి.

1. ఉపాధ్యాయులు

2. తరగతి గదులు

3. మరుగు దొడ్లు

4. తాగునీరు

5. చదువుకు ఖర్చు పెడుతున్న రాష్ట్ర బడ్జెట్

(2005 సం॥ భారతదేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై ప్రతి విద్యార్థికి 1,049 రూ॥ ఖర్చు పెడుతుంటే హిమాచల్ ప్రదేశ్ 2,005 రూ॥ ఖర్చుపెడుతుంది.)

6. పిల్లలు ఉత్సాహంగా బడికి వస్తారు.

7. ఆడపిల్లల పట్ల అంతగా వివక్షత లేకపోవడం.

8. లింగ వివక్ష తక్కువగా ఉండటం.

9. సామాజిక జీవితంలోనూ, గ్రామ రాజకీయాలలోనూ మహిళల పాత్ర ఎక్కువగా ఉండటం.

10. హిమాచల్ ప్రదేశ్ పాఠశాల విద్య విస్తరణ, అభివృద్ధి గణనీయంగా ఉన్నాయి.

---

**పటం:**

1. తమిళనాడు రాష్ట్రం, 2. కుడంకుళం అణు విద్యుత్ కేంద్రం రాష్ట్రం, జిల్లా, 3. ఆఫ్రికా ఖండం (ఎ) ఐవరీకోస్ట్, అబిడ్‌జీన్ పట్టణ, 4. పంజాబ్, 5. హిమాచల్ ప్రదేశ్, 6. బీహార్ 7. కేరళ, 8. శ్రీలంక, 9. పాకిస్తాన్, 11. మయన్మార్, 12. బంగ్లాదేశ్, 13. నేపాల్

**సమాచార నైపుణ్యం :-**

- పేజి నెం. 23, టేబుల్ నెం. 5 ని పరిశీలించండి.
- మానవాభివృద్ధిని సూచించు ప్రపంచ పటం పేజి నెం. 23 గమనించండి.(పటనైపుణ్యం)

---

## 3. ఉత్పత్తి, ఉపాధి

**స్థూల దేశీయోత్పత్తి :-** ప్రాథమిక రంగం, ద్వితీయ రంగం, తృతీయ రంగం

**ఆర్థిక వ్యవస్థలో రంగాలు :**

1. **ప్రాథమిక రంగం :-** వ్యవసాయం, మత్స్య పరిశ్రమ, అటవీ, గనులకు సంబంధించిన పనులు

2. **ద్వితీయ రంగం :-** యంత్రాలు, పరికరాలు, ఇతర పరిశ్రమలు


www.bestsocialteacher.com

**3. తృతీయ రంగం :-** వస్తువులను నేరుగా తయారు చేయకుండా వస్తువుల ఉత్పత్తికి, ప్రజలకు అవసరమైన సేవలు అందించే కార్యకలాపాలు.

ఉదా:- బ్యాంకులు, భీమారంగం, విద్య, వైద్యం, రవాణా మొ॥నవి

- **భారతదేశంలో వివిధ రంగాలలో ఉపాధి పొందుతున్న పట్టిక :**

| **సంవత్సరం** | **వ్యవసాయం** | **పరిశ్రమ** | **సేవలు** |
|---|---|---|---|
| 1972-73 | 74% | 11% | 15% |
| 2011-12 | 49% | 24% | 27% |

- **స్థూల దేశీయోత్పత్తి (దేశ ఆదాయం) :-** దేశంలో ఉత్పత్తి అయిన మొత్తం అంత్య వస్తువులు, సేవల విలువను తీసుకుంటారు. ఈ విలువకు ఉపయోగించే సాంకేతిక పదం జిడిపి. (Grass Domestic Project - స్థూల దేశీయోత్పత్తి)

- **స్థూల దేశీయోత్పత్తిని అంచనా వేయడం :-**

ఆర్థిక వేత్తలు ఉత్పత్తి అయిన వాటి సంఖ్యను కాకుండా ఆయా వస్తువులు, సేవల విలువను జోడించాలి.

- మాధ్యమిక వస్తువులు (మధ్యదశ ఉత్పాదకాలు) ఉదా॥ వడ్లు, ఊరిక, బియ్యం.

- అంత్య వస్తువులు (తుది ఉత్పాదకాలు) ఉదా॥ ఇడ్లీ, దోశలు, నోటు పుస్తకం, కారు, కంప్యూటర్.

- **ఆర్థికం సంవత్సరం :-** ఏప్రిల్ 1, 2016 నుంచి మార్చి 31,2017 వరకు ఉత్పత్తి చేసిన వివరాలు.

- స్థూల దేశీయోత్పత్తి గణించడంలో ద్రవ్యపరమైన లావాదేవీలు లేని వాటిని పరిగణనలోనికి తీసుకోవడం లేదు. అవి.

**1. గృహ సంబంధ పనులు :-** వంట చేయడం, ఇల్లు తుడవటం, మొక్కలు, పశువులను పెంచడం.

2. మహిళలు చేసే ముఖ్య పనులు.

**3. స్థూల దేశీయోత్పత్తి :** 1. వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు

సేవలలో తిరిగి మూడు రకాలు ఉన్నాయి. అవి.

**సేవలు:** 1.ప్రజా, సామాజిక, వ్యక్తిగత సేవలు, 2. ఆర్థిక, బీమా, స్థిరాస్థి సేవలు, బ్యాంకులు, 3. వ్యాపారం, హెూటళ్లు, రవాణా, ప్రసారాలు.

- **ఉపాధి** (భారతదేశంలోని పని పరిస్థితులు) :-

1. ఒక దేశంలో పని చేస్తున్న వాళ్ళ మొత్తం సంఖ్యకు, ఆ దేశం స్థూల దేశీయోత్పత్తికి మధ్య దగ్గర సంబంధం ఉంది.
2. మన దేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 121 కోట్లు జనాభాలో 46 కోట్ల మంది పని చేస్తున్నారు.
3. దేశంలోని కార్మికులలో సగం మంది (49%) వ్యవసాయ రంగంలో ఉండి ఆరింట ఒక వంతు ఉత్పత్తికి దోహదం చేస్తున్నారు.
4. 1972-73, 2011-12 పారిశ్రామిక ఉత్పత్తి 9 రేట్లు పెరిగింది. పారిశ్రామిక ఉపాధి 3 రేట్లు పెరిగింది.
5. సేవల రంగంలో ఉత్పత్తి 14 రేట్లు పెరిగింది కాని, ఉపాధి మాత్రం 5 రేట్లు పెరిగింది.
6. స్థూల దేశీయోత్పత్తిలో 75% వాటా ఉన్న పారిశ్రామిక, సేవారంగాల మొత్తం కార్మికులలో దాదాపు సగానికి మాత్రమే ఉపాధి కల్పిస్తున్నాయి.

- "ప్రచ్ఛన్న నిరుద్యోగం" :- వ్యవసాయ రంగంలో అవసరమైన దానికంటే ఎక్కువ మంది పనిచేస్తున్నారు.
- అల్ప ఉపాధి :- అందరూ పని చేస్తున్నట్లు ఉంటుంది కానీ ఎవ్వరికీ తమ పూర్తి సామార్థ్యానికి తగినట్లు పని ఉండదు. పనిలేక నిరుద్యోగిగా ఉంటే అది కనబడుతుంది, కానీ ఈ రకమైన అల్ప ఉపాధి ఎవరికీ కనపడదు.

| సం॥లు | వ్యవసాయం | | పరిశ్రమలు | | సేవలు | |
|---|---|---|---|---|---|---|
| | ఉపాధి | GDP | ఉపాధి | GDP | ఉపాధి | GDP |
| 1972-73 | 74% | 43% | 11% | 22% | 15% | 35% |
| 2011-12 | 49% | 16% | 24% | 26% | 27% | 58% |

**భారతదేశంలో వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాలలో ఉపాధి**

- ఉపాధి సంబంధిత మరొక వర్గీకరణ : పని పరిస్థితులు, సమస్యలు
- వ్యవస్థీకృత రంగం: ఉపాధి షరతులు ఉండి ఉద్యోగ భద్రత ఉండే ప్రదేశాలు లేదా వ్యాపారాలను వ్యవస్థీకృత రంగం అంటారు.
- అవ్యవస్థీకృత రంగం :- ఒక నిర్థిష్టమైన ఉత్పత్తి విధానము, ఉపాధి లేనటువంటి రంగం.


www.bestsocialteacher.com

**వ్యవస్థీకృత రంగం:-**

1. ప్రభుత్వ కంపెనీలు, పెద్ద సంస్థలలో పనిచేసేవారు.
2. కార్మికులకు ఉద్యోగ భద్రత ఉంటుంది.
3. నిర్ధారిత పని గంటలు మాత్రమే పని చేయాల్సి ఉంటుంది. అంతకంటే ఎక్కువ పనిచేస్తే యజమాని అదనపు వేతనం చెల్లించాలి.
4. జీతంతో కూడిన సెలవు, భవిష్యనిధి వంటి ప్రయోజనాలు ఉంటాయి.
5. వైద్య ప్రయోజనాలు, భద్రతతో కూడిన పని వాతావరణం, తాగునీటి సదుపాయాలు, పదవీ విరమణ తరువాత పింఛన్ సదుపాయం.
6. 8% కార్మికుల భద్రతలో కూడిన మంచి ఉద్యోగం ఉండి మొత్తం వస్తువులు సేవలలో 50% ఉత్పత్తిరకి దోహదం చేశారు.

**అవ్యవస్థీకత రంగం :-**

1. చిన్న చిన్న సంస్థలు ఉంటాయి. ప్రభుత్వ నియంత్రణలో ఉండవు.
2. ఉద్యోగులకు జీతం తక్కువ, భద్రత తక్కువ, ఎక్కువ పనికి ఎక్కువ వేతనం, ఆర్జిత సెలవులు, సెలవులు కూడా ఉండవు.
3. ఇది మారుతున్న మార్కెట్టు.
4. స్వయం ఉపాధి పొందుతున్న వాళ్ళు కూడా ఈ రంగంలో వస్తారు.
5. ఈ రంగంలో వారికి మరింత పని, కార్మికులకు రక్షణ, మద్దతు అవసరం.
6. గ్రామీణ ప్రాంతాలలో భూమిలేని వ్యవసాయ కూలీలు, సన్న, చిన్నకారు రైతులు, కౌలుదారులు, చేనేత, కమ్మరి, వడ్రంగి, కంసాలి.
7. పట్టణ ప్రాంతాలలో చిన్న తరహా పరిశ్రమలు, భవన నిర్మాణం, వ్యాపారం, రవాణా, బరువులు మోసేవాళ్ళు, చిత్తుకాగితాలు ఏరేవాళ్ళు.
8. షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనకబడిన తరగతులకు మరియు ఈ వర్గాలకు చెందిన మహిళలకు రక్షణ, మద్దతు అవసరం.
9. 92% మంది కార్మికులు ఈ రంగంలో ఉన్నారు. మొత్తం ఉత్పత్తిలో సగానికి దోహదం చేశారు.

– **ఉపాధి అవకాశాలు, పరిస్థితులు మెరుగుపరచడం ఎలా :-**

1. ప్రభుత్వం ఆవ్యవస్థీకృత రంగంలోని వారికి ప్రభుత్వం ఖర్చు పెట్టడం ద్వారా కాని, బ్యాంక్


www.bestsocialteacher.com

ద్వారా ఋణాలు.

2. రైతులకు ఒక ఆనకట్ట కట్టి వ్యవసాయ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించడం.

3. రవాణా, వ్యాపారం సంబంధించిన వాళ్ళకు ప్రభుత్వం పెట్టుబడులు పెడితే ఉత్పాదక ఉపాధి లభిస్తుంది.

4. కొన్ని ప్రాంతాలలో పరిశ్రమలు, సేవలను గుర్తించి ప్రోత్సహించి, అక్కడ స్థాపించేలా చూడటం. ఉదా:– కోల్డ్ స్టోరేజ్.

5. కొత్త యంత్రాలు, సమర్థంగా పని చేయడంలో ప్రజలు శిక్షణ కూడా ఇవ్వాలి.

## 4. భారతదేశ శీతోష్ణస్థితి

**వాతావరణం:–**

ఒక ప్రాంతంలో, ఒక నిర్దిష్ట కాలానికి చెందిన సూర్యరశ్మి, ఉష్ణోగ్రత, వాతావరణ పీడనము, పవనాలు, ఆర్ద్రత, మేఘాలు, అవపాతం వంటి అంశాల స్థితిని వాతావరణం అంటారు.

**శీతోష్ణస్థితి :–**

ఒక విశాలమైన ప్రాంతంలో ముప్పై లేక అంతకన్నా ఎక్కువ సంవత్సరాల పాటు ఒకే మాదిరి కనిపెంచేలా ఉన్న వాతావరణ పరిస్థితులను 'శీతోష్ణస్థితి' అంటారు. శీతోష్ణస్థితిలో సాధారణ క్రమం మారదు.

**క్లైమోగ్రాఫ్ / క్లైమటోగ్రాఫ్ :–** ఒక ప్రదేశం యొక్క వాతావరణం, శీతోష్ణస్థితి అంశాలను తెలిపే రేఖాచిత్రం (గ్రాఫ్) (ఉదా।। నెలవారీ సగటు అత్యధిక, అత్యల్ప ఉష్ణోగ్రతలు, సంవత్సరిక వర్షపాతం).

**శీతోష్ణస్థితి, వాతావరణాలను ప్రభావితం చేసే అంశాలు:–**

- అక్షాంశం / భూమధ్య రేఖ నుంచి దూరం
- సముద్ర సామీప్యం
- భౌగోళిక స్వరూపం (ఉదా: ఎత్తు)
- వాతావరణంలో ఉపరితల గాలి ప్రసరణ, జెట్ ప్రవాహాలు, వ్యాపార పవనాలు

**వ్యాపార పవనాలు (Trade Winds):**

- ఒకే దిశలో స్థిరంగా పయనించే గాలులు 'ట్రేడ్' అనే జర్మన్ పదానికి 'ట్రాక్' అని అర్థం.
- ఉత్తరార్థగోళంలో ఉపఅయనరేఖా అధిక పీడనం వల్ల శాశ్వత పవనాలు ఏర్పడతాయి.
- ఇవి భూమధ్య రేఖ వద్ద ఉండే అల్పపీడన ప్రాంతంవైపు పశ్చిమంగా పయనిస్తాయి.

**జెట్ ప్రవాహాలు :-**

- ఉపరితల వాయు ప్రవాహాలు
- 12000 మీ. ఎత్తులో వేగంగా ప్రవహించే గాలులు
- $25^0$ ఉత్తర అక్షాంశం వద్ద తూర్పు జెట్ ప్రవాహం ఏర్పడుతుంది.
- వీటి వల్ల చుట్టూ ఉన్న ఉష్ణోగ్రత చల్లబడుతుంది.

**భారతదేశ కాలాలు :-** 1. శీతాకాలం, 2. వేసవి కాలం.

1. **శీతాకాలం (నవంబర్ - ఫిబ్రవరి), జనవరి అత్యంత చలి.**

2. **వేసవి కాలం :-**

- లూ పవనాలు : వేసవి కాలంలో ఉత్తరాది మైదానాలలో పొడిగా, వేడిగా ఉండే స్థానిక పవనాలు.

**మామిడి జల్లులు :** వేసవి ముగిసే సమయంలో దక్కన్ పీఠభూమిలో 'తొలకరి జల్లులు' పడతాయి. ఈ వానలు మామిడి ఇతర పండ్లు త్వరగా పండడానికి దోహదం చేయడం వల్ల వీటిని 'మామిడి జల్లులు' అంటరు.

**ఋతుపవనాలు :** ఉష్ణ ప్రాంతంలో సుమారు $20^0$ ఉత్తర మరియు $20^0$ దక్షణ అక్షాంశాలకు మధ్య ఋతుపవనాలు ఏర్పడతాయి.

**ఋతు పవనారంభం :-** ఋతుపవనాలు 'జూన్' మొదటి వారంలో భారతదేశానికి చేరుకోవడం.

**అక్టోబర్ వేడిమి :** అక్టోబర్, నవంబర్ నెలలో అధిక ఉష్ణోగ్రత, గాలిలో అధిక తేమ కారణంగా వాతావరణం ఉక్కపోతగా ఉండడాన్ని 'అక్టోబర్ వేడిమి' అంటారు.






## 5. భారతదేశ నదులు నీటి వనరులు

భారతదేశ నదీ జల వ్యవస్థ

1. హిమాలయాలు, 2. ద్వీపకల్ప పీఠభూమి, 3. గంగా సింధూమైదానం

పుట్టుక ఆధారంగా

| హిమాలయ నదులు | ద్వీపకల్ప నదులు |
|---|---|
| జీవనదులు (మంచు/వర్షాలు) | వర్షాధారపు నదులు |
| 1. గంగానది, | 1. తూర్పుగా ప్రవహించే నదులు |
| 2. సింధూనది, | (గోదావరి, కృష్ణా, కావేరి, మహానది) |
| 3. బ్రహ్మపుత్రనది | 2. పశ్చిమవైపు ప్రవహించే నదులు |
| | (నర్మద, తపతి, సబర్మతి) |

**1. గంగానది వ్యవస్థ :- 2560 కి.మీ. ప్రవాహము**

- **గంగోత్రిలో –** భగీరథి, సతప్‌నాథ్‌లో – అలకనంద = గంగానది దేవప్రయాగలో
- **ఉపనదులు :–** యమున, గంధక్, ఘాగ్ర, కోసి, సోన్
- **ప్రాజెక్టులు :–** దామోదర్ వ్యాలీ ప్రాజెక్టు (జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, బీహార్)
- **ప్రవహించే రాష్ట్రాలు, పరివాహక ప్రాంతం :–** 1. ఉత్తరాఖండ్, 2. ఉత్తరప్రదేశ్, 3. బీహార్, 4. జార్ఖండ్, 5. పశ్చిమ బెంగాల్
- బంగాళాఖాతంలో కలుయును.


www.bestsocialteacher.com

**2. సింధూనది వ్యవస్థ :-**

మానస సరోవరంలో పుట్టుక (టిబెట్) జమ్మూ కశ్మీర్‌లో ప్రవేశం.

- **ఉపనదులు :-** జీలం, చీనాబ్, రావి, బీయాస్, సట్లేజ్ మరియు జస్కర్,

  నూబ్రా షైయాక్ గ్లెట్.

- **రాష్ట్రాలు :-** 1. జమ్మూ కాశ్మీరు, 2. పంజాబు, 3. హిమాచల్ ప్రదేశ్.

**ప్రాజెక్టులు: -**

**1. నాప్తా -** హిమాచల్ ప్రదేశ్‌లోని జాక్రి ప్రాంతంలో

- భూగర్భంలో నిర్మించిన ప్రపంచంలోని అతిపెద్దది.

**2. భాక్రానంగల్ -** బహుళార్థర సాధక

- ప్రపంచంలో 2వ అతిపెద్ద డ్యాం.

**3. ఇందిరాగాంధి కెనాల్ ప్రాజెక్టు -** రాజస్థాన్.

- అరేబియా సముద్రములో కలుయును. (ప్రవాహం పశ్చిమంగా వాలు కలిగి ఉండడం వలన)

**3. బ్రహ్మపుత్ర నదీ వ్యవస్థ :- 2900 కి.మీ.**

**జన్మస్థలం :-** సాంగ్‌పో నదిగా మానసరోవరం నుండి.

- అరుణాచల్ ప్రదేశ్‌లో ఈ నదిని 1. సియాంగ్ అని తర్వాత, 2. దిహాంగ్
- **అస్సాం :-** దీనికి రెండు ఉపనదులు కలుస్తాయి. 1. దిబంగ్, 2. లోహిల్

  ఇక్కడి నుండి బ్రహ్మపుత్ర నదిగా పిలుస్తారు.

- బంగాళా ఖాతంలో కలుయును.

# ద్వీపకల్ప నదులు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| **నది** | **పొడవు** | **పుట్టుక** | **ప్రవహించే రాష్ట్రాలు** | **ఉపనదులు** | **ప్రాజెక్టులు** | **ఇతరములు** |
| గోదావరి | 1500 Kms | నాసిక్ | మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ఒడిషా, చత్తీస్‌ఘర్, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | వార్ధా, ప్రాణహిత, మంజీర, వాయనగంగ,పెనుగంగ | | బంగాళాఖాతంలో కలియును (దక్షిణగంగ అని కూడా పిలుస్తారు) |
| కృష్ణ | 1400 Kms | మహాబళేశ్వరం | మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | తుంగభద్ర, కోయన, మూసి పంచగంగ, ఘటప్రభ భీమా, దూద్‌గంగా, మున్నేరు | నాగార్జునసాగర్ ఆల్మట్టి డ్యాం | బంగాళాఖాతంలో కలియును |
| కావేరి | 765 Kms | బ్రహ్మగిరి | కర్ణాటక, కేరళ, తమిళనాడు | అంక్రావతి, కబిని, సింస భవాని, హేమావతి | | బంగాళాఖాతంలో కలియును |
| మహానది | 858 Kms | రాయపుర | చత్తీస్‌ఘర్, జార్ఖండ్, ఒడిస్సా | సియోనాథ్, ఇబ్‌మండ్, హాసడ్, జంగ్, తెల్ | | బంగాళాఖాతంలో కలియును |
| నర్మద | 1315 Kms | అమర్‌ఖంటక్ | మధ్యప్రదేశ్, గుజరాత్ మహారాష్ట్ర | బర్హ్వనర్, దూది, లూవస్, బరన్ యురి, హిరన్ | సర్ధార్ సరోవర్ | అరేబియా సముద్రంలో కలియును (మరోపేరు రెవా) |
| తపతి | 724 Kms | బెటుల్ | మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్ | పూర్ణ, గౌంజాల, కాస్రా, సిప్రా | | |


www.bestsocialteacher.com

- నీటి వినియోగం :- 1. వ్యవసాయం, 2. చాపల పెంపకం, 3. విధ్యుత్ ఉత్పత్తి, 4. రోజువారి అవసరాలకు, 5. పరిశ్రమలు

- **నీటి వినియోగం :-** 1.వ్యవసాయం, 2. చేపల పెంపకం, 3. విద్యుత్తు ఉత్పత్తి, 4. రోజువారి అవసరాలకు, 5. పరిశ్రమలకు.

- **తుంగభద్ర నదీ నీరు వినియోగం :-** 1. కృష్ణానదికి ఉపనది, 2. కర్ణాటక, తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌లలో ప్రవాహము. 3. నిల్వ సామర్థ్యం :- 50 సం॥ల క్రితం 376.6 కోట్ల మీటర్లు, ప్రస్తుతం : 291.7 కోట్ల మీటర్లు. 4. పరివాహక ప్రాంతం : 71417 స్క్వేర్ మీ. 5. అధికశాతం భూమి వ్యవసాయానికి ఉపయోగిస్తున్నారు.

- **అడవులు అంతరించటం :-**

  **కారణాలు:** 1. జనాభా పెరుగుదల, 2. అడవులను నరికివేయడం, 3. గనులు త్రవ్వవడం

  **పలితాలు:** 1. వృక్షసంపద జంతుసంపద అంతరించును. 2. అకస్మిక వరదలు, 3. భూగర్భజలాలు పునరుద్ధరణ జరగదు.

- **నీటి వినియోగంలో మార్పు :-**

  **కారణాలు :** 1. నీటిని ఎక్కువగా వినియోగించే పంటలు పండించటం వలన, ఉదా: చెరుకు, వరి. 2. పట్టణ ప్రాంతాలు పెరుగుదల, 3. భూ వినియోగం (సేద్యమువలన), 4. గొట్టపు బావుల త్రవ్వకం, 5. వాణిజ్య పంటలు పండించడం, 6. నీటి వినియోగంలో సమతుల్యత లేకపోవడం.

- **జలకాలుష్యము :-**

  కారణాలు : 1. పారిశ్రామికీకరణ వల్ల వ్యర్థ పదార్థాలను నదులలోకి వదలడం, 2. ఉదా: 1984లో బెల్లపు మడ్డి వలన పెద్ద ఎత్తున చేపలు చనిపోవడం. 3. వ్యవసాయపు పంటలలో క్రిమి సంహారక మందులు మరియు రసాయనిక ఎరువులు వాడడం. 3. నగరాలనుండి వచ్చే పారిశుధ్యపునీరు.

- నీటి వినియోగంలో సామాజిక - ఆర్థిక అంశాలు ముఖ్యమైనవి.

- **హివారే బజారు :**

  1. అహ్మద్ నగర్ జిల్లా,

  2. మహారాష్ట్ర - రాష్ట్రం,

  3. ఆదర్శగ్రామముగా ఎంపిక, 1. కందకాల త్వకం, 2. చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, 3. రాతి కట్టడాలు, 4. చెట్లను నాటడం.


www.bestsocialteacher.com

- **షరతులు :-** 1. కృహత్ బంది – చెట్లను నరికివేయడం నిషేధం

  2. చెరాయి బంది – ఇష్టానుసారముగా పశువులను మేపడం నిషేధం.

  3. నషాబంది – మత్తు పానీయాలు నిషేధం

  4. నస్‌బంది– అధిక సంతానం నిషేధం

  5. శ్రమబంది – శ్రమదానం

- **నిషేధాలు :-** 1. సాగునీటికి బోరుబావులు త్రవ్వడం

  2. గ్రామేతరులకు భూమి అమ్మడం

  3. చెరకు అరటి సాగు

- **హివారే బజారులో అభివృద్ధి :-**

1. వేసవి కాలంలో / (జియాద్) పంటల సాగు పెరుగుదల

2. సేద్యపు భూమి పెరుగుదల

3. వాణిజ్య పంటలకంటే ఆహారపంటలు, పూలతోటలు, కూరగాయలు పంటల వైపు మొగ్గు

4. ఉత్పత్తిలో పెరగుదల

5. ఉపాధి అవకాశాలు వేతనాల పెరుగుదల

6. త్రాగునీటి కొరత లేదు.

7. పశుసంపద మరియు పాల ఉత్పత్తిలో పెరుగుదల.

**ఉమ్మడిగా నీటి వనరు – సవాళ్లు :-**

1. భూగర్భ జలాల వాడకం
2. నీటి వినియోగం పెరుగుదల
3. కాలం చెల్లిన చట్టాలు, మరియు విరుద్ధమైన తీర్పులు
4. లోయ బోరు బావులు
5. యజమానికే భూగర్భజలాలపై హక్కు ఉండడం.
6. నీటి వినియోగంలో నిబంధనలు లేకపోవడం
7. త్రాగునీరు లభ్యత – మానవ హక్కు
8. నీటిని "ప్రజాఆస్తిగా" గుర్తించటం లేదు.

- **పటనైపుణ్యాలు :-** నదులు ప్రవహించే అన్ని రాష్ట్రాలు.

రాలేగావ్ సిద్ధి, హివారే బజారు (మహారాష్ట్ర), పెరుమకుట్టి (కేరళ)

ప్రపంచ పటం :- పాకిస్తాన్, చైనా, టిబెట్, బంగ్లాదేశ్

**వ్యాఖ్యానించడం :-**

1. పేజినెం. 63. ప్రభుత్వ భూములు ........ క్షీణిస్తాయి.
2. పేజినెం. 64 పేరా 1 ఇనుప ఖనిజ తవ్వకంలో ........ పూడికకు గురిఅవుతాయి.
3. పేజినెం. 64 పేరా 6 ఒక నివేదిక ........... వేసవిలో మరింత తీవ్రమవును.
4. పేజినెం. 65 పేరా 4
5. పేజినెం. 67 ............ భూగర్భ జలాలకు ............ పరిమితి విధించలేదు.
6. పేజినెం. 68 పేరా 3 ప్రస్తుతం ........... ఆమోదయోగ్యంగా ఉంటాయి.
7. పెరుమట్టి మరియు కొకకోలా మధ్య వివాదం పేజి నెం. 69.

**సమకాలీన అంశాలు :-**

1. మీ ప్రాంతంలో నీటి వినియోగం.
2. నీటి కాలుష్యం
3. మీ ప్రాంతంలో ఆదర్శగ్రామము
4. అడవులను నరికివేయడం
5. జనాభా పెరుగుదల
6. భూగర్భజలాలు ఇంకిపోవడం
7. నీరు – సుస్థిర అభివృద్ధి

**ప్రశంస సున్నితత్వం :-**

**1. కరపత్రాలు :-** 1. అడవులను నరికి వేయడం 2. నీటి కాలుష్యం 3. చెట్ల పెంపకం – వర్షాలు 4. ఆహార పంటలు – వాణిజ్య పంటలు 5. వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు

**2. నినాదాలు :-** 1. చెట్ల పెంపకం 2. నీటి కాలుష్యం 3. నీరు


www.bestsocialteacher.com

## 6. ప్రజలు

**ముఖ్య భావనలు :**

1. జనగణన (సెన్సెస్)

**2.** **జనాభా –** వయస్సు వర్గీకరణ,

1. పిల్లలు (0–10 సం॥లోపు)

2. పనిచేసే వయస్సు (15–59 సం॥) (శ్రామిక జనాభా),

3. వృద్ధులు (69 సం॥ పైబడినవారు)

**3.** **లింగ నిష్పత్తి :–** జనాభాలో 1000 మంది పురుషులకు ఎంత మంది స్త్రీలు ఉన్నారో తెలియజేసేది.

**4.** **అక్షరాస్యత :** 7 సం॥ల పైన ఉండి ఏదైనా ఒక భాషలో అర్థవంతంగా చదవడం, రాయడం వచ్చిన వారు అక్షరాస్యులు.

**5.** **శ్రామిక జనాభా :–** 1. రైతులు (సొంత / కౌలు భూమి సాగు), 2. వ్యవసాయ కూలీలు (ఇతరుల భూమిలో కూలిపని), 3. గృహసంబంధ / చిన్న పరిశ్రమలలో పనిచేసే కార్మికులు, 4. ఇతర (ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలలో)పనులు చేసేవారు.

**6.** **జనాభా మార్పు :–** 1. జననాలు, 2. మరణాలు, 3. వలసలు.

**7.** **భారత దేశములో జనాభా పెరుగుదల కారణాలు :–** 1. మరణాల శాతం గణనీయంగా తగ్గడం. 2. జననాల శాతం అంతగా తగ్గకపోవడం. 3. కరువుల ప్రభావం తగ్గడం (కరువు సహాయం, ఆహారధాన్యాల తరలింపు, చౌకధరల దుకాణాల ఏర్పాటు), 4. అంటురోగాల నియంత్రణ, 5. వైద్య రంగంలో పురోగమనం.

**8.** **ఫెర్టిలిటీ శాతం: ఒక మహిళకు పుట్టే మొత్తం పిల్లలు**

**9.** **జనసాంద్రత :** ఒక నిర్దిష్ట వైశాల్యంలో ఉండే ప్రజల సంఖ్య.

**AS II పేరాగ్రాఫ్ వ్యాఖ్యానించడం**

P. No. 75 లింగ నిష్పత్తి – 3,4 పేరాలు

P. No. 81 2వ పేరా

**AS III సమాచార నైపుణ్యాలు**

P. No. 74 గ్రాఫ్ 1 భారతదేశ జనాబా పిరమిడ్, 2011

P. No. 75 గ్రాఫ్ 2 భారతదేశ జనాబా లింగనిష్పత్తి 1951–2011


www.bestsocialteacher.com

P. No. 78 గ్రాఫ్ 3 భారతదేశ జనాబా పెరుగుదల 1901–2011

P. No. 80 గ్రాఫ్ 4 భారతదేశ జనాబా ఫెర్టిలిటీరేటు 1961–2011

P. No. 85 స్వీడన్, కెన్యా, మెక్సికో గ్రాఫ్‌లు

P. No. 86 1990 నుండి జనాభా పెరుగుదల, అటవీ నష్టం గ్రాఫ్

AS IV **సమకాలీన అంశాలపై ప్రతిస్పందన**

– జనాభా పెరుగుదల కారణాలు

– జనాభా పెరుగుదల – అటవీ నిర్మూలన, నిరుద్యోగం, పేదరికం, ఆరోగ్య సమస్యలు– సంబంధం, ప్రభావాలపై అవగాహన కల్పించడం.

– సమాజంలో వృద్ధుల సంరక్షణ

– పిల్లలు, వృద్ధులకు ప్రభుత్వ పథకాలు

AS V **పట నైపుణ్యాలు :** 1. మ్యాప్ గ్రాయింగ్ – తెలంగాణ, ఇండియా ఔట్‌లైన్ పటాలు

**మ్యాప్ పాయింటింగ్ :–**

– భారతదేశంలోని రాష్ట్రాలు

– తెలంగాణ జిల్లాలు (10)

– ప్రపంచ పటంలో స్వీడన్, కెన్యా, మెక్సికో, బంగ్లాదేశ్, అల్జీరియా మొ॥ దేశాలు.

– ప్రపంచ పటంలో 7 ఖండాలు గుర్తించగలగడం.

AS VI **ప్రశంస, సున్నితత్వం**

**నినాదాలు :–** జనాభా పెరుగుదల ప్రభావం గురించి

- స్త్రీ, పురుష సమానత్వం
- అక్షరాస్యత – ఆడపిల్లల చదువు ప్రాధాన్యత
- అధిక సంతానం – అనర్థాలు
- వృద్ధుల సంరక్షణ

**కరపత్రం :** స్త్రీ పురుష సమానత్వం.


www.bestsocialteacher.com

## 7. ప్రజలు – నివాస ప్రాంతాలు

**ముఖ్య భావనలు :-**

1. **నివాస ప్రాంతం :** ఒక ప్రదేశంలో మన నివాస స్థలాన్ని. మన జీవితాలను ఏర్పరచుకున్న పద్ధతి.

   ఆహార సేకరణ (వేట)– ఆహారోత్పత్తి (వ్యవసాయం)– స్థిరనివాసం– భిన్న వృత్తులు– రవాణా– వ్యాపారం– పట్టణాల వృద్ధి.

2. **నివాస ప్రాంతం మారడానికి కారణాలు :–** చారిత్రక కారణాలు, వలసలు, జనాభా పెరుగుదల, మాస్టర్ ప్రణాళికలు, అనధీకృత కాలనీలు, ఆక్రమణలు, రాజకీయ జోక్యం.

3. **ఎటువంటి ప్రదేశాలు నివాస ప్రాంతాలుగా మారాయి ?** 1. ప్రదేశం, 2. పరిస్థితి, 3. ఆ ప్రదేశం యొక్క చరిత్ర.

   **1. ప్రదేశం:** ప్రాంత లక్షణాలు, మిట్టపల్లాలు, ఎత్తు, నీటి వనరులు, నేల రకాలు, భద్రత, ప్రకృత్తి నుండి రక్షణ

   **2. పరిస్థితి:** ఇతర ప్రదేశాలతో సంబంధం, తీరప్రాంతం, ప్రత్యక్ష సంబంధం, పరోక్ష సంబంధం, సాంస్కృతిక కార్యక్రమాలు, వారాంతపు సంతలు.

   **3. చరిత్ర :** వలస పాలన, సహజ వనరులు కొల్లగొట్టుటకు అభివృద్ధి చేయడం.

   **పట్టణీకరణ సమస్యలు :** గృహవసతి, నీటి సరఫరా, మురుగునీరు, వ్యర్థాలు తొలగించే విధానం, పర్యావరణంపై ఒత్తిడి, వాయుకాలుష్యం, ఆరోగ్య సమస్యలు, వాతావరణ మార్పులు, అంటు వ్యాధులు, చెత్త తొలగించడం.

– **భారతదేశ నివాస ప్రాంతాల స్థాయిలు :** ఎగువ స్థాయి నుండి దిగువ స్థాయి వరకు

   **1. మహానగరాలు (మెగాసిటీస్) –** 1 కోటి జనాభా ఉదా॥ ముంబాయి, ఢిల్లీ, కోల్‌కతా మించినవి.

   **2. మెట్రోపాలిటన్ నగరాలు (10లక్షలు – 1 కోటి) :** చెన్నై, హైదరాబాద్, అహ్మదాబాద్.

   **3. క్లాస్ –1 నగరాలు** (1లక్ష –10 లక్షల మధ్య ఉన్న పట్టణ ప్రాంతాలు)

   **4. పట్టణాలు** (5000 నుంచి ఒక లక్ష మధ్య జనాభా గల పట్టణ ప్రాంతాలు)

   **5. రెవెన్యూ గ్రామం** (నిర్ధిష్ట సరిహద్దులు ఉన్న గ్రామం)

   **6. ఆవాస ప్రాంతం** (హామ్లెట్) రెవెన్యూ గ్రామములోని కొన్ని ఇళ్ల సముదాయం.

**ఏరోట్రోపోలీస్ :–** కొత్తరకపు నివాస ప్రాంతాలు, పెద్ద విమానాశ్రయాల చుట్టూ, ఢిల్లీ, హైదరాబాద్, బ్యాంకాక్ (థాయ్‌లాండ్) దుబాయ్, కైరో (ఈజిప్టు) లండన్, ట్రాఫిక్ సమస్యలు ఉండవు.

**అనేక సదుపాయాలు :–** హొటల్స్, దుకాణాలు, వినోదం, ఆహారం, వ్యాపార సమావేశ సదుపాయాలు.

## 8. ప్రజలు, వలసలు

- **వలస :–** జన్మస్థానం, ప్రస్తుత నివాస స్థలం, 6 నెలలు, అంతకు మించి.
- **వలసలు రకాలు :–** రాష్ట్రంలోనే, దేశంలోనే ఒక రాష్ట్రం నుండి మరో రాష్ట్రానికి, ఇతర దేశాల నుంచి వచ్చినవారు, గ్రామీణ– గ్రామీణ, గ్రామీణ–పట్టణ, పట్టణ – గ్రామీణ, .
- గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు వలసలు : చదువు, కొత్త నైపుణ్యాలు
- **పట్టణ జనాభా పెరుగుదల కారణాలు :** సహజ పెరుగుదల, గ్రామాలను, పట్టణాలుగా ప్రకటించటం, పట్టణ ప్రాంతాల విస్తరణ, గ్రామాల నుండి పట్టణాలకు వలస.
- తాత్కాలిక వలసలు, కాలానుగుణ వలసలు, శాశ్వత వలసలు.
- **కాలానుగుణ, తాత్కాలిక వలస :–** 6 నెలల కంటే తక్కువ కాలం, ప్రత్యేక కాలం.
- **వలస ఫలితాలు :** ఆహారధాన్యాలపై ఖర్చు, అసంఘటిత రంగం, అపరిశుభ్ర వాతావరణం, అనారోగ్యం, రోగాలు, ప్రమాదాలు, సంక్షేమ కార్యక్రమాలు ఉండవు, సెలవులు ఉండవు, శిశుసంరక్షణ కేంద్రాలు ఉండవు, పిల్లలు బడిమానడం, ఆహార మార్పు, ఒత్తిడి, కొత్త ఆలోచనలు.

## భారతదేశం నుంచి అంతర్జాతీయ వలసలు

**అభివృద్ధి చెందిన దేశాలకు :** సాంకేతిక నైపుణ్యం, వృత్తి అనుభవం, ఉదా॥ ఐటి, డాక్టర్లు, మేనేజ్‌మెంట్ నిపుణులు.

అభివృద్ధి చెందుతున్న దేశాలకు : నైపుణ్యంలేని, కొంత నైపుణ్యం ఉన్న కార్మికులు – పశ్చిమ ఆసియాదేశాలు, సౌదీ అరేబియా, యు.ఎ.ఇ. (అరబ్) దేశాలకు.

**వలసల చట్టం 1983 :–** ఇతర దేశాలకు వలస వెళ్ళే వారి ప్రయోజనాలను కాపాడుట.

ఉదా॥ జీతాలు, ఏజెంట్ల మోసం, ఎక్కువ రుసుము వసూలు చేయడం, కాలం ముగియక ముందే ఒప్పందం రద్దు, ఒప్పంద పత్రం మార్చడం, తక్కువ జీతం, అదనపు పనిగంటలు, ఉద్యోగం పోతుందనే భయం, పాస్‌పోర్టు తీసుకోవడం, యాజమానులపై పిర్యాదు చేయడానికి భయపడుతారు.


www.bestsocialteacher.com

**AS III సమాచార నైపుణ్యాలు :**

పేజి నెం. 107 గ్రాఫ్-1 1961-2011ల మధ్య భారతదేశంలో పట్టణ జనాభా పెరుగుదల.

పేజి నెం. 110 గ్రాఫ్ 2007-08లో భారతదేశంలో స్వల్పకాల వలస దారుల సమాజిక నేపథ్యం.

**AS IV సమకాలీన అంశాలపై ప్రతి స్పందన:-** వలస వెళ్ళిన వారు ఎదుర్కొనే సమస్యలు.

**AS V పట నైపుణ్యాలు :** మ్యాప్ పాయింటింగ్

- తెలంగాణ పటంలో హైదరాబాద్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలు

- భారతదేశంలోని రాష్ట్రాలు

**ప్రపంచ పటం :** అమెరికా, కెనడా, ఇంగ్లాండు, ఆస్ట్రేలియా, జర్మనీ, నార్వే, జపాన్, మలేసియా, సౌదీ అరేబియా, యు.ఎ.ఇ.

**మ్యాప్ రీడింగ్ :** పటం 1,2,3

**AS VI ప్రశంస, సున్నితత్వం :**

**లేఖ:** గల్ఫ్ కార్మికుల సమస్యల గురించి - విదేశీ వ్యవహారాల మంత్రిగారికి

**కరపత్రం :** విదేశాలకు వలస వెళ్ళేవారు తీసుకోవలసిన జాగ్రత్తలు

## 9. రాంపురం గ్రామ ఆర్థిక వ్యవస్థ

రాంపూర్ గ్రామము (వ్యవసాయం, భూమి ఇతర సహజవనరులు)

1. **ఉత్పత్తి కార్యకలాపాలు :-** వ్యవసాయం, వ్యవసాయపు అనుబంధ, వ్యవసాయేతర పనులు.
2. **భూములు :**
3. కాలములు, పంటల సాగు,
4. నీటిపారుదల వ్యవస్థలు, ప్రస్తుతం - పూర్వకారణాలు
5. బహుళ పంటల సాగు

6. జనాభా – భూ పంపిణీ

- **భూమిని కొలిచే విధానం.,** 1. సహజ వనరులు : భూమి, నీరు, అడవులు, ఖనిజములు, 2. శ్రామికులు : నైపుణ్యం గలవారు, నైపుణ్యం లేనివారు.
- **రాంపూర్‌లో భూ పంపిణీ :** 1. చిన్న సన్నకారు రైతులు, 2. మధ్య తరగతి రైతులు, 3. పెద్ద రైతులు, 4. భూమి రైతులు, 4. భూమి లేనివారు
- **ఉత్పత్తి నిర్వహణ :** (రాంపూర్‌లోనైన / మీ గ్రామముతోనైనా విధానం / కావలిసినవి) 1. వ్యవసాయానికైన, 2. పరిశ్రమకైన
- **పెట్టుబడి :**

**భౌతిక పెట్టుబడులు :**పనిముట్లు, యంత్రాలు

**నిర్వాహక పెట్టుబడులు :** ముడిపర్థాలు, డబ్బు

**జ్ఞానము :** ఉత్పత్తిని చేయటానికి, అమ్మకానికి

- **రైతుకు, మిగులు లేదా నష్టం :–** చిన్న రైతులకు మిగులు తక్కువ (కారణాలు ?)
  - మధ్య తరగతి రైతులకు మిగులు సగం (అమ్మకం)
  - పెద్ద రైతు – అధిక మిగులు (కారణాలు ?)
  - రైతులు ఉపఉత్పత్తులను – మార్కెట్‌లో పెద్ద వ్యాపారసంస్థలు అమ్ముతారు.
  - పెద్ద వ్యాపారస్థులు చిన్న చిన్న వ్యాపారస్థులకు అమ్ముతారు.
  - చిన్న వ్యాపారస్థులు – ప్రజలకు అమ్ముతారు.
- రాంపూరంలో వ్యవసాయేతర పనులు : 1. పాల ఉత్పత్తి, 2. దుకాణాలు (ఉదా: 1,2,3) 3. చిన్న చిన్న పరిశ్రమలు (ఉదా: 1,2,3) 4. రవాణా : 1. వ్యవసాయానికి, 2. వ్యవసాయేతర
- గ్రామాల్లో వర్షాభావం వలన కాని అధిక వర్షాల వల్ల కాని రైతులపై ప్రభావం.
- మీ గ్రామంలో రైతు కూలీలకు ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ కార్యక్రమాలు.
- మీ గ్రామంలో వ్యవసాయేతర పనులు తెలుసుకోండి.

**వాఖ్యానించుట :**

పేజి నెం. 125 పేరా 2,


www.bestsocialteacher.com

పేజీ నెం. 122 పేరా 3 నిర్వహణ ....... భారంగా ఉంటుంది.

పేజి నెం 123 పేరా 2: ఈ గ్రామంలో ...... పెట్టుబడులో భాగం

పేజి నెం. 116/117 చివరిది పేరా : భారతదేశంలో ........ వర్షాధారంగా ఉంది.

**సమకాలీన అంశాలు :**

- వ్యవసాయంలో యంత్ర పరికరాల వాడకం
- చిన్న రైతులకు పెట్టుబడుల లభ్యత
- రైతు రుణమాఫీ – రైతులు
- వర్షాలు – నీటిపారుదల వసతులు
- నూతన సంకేతిక పరిజ్ఞానం – కార్మికులపై ప్రభావం

**ప్రశంస – సున్నితత్వం :**

**ఎ)** **కరపత్రము:** 1. భూమి – క్షీణత (కారణాలు, సూచనలు), 2. నీటి వినియోగం- సుస్థిరాభివృద్ధి, 3. పెట్టుబడి – విపత్తులు, 4. రైతుల ఆత్మహత్యలు

**బి)** **నినాదాలు :** 1. రైతుల ఆత్మహత్యల నివారణకై, 2. నీటి వినియోగంకై, 3. సేంద్రియ ఎరువుల వాడకంపై.

## 10. ప్రపంచీకరణ

- ప్రపంచీకరణ :- సాంస్కృతిక కోణం, రాజకీయకోణం, పలుదేశాలలో ఉత్పత్తి, దేశాల మధ్య ఉత్పత్తిని అనుసంధానం చేయడం, విదేశీ వాణిజ్యం, మార్కెట్ల అనుసంధానం- వస్తువులు, సేవలు, ప్రజల వలస, పెట్టుబడి ప్రవాహం.
- అరబ్ వసంతం : అరబ్బు దేశాలలో నియంతలను తొలగించడానికి జరిగిన విప్లవాలు:

### ప్రపంచీకరణకు దోహదం చేసిన అంశాలు

1. సాంకేతిక పరిజ్ఞానం :
2. విదేశీ వాణిజ్యం, విదేశీ పెట్టుబడుల విధానాల సరళీకరణ
3. ప్రపంచ పరిపాలనా సంస్థలు
4. డబ్ల్యూ టి ఓ

- **భారతదేశంపై ప్రపంచీకరణ ప్రభావం :** 1. చిన్న ఉత్పత్తి దారులు (పోటీపడండి లేదా


www.bestsocialteacher.com

చావండి),

నాణ్యమైన ఉత్పత్తులు, ధరల తగ్గింపు, మెరుగైన జీవన ప్రమాణాలు, ఉద్యోగాలు, ముడిసరుకులందించే స్థానిక సంస్థలు, ఉత్పత్తి ప్రమాణాల పెరుగుదల, భారతీయ కంపెనీలు ఎమ్ ఎన్ సి లుగా ఎదుగుదల.

**న్యాయమైన ప్రపంచీకరణ కోసం పోరాటం:**

- అందరికీ అవకాశాల కల్పన.
- ప్రయోజనాల సమ పంపిణీ
- ప్రభుత్వాల పాత్ర
- కార్మికుల హక్కులు, చట్టాల అమలు
- చిన్న ఉత్పత్తి దారులకు సహకారం
- న్యాయపూరిత నియమాల ఏర్పాటు
- అభివృద్ధి చెందిన దేశాల పెత్తనానికి కళ్ళెం.

**ఇతర అంశాలు :**

1. సాంస్కృతిక వైవిధ్యత – మూసపోటీ
2. భాష ఆధిపత్యం
3. అంతర్జాతీయ మీడియా

**సమకాలీన అంశాలు:**

- న్యాయమైన ప్రపంచీకరణ
- కార్మిక చట్టాలు
- ప్రపంచీకరణ భారత ఆర్థిక వ్యవస్థ
- ప్రపంచీకరణ – సంస్కృతి భాష

## మ్యాప్ పాయింటింగ్

1. లండన్/బ్రిటన్, 2. చైనా, 3. ట్యునీయా, 4. ఈజిప్టు, 5. అమెరికా, 6. ఆస్ట్రేలియా, 7. కరేబియన్ దీవులు, 8. మారిషస్, 9. ఫిజీ, 10. మలయా, 11. శ్రీలంక, 12. మెక్సికో, 13. చెన్నై, 14. బ్రెజిల్.

## ప్రశంస – సున్నితత్వం

- న్యాయమైన ప్రపంచీకరణ కోరుతూ కరపత్రం
- స్వదేశీ ఉత్పత్తుల పెంపుదలను కోరుతూ భారతప్రధానికి లేఖ.

## బహుళజాతి కంపెనీలుగా ఎదిగిన భారతీయ కంపెనీలకు ఉదాహరణ

- టాటామోటార్స్ (వాహనాలు), ఇన్ఫోసిస్ (ఐటి), రాన్‌బాక్సీ (మందులు), ఏషియన్ పేయింట్స్ (రంగులు), సుందరం ఫాస్టెనర్స్ (నట్టులు, బోల్టులు).

## 11. ఆహార భద్రత

- **ఆహార భద్రత :** ఆహార ఉత్పత్తి, లభ్యత, అందుబాటు

  ఆహార ధాన్యాల ఉత్పత్తిని మెట్టనేలలో పెంపొందించటానికి పద్ధతులు: 1. వర్షాభావ పంట రకాలను విత్తటం, 2. పంట మార్పిడి విధానం, 3. వర్షపునీటిని నిల్వ చేయటం.

- **నేల క్షీణతకు కారణాలు :** 1. రసాయనిక ఎరువుల వాడకం, 2. పురుగుమందుల వాడకం, 3. వరి, గోధుమ పంట విధానాలు.

  **సమస్యలు :** 1. భూగర్భ జలాలు అంతరించుట, 2. దిగుబడుల తగ్గుదల.

- **ఆహార ధాన్యాల లభ్యత మరియు ఆలోచన విధానం :** 1. మొత్తం జనాభాకు సరిపడా ఉత్పత్తిని చేయటం, 2. సంవత్సరానికి లభ్యతలో ఉన్న ఆహారధాన్యాలు, 3. సగటున ప్రతి ఒక్కరికి, ప్రతిరోజు లభ్యతలో ఉన్న ఆహార ధాన్యాలు.

- **ఆహార ధాన్యాలు :–** వంటనూనె, ధాన్యాలు (ప్రధాన ధాన్యాలు, చిరులేదా తృణ ధాన్యాలు), పప్పుదినుసులు.

**ఇతర ఆహార పదార్థాల లభ్యత :**

**ప్రజలు వినియోగానికి కోరుకునే ఇతర ఆహార పదార్థాలు :** చేపలు, పళ్ళు, కూరగాయలు, పాలు, మాంసం, కోడిమాంసము.

భారతదేశములో ఆహార పదార్థాల వినియోగం

**ఆహార అందుబాటు :–**

- కాలరీలలో కొలమానం,
- తక్కువ వినియోగానికి కారణాలు (కొనుగోలు శక్తి లేకపోవడం, పేదరికం, నిరుద్యోగం, ప్రజా సదుపాయాలు)
- ఉత్పత్తి


www.bestsocialteacher.com

- పోషక విలువలు
- కాలరీలు తక్కువ ఉన్న ఆహారం తీసుకోవటం వలన సమస్యలు 1. పని చెయ్యలేకపోవడం, ఆరోగ్య క్షీణత.

**ప్రజా పంపిణీ వ్యవస్థ :**

- చౌక ధరల దుకాణాలు
- పేదలను పేదలుకాని వారిని గుర్తించడం.
- అత్యంత పేదలను గుర్తించడం.
- ఆహార పదార్థాల నిల్వలు
- ఎఫ్.సి.ఐ.
- మద్దతు ధర.
- బఫర్ నిల్వలు

**భారత ప్రభుత్వపు 2013 జాతీయ ఆహార భద్రత చట్టం:**

1. ఆహారం పొందే హక్కుకు చట్టబద్ధత.
2. 5 కిలోలు తక్కువ ధరకు (పేదలకు)
3. అత్యంత పేదలకు 35 కిలోలు
4. ధరలు: బియ్యం- 3రూ॥లు, గోధుమ 2 రూ॥లు, చిరుధాన్యాలు 1 రూపాయి.
5. 75% గ్రామస్థులకు లభ్యత - హక్కు
6. 50% పట్టణవాసులకు లభ్యత - హక్కు
7. ఆహార ధాన్యాలు లేనప్పుడు ప్రభుత్వం నగదు ఇవ్వాలి.
8. గర్భిణి స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు, 1-6 సం॥లు మరియు 6-14 సం॥ల పిల్లలకు మధ్యాహ్న భోజనం పెట్టాలి.

**భారత న్యాయ వ్యవస్థ ఆహార భద్రతపై - సిఫారసులు / తీర్పులు:**

- పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి అమలు గూర్చి.
- స్థానికంగా పండిన పంటలను /ఆహారధాన్యాలను ఉపయోగించటం.

– వేరుగా, శుభ్రంగా, పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం

– ఈ పథకానికి కావలసిన నిధులకై ప్రభుత్వం పన్నులను విధించాలని ప్రభుత్వాలకు ఆదేశాలు.

**పోషకాహార స్థాయి :** శక్తికి ఎదుగుదలకు, ఆరోగ్యంగా ఉండడానికి, రోగాలతో పోరాడడానికి.

**ఆహారం వర్గీకరణ :** 1. పిండిపదార్థాలు (శరీర శక్తికి), 2. మాంసకృత్తులు (శక్తికి), 3. విటమిన్లు (రక్షణకు), 4. ఖనిజ లవణాలు (రక్తం కొరకు)

– పిల్లల పోషకాహార స్థాయిని పరిశీలించడానికి సూచనలు / కొలతలు

**వయస్సు – ఎత్తు – బరువు**

**జాతీయ పోషకాహార సర్వే నివేదిక :** 1. 45% తక్కువ బరువు (కారణం ఆహారం దొరకక),

2. సమస్యలు.

**వ్యాఖ్యానించడం – విశ్లేషణ :**

పేజి నెం. 147 – పేరా 1. హెక్టారుకు ................ వినియోగించాలి.

పేజి నెం. 148 – పేరా 4 ప్రభుత్వం తన దగ్గర ........... లభ్యత పెరుగుతుంది.

పేజి నెం. 151 లోని "ప్రజా పంపిణి వ్యవస్థ ప్రజల ఆహార భద్రతకు దోహదకారి.

పేజి నెం. 151 తక్కువ కాలరీల ........... అనేక కారణాలు. మరియు

**ఆహార భద్రత ఆమలులో న్యాయ వ్యవస్థ**

పేజి నెం. 155, 156 మొత్తంగా 45% ............ 16% పిల్లలో ఉంది.

**3. సమాచార నైపుణ్యాలు :**

**1. రేఖాచిత్రపటం**

1, ఎంపిక చేసిన ఆహార ధాన్యాల ఉత్పత్తి,

2. ఎంపిక చేసిన ఆహార ధాన్యాల దిగుబడి,

3. గ్రామీణ భారతదేశంలో కాలరీలు,

4. పేజి నెం. 152 (2009–10)

**పట నైపుణ్యాలు :**

– మిద్నపూర్ – పశ్చిమ బెంగాల్

– బొర్కొల్లా – పశ్చిమ బెంగాల్

– ఒడిశా, గుజరాత్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్,


www.bestsocialteacher.com

బిలాస్‌పూర్, చత్తీస్‌ఘడ్.

**సమకాలీన అంశాలు :–** ప్రజాపంపిణీ వ్యవస్థలో లోపాలు / లాభాలు

- ఆహార భద్రత – వాణిజ్య పంటలు / ఆహార పంటలు
- కాలరీల వాడకం తగ్గుదల (1983–2004)
- రైతులు – ఉత్పత్తి,
- ఆహార భద్రత – వాతావరణం పరిస్థితులు.

**ప్రశంస సున్నితత్వం :–**

**కరపత్రం :** 1. పోషకాహారం – ఆవశ్యకత

2. ఆహార భద్రత – పేదరిక నిర్మూలన

3. ఆహారపు అలవాట్లు – ఆహార భద్రత

**నినాదాలు :–** 1. ఆహార పంటలు పండించు వాణిజ్యపంటలు తగ్గించు

2. సరియైన భుక్తి ఇవ్వగలదు సరైనశక్తి

## 12. సుస్థిర అభివృద్ధి – సమానత

**అభివృద్ధికి కొలబద్ధ :** 1. జిడిపి, 2. హెచ్‌డిఐ (మెరుగైనది).

### అభివృద్ధి – ప్రజలు – పర్యావరణం

**పర్యావరణం – అభివృద్ధి :**

1. పర్యావరణ వనరుల సరఫరా విధి (ఎన్విరాన్‌మెంట్ ఆఫ్ సోర్స్ పంక్షన్)
2. శుద్ధిచేసే విధి (ఎన్విరాన్‌మెంట్ సింక్ ఫ్రంక్షన్)

గత 50 సం॥లలో ఈ రెండు విధులు పరిమితికి మించి ఉపయోగిస్తున్నారు.

1. ఉదా :– భూగర్భ వినియోగం – పూర్వ, ప్రస్తుతం.

"సుస్థిర అభివృద్ధి – భవిష్యత్తు తరాలు తమ అవసరాలను తీర్చుకునే సామర్థ్యాన్ని

దెబ్బతీయకుండా ప్రస్తుత తరాల అవసరాలను తీర్చుకోవడం".

"ప్రస్తుత, రాబోయే తరాలకు నాణ్యమైన జీవనం"

2. ఉదా:– అధిక దిగుబడులకోసం రసాయనిక పురుగుమందులు రాచెల్ కార్సన్ – "సైలెంట్ స్ప్రింగ్" (నిశ్శబ్ద వసంతం)

"మానవ చర్యలు సరిదిద్దలేని విధంగా ప్రకృతిని, మానవులను నాశనం చేస్తుంది".

– కేరళలోని, కాసర్‌గోడ్ జిల్లాలో 1976లో జీడి మామిడి తోటలను పురుగునుండి రక్షించటానికి ఎండోసల్ఫాన్‌ను 15,000 ఎకరాల్లో పిచికారి చేయించింది.

**ఫలితం :–** 1. వ్యవసాయ కూలీలకు తీవ్ర అనారోగ్య సమస్యలు.

2. కనీసం 5,000 మంది మరణం

3. ప్రజలు అవయవలోపాలు, క్యాన్సర్ మరణం కంటే దారుణమైన జీవితాలు గడుపుతున్నారు.

**పర్యావరణంపై ప్రజల హక్కులు :** 1. "నర్మదాలోయ అభివృద్ధి పథకం"

| **ప్రభుత్వ భావన** | **వాస్తవం నష్టం** |
|---|---|
| 1. అతిపెద్ద జల విద్యుత్తు ప్రాజక్టులలో ఒకటి | 1. కేవలం సరోవర్ ప్రాజెక్టు వల్ల 37,000 హెక్టార్ల అడవి, వ్యవసాయ భూమి ముంపు |
| 2. సాగునీటి వసతి, | 2. 5 లక్షల ప్రజలు నిర్వాసితులు |
| 3. వరదల నియంత్రణ | 3. అత్యంత సారవంతమైన నేలలు నాశనం |
| | 4. జీవవైవిధ్యత, మానవ జీవితాలు ధ్వంసం |
| | 5. అధికశాతం నిర్వాసితులు ఆదివాసీలు, దళితులు |

**వీటితోపాటు :**

1. సాంప్రదాయ జ్ఞానం

2. సుసంపన్నమైన పర్యావరణ జీవవైవిధ్యత మాయమౌతుంది.

**చిప్కో ఉద్యమం :–** ఉత్తరాఖండ్‌లోని గఢ్‌వాలా కొండలలో 1970 ఆరంభంలో సుందర్‌లాల్ బహుగుణ ద్వారా మొదలైన ఉద్యమం (పర్యావరణ ఉద్యమం), చిప్కో=హత్తుకోవటం

**సమానతతో కూడిన సుస్థిర అభివృద్ధి :**

– గతంలో పర్యావరణ నిర్లక్ష్యం చాలా జరిగింది.


www.bestsocialteacher.com

- ప్రకృతి వనరులను ధ్వంసం చేసి క్షీణించిన స్థితిలో వాటిలో భవిష్యత్ తరాలకు అందజేత ఎంతవరకు సమంజసం ?
- సమానత - న్యాయం
- 1991లో జీవించే హక్కు (21వ, అధికరణ)లో భాగంగా కాలుష్యరహిత నీటిని, గాలిని పొందే హక్కు ప్రజలకు కలదని సుప్రీం కోర్టు తీర్పు.
- వాతావరణ మార్పువంటి అంశాలలో ప్రపంచస్థాయిలో అన్ని దేశాలు కలిసి చేపట్టే పరిష్కారాలు అవసరం.
- అనేక సంఘాలు సుస్థిరత, సమానత సాధించే దిశగా పాత పద్ధతులు కనుగొంటున్నారు.

ఉదా॥ 1. సేంద్రియ వ్యవసాయం

2. చిరుధాన్యాలను ప్రధాన ఆహారంగా ఎంచుకోవడం.

## 13. ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం

## 1900–1950 భాగం 1

ప్రపంచ యుద్ధాలు

| మొదటి ప్రపంచ యుద్ధం | రెండవ ప్రపంచ యుద్ధం |
|---|---|
| 1914–1918 | 1939–1945 |

రహస్య కూటములు

| త్రైపాక్షిక కూటమి | త్రిరాజ్య సంధి |
|---|---|
| 1907 | 1879 మరియు 1882 |
| బ్రిటన్ | జర్మనీ |
| ఫ్రాన్స్ | ఇటలీ |
| రష్యా | ఆస్ట్రియా |

- మిత్రరాజ్యాలు : రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా
- అక్ష రాజ్యాలు : జపాన్, జర్మనీ, ఇటలీ
- కేంద్ర రాజ్యాల కూటమి : ఒట్టోమాన్ సామ్రాజ్యం, జర్మనీ, ఆస్ట్రియా- హంగేరీ
- 1900–1950 :- ఘటనల క్రమం

  - రష్యా - జపాను యుద్ధం 1905

- మొదటి ప్రపంచ యుద్ధం :- 1914-1918

  - యూరప్‌లో అధిక భాగం రెండు రకాల ఒత్తిడులకు గురియ్యింది.

1. రైతాంగం, శ్రామికులలో అసంతృప్తి పెరిగి భూస్వామ్యం, పెట్టుబడిదారీ విధానాలను వ్యతిరేకిస్తూ సోషలిజం కమ్యూనిజం వైపు మొగ్గుచూపారు.
2. బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, జర్మనీ వంటి బలమైన దేశాలు వలస దేశాల పైన, మధ్యయూరప్‌లోని చిన్న దేశాల పైన నియంత్రణ కోసం ఒకదానితో ఒకటి పోటీపడసాగాయి.
3. కూటములుగా ఏర్పడటం : 1. బ్రిటన్ నాయకత్వం, 2. జర్మనీ నాయకత్వం
4. 1914లో ఆస్ట్రియా-హంగేరీ రాకుమారుడిని సెర్బియాకి చెందిన తీవ్రవాది హత్య చేశాడు. దానితో 1914 జూన్ 28న సెర్బియాపై ఆస్ట్రియా యుద్ధం ప్రకటించింది.
5. సెర్బియాకు - రష్యా మద్ధతు - రష్యాకు మిత్ర దేశాలైన ఫ్రాన్స్, బెల్జియం.
6. రష్యాకి మిత్ర దేశాలైన ఫ్రాన్స్, బెల్జియం పైన జర్మనీ దాడి చేసింది.
7. ఫ్రాన్స్, బెల్జియంకు మద్ధతుగా బ్రిటన్ యుద్ధంలోకి దిగింది.
8. మొదటి ప్రపంచ యుద్ధంలో స్విట్జర్‌లాండ్ మినహా యూరప్‌లో అన్ని దేశాలు యుద్ధంలోకి దిగాయి.
9. 1914 నవంబర్‌లో ఒట్టోమాన్ సామ్రాజ్యం యుద్ధంలో దిగింది. తరువాత జపాన్, అమెరికా యుద్ధంలో దిగింది.
10. యూరప్ ఖండమే కాకుండా పైన పేర్కొన్న దేశాలకు ఆసియా ఆఫ్రికాలలో వలస దేశాలు ఉన్నాయి. అవి భారతదేశం, ఈజిప్టు, ఇరాక్, ఇరాన్, చైనా దేశాలు కూడా యుద్ధంలో దిగాల్సివచ్చింది.
11. పాత సామ్రాజ్యదేశమైన బ్రిటన్‌కి, కొత్తగా ప్రాబల్యంలోకి వస్తున్న జర్మనీ, ఇటలీ, వంటి దేశాలు వలస ప్రాంతాల కోసం పోటీపడ్డాయి.

- అనేక దేశాల ప్రజలకు ఈ యుద్ధం పట్ల ఎటువంటి ఆసక్తి లేదు.
- ప్రజలకు నిత్యావసరాల కొరత ఏర్పడింది.
- యుద్ధంలో పాల్గొన్న దేశాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చెలరేగాయి.
- విప్లవ ఉద్యమం రష్యాలో 1917లో మొదటగా సంభవించింది. తరువాత ఇటలీ, జర్మనీలలో సంభవించాయి.
- భారతదేశంలో కూడా బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా జాతీయతా ఉద్యమం కొనసాగింది.
- మొదటి ప్రపంచ యుద్ధంలో మొదట వైదొలిగింది రష్యా, చివరికి జర్మనీ యుద్ధ విరమణ

ఒప్పుకున్నాయి.

- మొదటి ప్రపంచ యుద్ధం 1918 నవంబర్ 11న ముగిసింది.
- వర్సయిల్స్ ఒప్పందం (ఫారిస్) మీద సంతకాలు చేశారు.

**వర్సెయిల్ ఒప్పందం 1919 :-**

- ఈ ఒప్పందం ఫలితంగా ఆస్ట్రో - హంగేరీయన్, ఒట్టోమాన్ సామ్రాజ్యం విచ్ఛిన్నమై చిన్న జాతీయ రాజ్యాలుగా విభజింపబడ్డాయి.
- రష్యన్ సామ్రాజ్యం, జర్మనీ సామ్రాజ్యం అంతం అయ్యాయి.
- ఒట్టోమాన్ సామ్రాజ్యం స్థానంలో టర్కీ గణతంత్ర రాజ్యంగా ఏర్పడింది.
- ఆస్ట్రియా, హంగేరీ, యుగోస్లోవియా, చెకస్లోవేకియా, ఎస్తోనియా, లాట్వియా, ఫిన్ల్యాండ్ కొత్తదేశాలు ఏర్పడ్డాయి.
- జర్మనీ పెద్ద ఎత్తున నష్టపోయింది.

**నానాజాతి సమితి 1920-1946 :-**

- మొదటి అంతర్జాతీ సంఘం
- 1920 జనవరి 11న ఏర్పడింది. 1946లో రద్దు చేశారు.
- 58 సభ్యదేశాలు.

**లక్ష్యాలు :** 1. ఆయుధాల తగ్గింపు

2. సంప్రదింపుల ద్వారా తగాదాలను పరిష్కరించుట

3. యుద్ధాలు నివారించడం.

**రష్యా విప్లవం 1917-1924**

- 1917 ఫిబ్రవరిలో కర్షకులు, కార్మికులు జార్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు.
- 1917 అక్టోబర్ విప్లవాన్ని సోషలిస్ట్ విప్లవంగా పేర్కొంటారు.
- రష్యాలో 1924 నాటికి కొత్త ప్రభుత్వం స్థిరపడలేదు.
- రష్యాలో మాజీ వలస దేశాల రష్యాతో కలిసి యుఎస్ఎస్ఆర్ (యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్) ఏర్పడింది.

**తీవ్ర ఆర్థిక మాంద్యం 1929-1939**

- ప్రజలు వస్తువులు కొనలేపోయారు.
- సరుకులకు గిరాకీ పడిపోయింది.
- కర్మాగారాలు మూతపడ్డాయి.
- నిరుద్యోగానికి దారితీసింది.
- రైతులు పంటలు, భూములు అమ్మలేకపోయారు.
- ఒక్క యుఎస్ఎస్ఆర్ మాత్రమే ఈ మాంద్యం నుంచి తప్పించుకుంది.

**ప్రాబల్యంలోకి వచ్చిన ఫాసిజం, హిట్లర్ 1922–1933**

**ఫాసిజం ఉద్యమాల్లో కొన్ని సారూప్య అంశాలు :-**

1. రాజ్యాన్ని ఆరాధించటం.
2. హిట్లర్ వంటి బలమైన నాయకుల పట్ల భక్తిభావం
3. అతివాద జాతీయతావాదం
4. సైనిక ఆధిపత్యం
5. జాతి పునరుద్ధరణ
6. ఇతర ప్రాంతాలు ఆక్రమించడం.
7. బలహీన దేశాల భూభాగాలను బలమైన దేశాలు ఆక్రమించడం
8. ప్రభుత్వ నియంత్రిత పెట్టుబడిదారీ విధానాన్ని బలపరుస్తూ సోషలిజాన్ని కమ్యూనిజాన్ని వ్యతిరేకించడం.
9. ప్రైవేట్ పరిశ్రమలన్నింటిని రద్దు చేయాలని కోరడం.
10. 1922లో ఇటలీలో బెనిటో ముస్సోలినీ విజయంతో ఫాసిజం మొదలైంది.
11. 1933లో హిట్లర్, అతడి నాజీపార్టీ జర్మనీలో అధికారంలోకి వచ్చాయి.
12. ప్రజాస్వామిక ప్రభుత్వం పై సుదీర్ఘ సాయుధ ఉద్యమం తరువాత స్పెయిన్‌లో జెనరల్ ఫ్రాంకో 1939లో అధికారంలోకి వచ్చాడు.
13. జపాన్‌కూడా మిలటరి ఫాసిస్ట్ సిద్ధాంతాన్ని రూపొందించుకొని చైనా, కొరియా దేశాలపై సైనిక దాడులకు పాల్పడసాగింది.

**రెండవ ప్రపంచ యుద్ధం 1939–1945**

- అక్షరాజ్యాలు : జర్మనీ, ఇటలీ, జపాన్


www.bestsocialteacher.com

- మిత్రరాజ్యాలు : ఇంగ్లాండ్, ఫ్రాన్స్, అమెరికా, యుఎస్ఎస్ఆర్
- జర్మనీ, యుఎస్ఎస్ఆర్‌పై 1942లో దాడి చేయడంతో మిత్ర పక్షాల వైపు చేరింది.
- అమెరికా జపాన్‌లోని హిరోషిమా, నాగాసాకీలపై అణుబాంబులు వెయ్యటంతో జపాన్ 1945 ఆగష్టులో లొంగిపోయిన కారణంగా రెండవ ప్రపంచ యుద్ధం ముగిసింది.

**రెండవ ప్రపంచ యుద్ధం తరువాత స్వతంత్ర దేశాలు 1945-1950**

- 1945-1950 మధ్య కాలంలో ఇండియా, నైజీరియా, ఈజిప్టు, ఇండోనేషియా, చైనా, పోలాండ్, యుగోస్లావియా, చెకస్లోవేకియా వంటి దేశాలు స్వతంత్ర దేశాలు అయ్యాయి.
- నానాజాతి సమితి స్థానంలో యుఎన్ఓ ఏర్పడింది.

**20వ శతాబ్దం:**

**మార్పులు :** చరిత్రకారుడైన ఎరిక్ హబ్సన్ ఇరవయ్యవ శతాబ్దాన్ని "తీవ్ర సంచలనాల యుగం" గా పేర్కొన్నాడు.

- వైద్య రంగంలో నూతన ఆవిష్కరణలు.
- అక్షరాస్యత శాతం పెరిగింది.
- మెరుగైన విద్య అందుబాటులోకి వచ్చింది.
- సినిమాల వంటి కొత్త కళారూపాలు వచ్చాయి.
- విజ్ఞాన శాస్త్రంలో మార్పులు
- అణువుల గురించి కొత్త ఆవిష్కరణలు
- కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు.
- 20వ శతాబ్దం ఆరంభంలో ప్రపంచ జనాభా 160 కోట్లు.

**20వ శతాబ్దంలో కొన్ని కొత్త ప్రయోగాలు :-**

- కొన్ని దేశాలలో సోషలిస్టు ప్రభుత్వాలు ఏర్పడ్డాయి.
- ప్రజలు సోదర భావంతో, సమానత్వంగా జీవించారు.
- ఉదారవాద ప్రజాస్వామ్యం
- రాజకీయ స్వేచ్ఛ
- తీవ్ర మాంద్యం ఆధారంగా ఆర్థిక వ్యవస్థలో నిరుద్యోగం తీవ్రతరం.
- 20వ శతాబ్ధంలో రెండు ప్రపంచ యుద్ధాలు


www.bestsocialteacher.com

- ప్రజలు వలస వెళ్ళారు.
- యుద్ధాల వల్ల ప్రజలు చనిపోయినారు.

**ప్రపంచ యుద్ధాలు : కొన్ని వాస్తవాలు**

1. పాశ్చాత్య పారిశ్రామిక దేశాలు
2. మరణాలు, విధ్వంసం.

   – మొదటి ప్రపంచ యుద్ధంలో కోటి మంది చనిపోయారు (భారతీయ సైనికులు 75,000)

   – రెండవ ప్రపంచ యుద్ధంలో 2.2–2.5 కోట్ల సైనికులు చనిపోయారు. పౌరులు 4–5.2 కోట్లు చనిపోయారు.

   – హెూలోకాస్ట్‌లో 60 లక్షల యూదులు చనిపోయారు.

   – జపాన్‌లో వేసిన అణుబాంబుల వల్ల 1,50,000 – 2,46,000 పౌరులు చనిపోయారు.

   – జపాన్‌లో వేసిన అణుబాంబుల వల్ల ల్యుకేమియా, క్యాన్సర్ వంటి సమస్యలు.

**3. అధికార కేంద్రాలు :**

   – అక్ష /కేంద్ర రాజ్యాల కూటమికి జర్మనీ నాయకత్వం వహించగా

   – మిత్ర రాజ్యాల కూటమికి బ్రిటన్, అమెరికా, రష్యాలు నాయకత్వం వహించాయి.

**రెండు ప్రపంచ యుద్ధాలకు తక్షణ కారణాలు :–**

– మొదటి ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం 1914 జూన్ 28న ఆస్ట్రియాకు చెందిన ఆర్చ్‌డ్యూక్ పెర్డినాండ్ ఒక సెర్బియన్ ఉన్మాది చేతిలో హత్యకావింపబడటం.

ఎ) బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా కూటమిలో సెర్బియా ఉండటం.

బి) ఆస్ట్రియా పక్షాన జర్మనీ, ఇటలీ నిలబడ్డాయి.

– రెండవ ప్రపంచ యుద్ధం 1939 సెప్టెంబరు 1న డాజింగ్ రేవును జర్మనీకి అప్పగించటానికి పోలాండ్ నిరాకరించటం వల్ల జర్మనీ పోలండ్‌పై దాడిచేసింది.

ఎ) జర్మనీ రెండు భాగాల మధ్య పోలీస్ కారిడార్ ఉంది.

బి) పోలాండ్ పక్షాన బ్రిటన్, ఫ్రాన్స్

**– రెండు ప్రపంచ యుద్ధాలకు దారితీసిన కారణాలు :**

1. దురహంకార పూరిత జాతీయతా వాదం
2. సామ్రాజ్య వాదం


www.bestsocialteacher.com

3. రహస్య ఒప్పందాలు

4. సైనిక వాదం

– రెండు ప్రపంచ యుద్ధాలకు తేడాలు

1. ఆర్థిక పరిస్థితులు

2. దౌత్యపరమైన కూటములు

3. ఆయుధ సామాగ్రి

**– రెండవ ప్రపంచ యుద్ధానికి దోహదం చేసిన ప్రత్యేక అంశాలు :**

1. వర్సెయిల్స్ ఒప్పందం

2. నానాజాతి సమితి

3. ప్రతీకార పెత్తందారీతనం జర్మనీ సవాలు

4. సామ్యవాదం, రష్యాపట్ల భయం

– ప్రపంచ యుద్ధాల పరిణామాలు :–

1. అసంఖ్యాక ప్రాణ నష్టం

2. ప్రజాస్వామ్య సూత్రాల పునురుద్ఘాటన

3. అధికార సమతౌల్యంలో మార్పు

4. కొత్త అంతర్జాతీయ సంస్థలు

5. మహిలకు ఓటు హక్కు

పట నైపుణ్యాలు :

1. బెల్జియం, 2. జర్మనీ, 3. చెకోస్లోవేకియా, 4. హంగేరి, 5. ఆస్ట్రియా, 6. యుగోస్లోవియా, 7. ఇటలీ, 8. ఫ్రాన్స్, 9. బ్రిటన్, 10. రష్యా, 11. పోలాండ్, 12. జపాన్, 13. చైనా, 14. భారత్, 15. రష్యా, 16. ఒట్టిమాన్ సామ్రాజ్యం, 17. జర్మనీ సామ్రాజ్యం, 18. ఆస్ట్రో హంగేరియన్ సామ్రాజ్యం, 19. రష్యాన్ సామ్రాజ్యం, 20. స్పెయిన్, 21. ఇండోనేషియా, 22. ఈజిప్టు, 23. నైజీరియా, 24. ఎస్తోనివో, 25. లాట్వియా, 26. పిన్‌ల్యాండ్, 27. సెర్బియా, 28. స్విట్జర్‌లాండ్.

## 14. ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం 1900–1950: భాగం –2

**రష్యాలో సోషలిస్టు విప్లవం :– విప్లవానికి ముందు రష్యా**


www.bestsocialteacher.com

- జార్‌ల పాలనలో రష్యా రెండు ఖండాలలో విస్తరించి (యూరో + ఆసియా=యూరేషియా) శక్తిగా విశాల సామ్రాజ్యంగా ఉండేది.
- జనాభాలో రష్యా మూడవ అతిపెద్ద దేశం.
- **రష్యాలో ఉన్న దేశాలు :-** రష్యా, ఉక్రెయిన్, ఉజ్బెకిస్తాన్, కజకస్తాన్, తజకిస్తాన్, తుర్క్మేనియా.
- రష్యన్లలో అధికశాతం వ్యవసాయం ద్వారా జీవనోపాధి పొందేవారు.
- భూమిపై నియంత్రణ విషయంలో ఫ్యూడల్ భూస్వాములకు, రైతాంగానికీ మధ్య ఘర్షణలు తలెత్తుతూ ఉండేవి.
- రష్యాలో జార్ నికొలస్-2 తన విశాల సామ్రాజ్యాన్ని సైన్యం, పాలనాధికారుల సహాయంతో పాలించాడు.
- మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు ప్రపంచంలోకెల్లా అతిపెద్ద సైన్యం రష్యాకు ఉండేది.

## విప్లవం

- 1917 మార్చి 8 సెయింట్ పీటర్స్ బర్గ్ నగరంలో 10 వేల మహిళలు నిరసన ఊరేగింపు చేపట్టి "రొట్టి, శాంతి కావాలని కోరారు.
- జార్ పరారీ కావటంతో రాచరికానికి చెందని రష్యా తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు.
- దీనినే 1917లో సంభవించిన తొలి రష్యన్ విప్లవంలో మార్చి విప్లవం అంటారు. అక్టోబర్ 1917లో పెద్ద విప్లవం సంభవించింది.
- సామాన్య జనం యుద్ధం (మొదటి ప్రపంచ యుద్ధం) పట్ల వ్యతిరేకించి "సోవియట్లు"గా పిలువబడే సంఘాలుగా ఏర్పడ్డారు.
- సోవియట్ల సంఘాలలో 1. సైనికులు, 2. పారిశ్రామిక కార్మికులు, 3. గ్రామీణ ప్రాంత ప్రజలు, 4. సాధారణ ప్రజలు
- రష్యా కమ్యూనిష్టు పార్టీలో బొల్షివిక్కులు అనే బృందం సోవియట్లను దిశానిర్దేశం చేశారు.
- బొల్షివిక్కులకు వ్లాదిమిర్ లెనిన్ (1870-1924) నాయకత్వం వహించాడు.
- **బోల్షివిక్కుల విధానాలు :-**

1. షరతులు లేని శాంతిని వెంటనే నెలకొల్పటం.
2. భూమినంతటిని జాతీయం చేసి రైతాంగానికి పంచి పెట్టటం.
3. ధరల నియంత్రణ,

4. అన్ని కర్మాగారాలు, బ్యాంకుల జాతీయకరణ.

- రష్యా రాచరిక వాదుల యొక్క సైన్యం "తెల్ల సైన్యం".
- 1924లో రష్యా సోవియట్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన యుఎస్ఎస్ఆర్ (సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్కుల సమాఖ్య) జార్ సామ్రాజ్యంలో ఉన్న దేశాలన్నీ చేరటానికి అంగీకరించాయి.
- యు ఎస్ ఎస్ ఆర్ ఆధునిక, పారిశ్రామిక సమాజాన్ని నిర్మిస్తూనే అసమానతలు, పుట్టుక, లింగం, భాష వంటి ప్రాతిపదికన వివక్షత లేని సమాజాన్ని ఏర్పాటు చెయ్యటానికి ప్రయత్నించింది.

**అధికారంలోకి స్టాలిన్ :**

- 1924లో లెనిన్ చనిపోయిన తరువాత స్టాలిన్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు అయ్యాడు.
- 1928లో పంచవర్ష ప్రణాళికలను ప్రారంభించారు.
- పంచవర్ష ప్రణాళికలలో రష్యా యొక్క విధానాలు

1. వేగవంతమైన పారిశ్రామికీకరణ
2. వ్యవసాయంలో భూముల ఏకీకరణ

- స్టాలిన్ "ఉమ్మడి క్షేత్రాలు" ఏర్పాటు చేశాడు.
- **"ఉమ్మడి క్షేత్రాలు :-**

1. గ్రామంలోని భూములు, పరికరాలు, యంత్రాలు, పశువులు ఉమ్మడి సొత్తు.
2. అందరూ కలిసి వ్యవసాయం చేసి ఉత్పత్తిని పంచుకోవాలి.
3. చిన్న కమతాలు వదిలిపెట్టి పెద్ద వ్యవసాయ కమతాన్ని ఏర్పాటు చేయడం.

- మాగ్నిటోగోర్స్క్ అన్న పట్టణంలో మూడు సం॥లలో ఉక్కు కర్మాగారాన్ని నిర్మించారు.
- విస్తరించిన విద్యా విధానాన్ని స్టాలిన్ రూపొందించారు.
- శిశు సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశాడు.
- ప్రజారోగ్యం కల్పించాడు.
- ఆదర్శ గృహ వసతిని ఏర్పాటు చేశారు.
- యుఎస్ఎస్ఆర్ ప్రణాళికా బద్దమైన ఆర్థిక విధానం ఉండేది. ఏమి ఉత్పత్తి చేయ్యాలో, ఎంత ఉత్పత్తి చేయ్యాలో ప్రభుత్వం నిర్ణయించేది దీనివల్ల డిమాండ్ - గిరాకి మధ్య సమతౌల్యాన్ని సాధించింది.

- తద్వారా యుఎస్ఎస్ఆర్ తీవ్ర మాంద్య ప్రభావానికి గురి కాలేదు.
- సమానత, జాతి స్వేచ్ఛ వంటి ఆదర్శాల పట్ల నిబద్ధతగల ప్రపంచ ప్రజలందరిలో యుఎస్ఎస్ఆర్ స్ఫూర్తిని నింపింది.
- యుఎస్ఎస్ఆర్ ద్వారా ఇతర దేశాల నాయకులు కూడా ఎమ్.ఎన్.రామ్, టాగూర్, నెహ్రూ వంటి వాళ్లు ప్రేరణ పొందారు.
- జార్జ్ ఆర్వెల్ అన్న రచయిత "యానిమల్ ఫాం" అన్న తన ప్రఖ్యాత వ్యంగ్య నవలలో రష్యన్ విప్లవంలోని ఆదర్శాలను యుఎస్ఎస్ఆర్‌లో ఎలా నీరుకార్చారో చిత్రీకరించాడు.
- ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిష్టు విప్లవాన్ని ప్రోత్సహించటానికి ఏర్పడిన సంస్థ 'కొమిట్‌టర్న్'
- "కొమిట్ టర్న్" అన్న అంతర్జాతీయ సంస్థలో ఎమ్.ఎన్. రాయ్ ముఖ్యపాత్ర పోషించాడు.

  Commintern = Communist International.

## తీవ్ర మాంద్యం : 1929-1939

- ఆధునిక ఆర్థిక విధానం చూసిన అత్యంత దీర్ఘకాల క్షీణత సం॥లు 1929-1939
- మార్క్సిస్టు ఆర్థికవేత్తలు ఆర్థిక మాంద్యం లాంటి సంక్షోభాలు పెట్టుబడి దారి విధానం లక్షణమని సోషలిజం ఏర్పాటుతోనే వీటిని నిర్మూలించగలమని అంటారు.
- జె.ఎమ్. కీన్స్ వంటి ఆర్థిక వేత్తలు ఆర్థిక విధానం పురోగమించటంలో ప్రభుత్వానికి కీలకపాత్ర ఉందని, అది ప్రభావవంతంగా జోక్యం చేసుకోకపోతే మాంద్యానికి దారితీస్తుందని అంటారు. ఆర్థిక పరిస్థితి క్షీణించి గిరాకీ క్షీణిస్తున్నప్పుడు ప్రభుత్వం నిధులు ఖర్చు చేసి ఉపాధిని కల్పించాలని, దీనివల్ల ప్రజలకు ఆదాయం సమకూరి మార్కెట్‌లో వస్తువుకు గిరాకీ ఏర్పడుతుందని కీన్స్ వాదించాడు.
- అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన రూజ్‌వెల్ట్ న్యూడీల్ (కొత్త ఒప్పందం) ప్రకటించాడు.

  1. తీవ్ర మాంద్యానికి గురైన వారికి పునరావాసం
  2. ఆర్థిక సంస్థల సంస్కరణ
  3. ఆర్థిక పరిస్థితి తిరిగి కోలుకోవటానికి పెద్ద ఎత్తున ఖర్చు పెట్టసాగింది.

- రూజ్‌వెల్ట్ సామాజిక భద్రతా విధానాన్ని అమెరికాలో ప్రవేశపెట్టాడు.

  1. అందరికీ వర్తించే పదవీ విరమణ పింఛను


www.bestsocialteacher.com

2. నిరుద్యోగ భీమా

3. వికలాంగులకు, తండ్రిలేని కుటుంబాలలో అవసరమున్న పిల్లలకు సంక్షేమ ప్రయోజనాలు ప్రవేశపెట్టినారు.

- బ్రిటన్, మాంద్యం మొదలుకాకముందే మొదటి ప్రపంచ యుద్ధకాలంలో నిరుద్యోగ భీమా, వృద్ధాప్య పింఛను పథకాలను ఏర్పరిచింది.
- రెండవ ప్రపంచ యుద్ధకాలంలో బ్రిటన్ సామాజిక భద్రతా చర్యలు :

1. నిరుద్యోగ భృతి, 2. అనారోగ్యానికి ఖర్చులు, 3. ఆరోగ్య పథకాలు, 4. శిశు సంరక్షణ.

**జర్మనీలో నాజీజం ప్రాబల్యం :**

- తీవ్ర మాంద్యం వల్ల అన్నిటికంటే ఎక్కువగా జర్మనీ ప్రభావితం అయ్యింది.
- జర్మనీ వీదులలో పురుషులు "ఏపని చెయ్యటానికైనా సిద్ధం" అని రాసి ఉన్న కార్డులు మెడలో తగిలించుకుని కనపడేవాళ్ళు.
- జర్మనీ పార్లమెంట్ రిచ్‌స్టాగ్
- 1937 నాటికి జర్మనీలో నాజీపార్టీ అతి పెద్ద పార్టీగా అవతరించింది.
- నాజీపార్టీ గుర్తు స్వస్తిక్ గుర్తుతో ఎర్రజెండాలు.
- హిట్లర్ ప్రపంచంపై జర్మనీ ఆర్యజాతి ఆధిపత్యాన్ని నెలకొల్పుతానన్న వాగ్ధానంతో, అన్ని సమస్యలకు యూదుల వంటి అల్పసంఖ్యాకులు కారణంగా పేర్కొన్నారు.
- హిట్లర్ "రాజకీయ ప్రత్యర్థులను ప్రత్యేకించి కమ్యూనిస్టులను ఇష్టం వచ్చినట్లు అరెస్ట్ చేసి కాన్సంట్రేషన్ క్యాంపుల ('శిక్షా' శిబిరాలు)కు పంపించేవారు.
- 1933 మార్చి 3న ఆమోదం పొందిన "ఎనేబ్లింగ్ యాక్ట్"తో జర్మనీలో నియంతృత్వం ఏర్పడింది.
- హిట్లర్‌కు "ఎనేబ్లింగ్ యాక్ట్" ద్వారా పార్లమెంట్‌ను పట్టించుకోకుండా డిక్రీల ద్వారా పాలించే అధికారాన్ని ఈ చట్టం కట్టబెట్టింది.
- నాజీలు సమాజాన్ని నియంత్రించటానికి ప్రత్యేక నిఘా, భద్రతా దళాలను ఏర్పరిచారు.

1. ఆకుపచ్చ యూనిఫారంలో ఉన్న పోలీస్ సిబ్బంది స్మార్ట్‌ట్రూపర్స్

2. గెస్టాపో (రహస్య పోలీస్ బృందం)

3. రక్షణ దళాలు (ఎస్.ఎస్)

4. నేర విచారణ పోలీసులు, భద్రతా సేవలు (ఎస్.డి.)

- హిట్లర్ జర్మనీ యొక్క ఆర్థిక పున: నిర్మాణ బాధ్యతను ఆర్థికవేత్త హజాల్మర్ షాక్ట్‌కు అప్పగించారు.
- జర్మనీలో ప్రజల కారు (వోక్స్ వాగెన్) ఉత్పత్తిచేశారు.
- ప్రజలను చంపటానికి నాజీలు అంతకు ముందెన్నడూ లేని విధానాలను కనుగొన్నారు. ఉ దా॥ ఆష్విట్జ్ (గ్యాస్ చాంబర్స్) వంటి హత్యాకేంద్రాలలో ప్రజలను గదులలోకి పంపి దాంట్లోకి గ్యాస్ పంపించడం ద్వారా చంపేసేవాళ్ళు.

**ఓటమి, అంతం :-**

- జర్మనీ రాజధాని బెర్లిన్.
- జర్మనీ నియంత హిట్లర్, సన్నిహిత మిత్రులు ఆత్మహత్య చేసుకున్నారు.
- జర్మనీ దేశం రెండుగా విభజించబడింది.

  ఎ) తూర్పు భాగమైన జర్మన్ గణతంత్ర ప్రజాస్వామ్యం (జిడిఆర్) – యుఎస్ఎస్ఆర్ ప్రభావం కింద

  బి) పశ్చిమ భాగమైన జర్మను గణతంత్ర సమాఖ్య (ఎఫ్.ఆర్.జి.) ఆమెరికా ప్రభావం కింద.
- జపాన్ పార్లమెంట్‌ను డైట్ అంటారు.
- న్యూరెంబర్గ్ న్యాయస్థానం కేవలం 11 మంది ప్రముఖ రాజకీయ నాయకులకే మరణశిక్ష విధించింది.
- యుద్ధం తర్వాత జర్మనీ, జపాన్ ఆర్థిక పరిస్థితి కుప్పకూలటంతో వాటి ఆర్థిక పునరుద్ధరణకు అమెరికా మార్షల్ ప్రణాళికాతో ముందుకొచ్చింది.
- తూర్పు యూరప్ దేశాలు పునరుద్ధరణకు యుఎస్ఎస్ఆర్ మాల్తోవ్ ప్రణాళిక చేయూతనిచ్చింది.
- రెండవ ప్రపంచ యుద్ధం వరకు అత్యంత శక్తివంతమైన దేశంగా ఉండిన బ్రిటన్, ఇప్పుడు ద్వితీయ శ్రేణికి పడిపోయింది.
- రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత రెండు అగ్రరాజ్యాలు ఆవిర్భవించాయి. అవి 1. రష్యా, 2. అమెరికా.

**పట నైపుణ్యం:**

1. ఉక్రెయిన్, 2. ఉజ్బెకిస్తాన్, 3. కజికస్తాన్, 4. తజికిస్తాన్, 5. తుర్కోమానియా, 6. వియత్నాం, 7. నైజీరియా.

## 15. వలసపాలిత ప్రాంతాలలో జాతివిముక్తి ఉద్యమాలు

**వలసపాలిత ప్రాంతాలు :–** 1. ఆఫ్రికా, 2. ఆసియా మరియు 3. లాటిన్ అమెరికా దేశాలు

**వలస పాలక దేశాలు :–** 1. బ్రిటన్, 2. ఫ్రాన్స్, 3. హాలెండ్

చైనా :– రెండు దశలు :– 1. గణతంత్రం ఏర్పాటు,

2. నూతన ప్రజాస్వామ్యం ఏర్పాటు 1945–54.

**చైనాలో గణతంత్ర ఏర్పాటు :–**

- 1. గుయోమిండాంగ్ పార్టీ (కెఎమ్‌టి), 2. జాతీయ ప్రజాపార్టీ చైనా, కమ్యూనిస్టు పార్టీల ఆవిర్భావం.
- జాతీయ వాదం.
- మే, నాలుగు ఉద్యమం
- యుద్ధ ప్రభువులు – కారణంగా సన్ – ప్రభుత్వం స్థిరపడలేదు.
- సన్‌మిన్‌చుయ్ కార్యచరణ పథకం రూపకల్పన
- సన్‌యెట్‌సేన్ నాయకత్వం (1866–1925) 1911లో గణతంత్ర రాజ్యం ఏర్పాటు.
- మంచు సామ్రాజ్య పతనం.
- నాలుగు ప్రధాన అవసరాలు (కూడు, గుడ్డు, ఇల్లు, రవాణా)
- చియాంగ్ కైషేక్

సన్ – జాతీయవాదం

మిన్ – ప్రజాస్వామ్యం

చుయ్ – సామ్యవాదం

**జాతీయ వాదం :–** 1. పేదరిక నిర్మూలన, 2. విదేశీయులను తరమివేయడం, 3. మహిళల పరాధీనత, వివాహాలు, 4. సాధారణ భాష /లిపిని ఆచరించడం, 5. సమానత్వం.

**గుయోమిండాంగ్ :–** 1. జర్నలిజం, 2. మహిళల హక్కులు, 3. పట్టణాలకే, 4. మధ్యతరగతి పట్టణవాసులు, 5. కార్మికుల సరైన వేళలు, 6. స్వేచ్ఛా భావనలు, కొత్త ఆలోచనలు, 7. పాఠశాలలు విశ్వవిద్యాలయాల ఏర్పాటు.

**చియాంగ్ కైషేక్ పతనానికి కారణాలు :–** చైనాలో ఏకత్వం సాధించడం విఫలం కారణాలు :

- సాంప్రదాయవాది
- ఆడవాళ్ళపై ఆంక్షలు / పరిమితులు

- కార్మిక వ్యతిరేకి
- భూ పంపిణీ లేదు.
- రైతులను విస్మరించడం
- సైన్యంలో శాంతిభద్రతలు

**చైనా కమ్యూనిస్టుపార్టీ ఆవిర్భావం 1921 :-** 1. జీవావరణ మొ॥నవి, 2. సామాజిక ఆర్థికపరమైనవి, మావోజెడాంగ్, లాంగ్‌మార్చ్, 2వ ప్రపంచయుద్ధంతర్వాత సిపిపి విజయం, 1921 ఏర్పాటు, రష్యాదేశపు స్ఫూర్తి, 1937లో చైనా దండయాత్ర, సోవియట్ యూనియన్ కామిన్‌టార్స్ మద్దతు, ధరల పెరుగుదల.

**మావోజెడాంగ్ సిద్ధాంతాలు :- విప్లవ కార్యక్రమము :**

1. రైతు సంఘాల ఏర్పాటు (సోవియట్), 2. సైన్యాల ఏర్పాటు, 3. గ్రామీణ మహిళా సంఘాల ఏర్పాటు, 4. కొత్త వివాహచట్టం, 5. భూ సంస్కరణలు - భూ పంపిణీ, 6. జాతీయీకరణ, 7. భూస్వామ్య వ్యవస్థను అంతం చేయడం.

**నూతన ప్రజాస్వామ్యం ఏర్పాటు 1949-1954:-**

1. సామాజిక వర్గాల ఐక్యత, 2. భూ సంస్కరణలు, 3. మహిళలకు పెద్ద పీత, 4. సమానత్వం.

**సామాజిక భూ సంస్కరణలు / ఆర్థికసంస్కరణలు :**

1. 1950-51 నుండి
2. ప్రాంతీయ సంఘాల ఏర్పాటు
3. బహిరంగ విచారణలు, శిక్షలు
4. పేద రైతులకు వరం
5. కులీనవర్గం ఏర్పడడం
6. పాఠశాలల ఏర్పాటు ఎ) రైతులకు, బి) పిల్లలకు
7. ఏకపార్టీ పాలన,
8. ప్రతిపక్షాలు లేవు.

## వియత్నాం

**భూస్వామ్యవాద రైతాంగం :**

ఎగుమతులు (వరి, రబ్బరు), నాగరిక బాధ్యత పాఠశాలల ఏర్పాటు, వియత్నాము, విషయభాషకే ప్రాధాన్యం, సంపన్నులకే ఫ్రెంచ్ బడులు, కాలువ నిర్మాణం, 2/3 ఇతర దేశాలకు వరి ఎగుమతి, మౌళిక సదుపాయాల రూపకల్పన, రైలు మార్గాల నిర్మాణం, సంపన్న విదేశీయులు/ భూస్వామ్యం, వెట్టికార్మిక వ్యవస్థ, రైతులు కూలీలుగా మారారు, అప్పుల ఊబి.

**వియత్నాంలో జాతీయవాద ఆవిర్భావం గల కారణాలు:-**

1. విద్య
2. దేశభక్తిభావం
3. విద్యార్థుల పార్టీల ఆవిర్భావం
4. చైనాలో గణతంత్ర విప్లవం వలన ప్రేరణ
5. విదేశాలలో విద్యనభ్యసించడం
6. ఆర్థిక మాంద్యం
7. ఉద్యమాల అణిచివేత
8. జపాను దురాక్రమణ
9. ఫ్రెంచివారు హిట్లరు కారణంగా బలహీనపడటం.

**వియత్నాంలో గణతంత్ర వ్యవస్థ :** 1945 ఆగష్టులో వియత్‌మెన్ గణతంత్ర రాజ్యంను ఏర్పాటుచేశాడు.

1. తిరిగి ఫ్రెంచి దాడులు
2. 1954 ఫ్రెంచి ఓడిపోవడం
3. రెండు దేశాలుగా విభజన
4. భూ సంస్కరణలు 1954
5. భూ పంపిణీ
6. తిరిగి దేశాన్ని ఏకం చేయటానికి ప్రయత్నాలు ఎన్‌ఎల్‌ఎఫ్ వంటి పార్టీలు.

**వియత్నాంలో అమెరికా జోక్యం:**

**1.** **కారణాలు :** దేశంలో కమూనిస్టు ప్రాబల్యం పెరుగుతుందని భావన.

**2.** **యుద్ధం తీరు :** విషబాంబుల ప్రయోగం, నూతన ఆయుధాల వాడకం, భారీగా సైన్యం మోహరింపు, రెండుదేశాలకు తీవ్ర ఆస్థి ప్రాణ నష్టం.

3. అమెరికా అంచనాలు తప్పిదాల వల్ల యుద్ధంలో ఓడిపోవడం.


www.bestsocialteacher.com

**వియత్నాం అమెరికాపై యుద్ధంలో గెలవడానికి కారణాలు :-**

ప్రజల ఐక్యత

జాతీయతా భావన

భూ సంస్కరణలు

అమెరికాపై ప్రపంచదేశాలు మరియు పౌరులు ఆదేశపు పౌరుల విమర్శలు నిరసనలు.

- 1974 జనవరి పారిస్ శాంతి ఒప్పందంతో యుద్ధం ముగింపు, 1975లో 30వ ఏప్రిల్ వియత్నాం తిరిగి ఒకే దేశంగా మార్పు

**నైజీరియా :-** 1. వలసపాలకుల వలన గిరిజన తెగలను ఒకటిగా చెయ్యటానికి బ్రిటుషు వారు నైజీరియా దేశం ఏర్పరిచినారు.

**నైజీరియాలో తెగలు :-** ముస్లింలు - హౌసాపులాని ప్రాంతం- ఉత్తరం

ఈబోతెగలు - ఆగ్నేయ ప్రాంతం

యొరుబా తెగలు - నైరుతి ప్రాంతం

క్రైస్తవులు - దక్షిణభాగం

**వలస పాలనకు కారణాలు :-** 1. వివిధ తెగల మధ్య ఘర్షణలు, 2. చమురు వనరుల లభ్యత, 3. విభజించు పాలించు సిద్ధాంతం.

**నైజీరియాలోజాతీయవాదం- ఖండాంతర ఆఫ్రికా వాదానికి కారణాలు :-**

1. బానిస వర్తక నిషేధం,
2. వ్యవసాయాన్ని వలసరాజ్యాలు ప్రోత్సహించటం.
3. విద్య
4. జాతి వివక్షత
5. ప్రాంతీయ అసమానతల పెరుగుదల
6. రాజకీయ పార్టీల ఆవిర్భావము
7. యుద్దాలు, తీవ్రవాదుల భావన
8. అన్ని వర్గాల ప్రజల మద్దతు.
9. 1963 అక్టోబర్ 1న స్వాతంత్ర్యం

10. కానీ, మరల తెగల మధ్య ఘర్షణల కారణంగా గణతంత్ర ప్రభుత్వ విఫలం.

11. తరిగి 1999లో ప్రజాస్వామిక పాలన.

**చమురు పర్యావరణం రాజకీయాలు :-**

- 1950లో చమురు కనుగొనుట.
- బహుళ జాతీయ కంపెనీల వ్యాపారం
- నైజీరియాకు ముఖ్యమైన వనరు చమురు.
- సైనికులు, చమురు సంస్థలు లాభాలు పంచుకొన్నాయి. ప్రజలకు లాభంలో వాటాలేదు.
- చమురు వెలికితీత వలన పర్యావరణముపై తీవ్ర ప్రభావం 1. నీరు, 2. నేల 3. గాలి కలుషితమయినాయి. అడవులు అంతరించిపోయినాయి.
- ఎన్నో ఉద్యమాలు జరిగినా చమురు దోపిడి ఆగలేదు.
- ఉద్యమకారుడైన కెనోసారో ఉరితీత
- 2016 వరకు ఇంకా అనిశ్చితి.

**వ్యాఖ్యానించుట / అభిప్రాయం / విశ్లేషించుట**

- పేజీ నెం. 209లో 2వ పేరా
- పేజీ నెం. 214లో 3వ పేరా
- పేజీ నెం. 212లో 3వ పేరా
- పేజీ నెం. 217లో 1వ పేరా
- పేజీ నెం. 220లో 3వ పేరా

"వియత్నంలో అమెరికా జోక్యంపై"

"స్థానికులను నాగరికులుగా చెయ్యటంపై"

మహిళలు కేవలం ఇంటికే పరిమితమై ఉండాలని "చియాంగ్‌కైషెక్" వాఖ్యాలనాలపై

**సమాచార నైపుణ్యాలు :-**

పాఠ్యాంశంలోని వివిధ నాయకుల సిద్ధాంతాలను, కాలములో పట్టికను తయారు చేయడం.

ఉదా:- సన్‌మెట్‌సన్ 1866-1925 సన్‌మెన్‌చాయ్

**సమకాలీన సమస్యలు :-**

- బహుళజాతి సంస్థలు - పర్యావరణ సమస్యలకు కారణము.

- ప్రస్తుతము ప్రపంచీకరణ – వలన పాలిత ప్రాంతాలపై ప్రభావం
- స్త్రీలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలు – నివారణకు డిమాండ్లు

**పటనైపుణ్యాలు :-**

1. బ్రిటన్ / యు.కె. / ఇంగ్లాండ్, 2. హాలాండ్ (దీనినే నెదర్లాండ్స్, డచ్) 3. ఫ్రాన్స్ 4. ఆస్ట్రేలియా, 5. చైనా (ఇందులో షాంగై, జియాంగ్క్సి, పెకింగ్), 6. యుఎస్ఎస్ఆర్ / రష్యా/సోవియట్ యూనియన్, 8. నైజీరియా, 9. యుఎస్ఎ, 10. ఘనా, 11. జపాన్, 12. జర్మనీ, 13. తైవాన్.

**ప్రశంస – సున్నితత్వం :-**

వ్యక్తులు / సంస్థలు

1. సన్‌యెట్‌సేన్
2. చియాంగ్‌కైషేక్
3. మావో జెడాంగ్
4. హెూచిమిన్
5. కెన్ సారో వివా
6. లెనిన్

**కరపత్రం :-**

1. యుద్ధాలు – పర్యావరణం, 2. విద్య, 3. స్త్రీలు

**నినాదాలు :-**

1. పర్యావరణం, 2. స్త్రీలు – సమానత్వం, 3. విద్య – ప్రాముఖ్యత

## 16. భారతదేశ జాతీయోద్యమం – దేశవిభజన, స్వాతంత్ర్యం (1939–1947)

**ముఖ్య భావనలు :-**

**2వ ప్రపంచ యుద్ధానికి భారతీయులు మద్ధతు తెలపాలా ? 1939–42**

**భిన్న వాదనలు**

**బ్రిటన్‌కు మద్ధతు తెలపాలి**

1. భారతీయులకు కొంత మేరకు అధికారం ఇవ్వడానికి అంగీకరించడం.

2. 1935 భారత ప్రభుత్వ చట్టాన్ని బ్రిటిష్ పార్లమెంట్ ఆమోదించటం.

3. అనేక మంది కాంగ్రెస్ నాయకులు హిట్లర్‌ని, ముస్సోలినీని, ఫాసిజాన్ని వ్యతిరేకించడం.

4. ఇతర స్వతంత్ర దేశాలను జయించటానికి ప్రయత్నిస్తున్న ఫాసిస్టు శక్తులను ఎదుర్కొవాలన్న కృత నిశ్చయంతో ఉండటం.

5. భారతదేశానికి డొమినియన్ ప్రతపత్తి ఇవ్వటానికి బ్రిటిషు వాళ్ళు సిద్ధంగా ఉండటం.

**మద్దతు ఇవ్వకూడదు :-**

1. ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను కనీసం సంప్రదించకుండానే భారతదేశం యుద్ధంలో పాల్గొంటుందని నిర్ణయించడం.

2. సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం కనీసం మాట అయినా ఇవ్వకుండా ఫాసిస్టులపై పోరాటంలో భారతదేశ మద్ధతు కోరుకోవటంలో బ్రిటిష్ ద్వంద్వ ప్రమాణాలు పాటించడం.

3. సామ్రాజ్యాన్ని వదులుకోవటానికి బ్రిటన్ సిద్ధపడక పోవటం.

4. కన్సర్వేటివ్‌లు సామ్రాజ్యం నిలుపు కోవటానికి ప్రయత్నించటం.

5. జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పరచుటకు అభ్యంతరం తెలపడం. (కాంగ్రెస్ భారతీయులందరికి (ఉదా:- ముస్లింలకు ప్రాతినిధ్యం వహించటం లేదనటం)

- బ్రిటన్ మొండిపట్టు - 1939 అక్టోబర్‌లో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాలు (8) రాజీనామా
- యుద్ధ సమయంలో ప్రత్యేక అధికారాలు : ప్రభుత్వాన్ని వ్యతిరేకించిన వారిని జైలుకు పంపడం, వాక్ స్వాతంత్ర్యాన్ని పరిమితం చేయడం.
- యుద్ధానంతరం 1940, 41 సం॥లలో కాంగ్రెస్ వ్యక్తిగత సత్యాగ్రహాలు.
- పెద్ద ప్రజా ఉద్యమం ఏదీ ఆకాలంలో చేపట్టలేదు.

**దేశ ప్రజలకు ఎవరు ప్రాతినిధ్యం వహిస్తారు ?**

బ్రిటన్ 'విభజించు-పాలించు' సిద్ధాంతం

- కాంగ్రెస్ ప్రజలందరికి ప్రాతినిధ్యం వహించలేదనే సాకు
- హిందువుల పార్టీ అని ముద్ర
- ప్రాముఖ్యత ఇవ్వకపోవటం

  మద్ధతు పలకడం (ముస్లీం లీగ్)
- ముస్లీం నియోజకవర్గాల ఏర్పాటు


www.bestsocialteacher.com

- ముస్లింలకు భద్రత
- ముస్లిం ప్రణాళికలకు మద్ధతు.

1937–47 మధ్య ముస్లింల ఆలోచనలు ఎందుకు మారాయి ?

- ముస్లింల పట్ల కాంగ్రెస్ సున్నితత్వంతో స్పందించలేదనే ముస్లింలీగ్ విమర్శ.
- యునైటెడ్ ప్రావిన్స్‌లో ముస్లింలీగ్‌తో కలిపి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటును కాంగ్రెస్ తిరస్కరింటం.
- కాంగ్రెస్ సభ్యులు ముస్లింలీగ్‌లో సభ్యత్వం తీసుకోవటాన్ని నిషేదించటం.
- కాంగ్రెస్ హిందువుల పార్టీ, అది ముస్లింలతో అధికారాన్ని పంచుకోవటానికి సుముఖంగా లేదనే అభిప్రాయాన్ని ముస్లింలీగ్ సృష్టించడం.

హిందూ మహాసభ, ఆర్ఎస్ఎస్ (రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్)

- ప్రజలలో కులం, వర్గాలను అధిగమించి హిందువులందరిని ఏకం చేసి సామాజిక సంస్కరణలు తీసుకురావాలని ఇవి ఆశించాయి.
- 'భారతదేశం అధిక సంఖ్యలో ఉన్న హిందువుల భూమి' అన్న అభిప్రాయం కలిగించారు.
- కాంగ్రెస్ వాదులను ప్రభావితం చేశాయి.
- లౌకిక అవగాహనకు కాంగ్రెస్ ప్రయత్నించింది.
- హిందువులు, ముస్లింలు భారతదేశంలో సమగ్ర భాగమని రెండు దేశాల ప్రజలు కాదని కాంగ్రెస్ వాదన.

**పాకిస్తాన్ తీర్మాణం 1940 మార్చి 23 (ముస్లీం లీగ్).**

- కాంగ్రెస్ నాయకులు జైల్లో ఉన్న కాలాన్ని ముస్లిం లీగ్ ప్రజల్లో ఆదరణ పెంచుకోవటానికి ఉపయోగించుకుంది.
- హిందూ జమిందార్లు వడ్డీ వ్యాపారుల దోపిడి నుండి రక్షణ
- వ్యాపారం, ఉద్యోగాల్లో పోటీ ఉండదనే ఆశ.
- మత స్వాతంత్ర్యం
- ప్రత్యేక దేశం
- స్వేచ్ఛ
- ముస్లిం ప్రయోజనాలు

**ప్రశంస సున్నితత్వం :-**


www.bestsocialteacher.com

**వ్యక్తులు:** గాంధీ, సుబాస్ చంద్రబోస్, నెహ్రూ, వల్లబాయ్‌పటేల్, మహ్మదాలీ జిన్నా, మౌలానా ఆజాద్, విన్‌స్టన్ చర్చిల్, ఎమ్.ఎస్.ఖాన్, మౌంట్ బాటెన్.

**సంస్థలు:** కాంగ్రెస్, ముస్లింలీగ్

**నినాదాలు :-** జాతీయ భావం, దేశ సమైక్యత, మత సామరస్యం, దేశభక్తి

**కరపత్రం :-** జాతీయ భావం, దేశ సమైక్యత, మత సామరస్యం, దేశభక్తి

బ్రిటిష్ వాళ్ళను వెళ్లగొట్టేదెవరు ?

**గాంధీ**

- క్విట్ ఇండియా ఉద్యమం (భారతదేశం వదిలి వెళ్ళండి)
- 3వ ముఖ్య ఉద్యమం
- 11942 ఆగష్టులో గాంధీ ఖైదు
- యువ కార్యకర్తలు సమ్మెలు, దాడులు
- జైళ్ళకు
- సతారా, మేదినిపూర్ వంటి జిల్లాల్లో స్వతంత్ర ప్రభుత్వాలు
- రహస్య ఉద్యమంలో - జయప్రకాశ్ నారాయణ్ వంటి సోషలిష్టు సభ్యులు
- బల ప్రయోగంతో ఒక సం॥ తర్వాత అణిచి వేత
- 1944 లో గాంధీ విడుదల

**సుభాష్ చంద్రబోస్**

- ఐఎన్ఎ - భారతజాతీయ సైన్యం
- 1942 - జపాన్ సహకారం
- సైన్యంలోకి మహిళలతో సహా భారతీయుల చేరిక
- జపనీయులు భారత్‌కు విముక్తి దాతలు కాలేరని గాంధీ, బోస్‌తో ఏకీభవించలేదు.
- 3 సం॥ యుద్ధం
- బ్రిటిష్ వారి గెలుపు
- 1945లో బోస్ ఆచూకి తెలియకుండా పోవడం.

**దేశ విభజన వలసలు ఫలితాలు:-**

- కొత్త సరిహద్దు రేఖ
- ఇరువైపుల ప్రజలకు అభద్రతా భావం - వలస
- 1.5 కోట్ల నిర్వాసితులు (హిందూ -ముస్లీం)
- 2-5 లక్షల మంది చంపబడ్డారు.
- హత్యలు దోపిడీలు, దహనాలు
- గాంధీ శాంతి, సౌభ్రాతృత్వం ప్రజల శిభిరాల మధ్య -15 ఆగష్టు నిరాహార దీక్ష
- అల్ప సంఖ్యాక వర్గాల హక్కులపై తీర్మాణం.

**సంస్థానాల విలీనం :-**

- 550 సంస్థానాలు
- భారత్ / పాకిస్థాన్‌లో విలీనం లేక స్వంతంత్రంగా ఉండటం.
- ప్రజా చైతన్యం రాచరిక పాలనకు వ్యతిరేకం
- 1747 జులై పటేల్
- రాచరిక కుటుంబాలతో చర్చలు
- తమంతట తాము విలీనం కాకపోతే సైనిక చర్య
- 1947 ఆగష్టు 15 నాటికి విలీనం (కాశ్మీర్, హైదరాబాద్, జునాగడ్ తప్ప)
- రాచరిక భరణం 1971లో రద్దు.

AS II పేరాగ్రాఫ్ వ్యాఖ్యానించడం

AS III

AS IV సమకాలీన సామాజిక అంశాలపై ప్రతిస్పందన

జాతీయోద్యమం - తెలంగాణ ఉద్యమం పోల్చడం

AS V పటనైపుణ్యాలు :

ఇండియా మ్యాప్ : బొంబాయి, కలకత్తా, ఉత్తరప్రదేశ్, జునాగడ్, కాశ్మీర్, హైదరాబాద్, ట్రావెన్‌కోర్, ఇరవాడినది, మద్రాస్, యునైటెడ్ ప్రావిన్సెస్, బెంగాల్, పంజాబ్, ఆఫ్ఘన్, సింద్, బలూచిస్తాన్.
ప్రపంచ పటము : జర్మనీ, జపాన్, ఇటలీ, బ్రిటన్, ఐరోపా, స్టాలిన్ గ్రాడ్, రష్యా, ఇండోనేసియా.

## 17. స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం


www.bestsocialteacher.com

1. నేపాల్ రాజ్యాంగం :- ప్రవేశిక లక్షణాలు
2. జపాన్ రాజ్యాంగం :- ప్రవేశిక లక్షణాలు
3. భారతదేశపు రాజ్యాంగం :- ప్రవేశిక లక్షణాలు

**రాజ్యాంగము యొక్క సిద్ధాంతాలు :**

1. పౌరుల హక్కులు భాధ్యతలు మరియు ప్రభుత్వము దాని అంశాలు మరియు అధికారాలను తెలుపడం.
2. ప్రస్తుత అంశాలను ఎలా మార్చాలో మరియు ప్రభుత్వం సమాజం భవిష్యత్తు సమాజాన్ని సూచించటం.

**భారతదేశ రాజ్యాంగ నిర్మాణం :**

1. రాజ్యాంగ సభ్యుల ఎన్నికలు 1946 (పరోక్షంగా)
2. సభ్యుల సంఖ్య 229 (దేశ విభజన తరువాత)
3. అధ్యక్షుడు : రాజేంద్రప్రసాద్
4. రాజ్యాంగ రచనా సంఘం (ముసాయిదా సంఘం) 29 ఆగష్టు 1947 లో ఏర్పడినది. అధ్యక్షుడు బిఆర్ అంబేద్కర్
5. రాజ్యాంగ రచనకు పట్టిన కాలం. 1. 2సం॥ల 11 నెలల 18 రోజులు, 2. 11 మార్లు సమావేశం (164 రోజులు)
6. రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని 26-11-1949 ఆమోదించినారు. అమలులోనికి 26 జనవరి 1950 నుండి.
7. ప్రజలు ప్రతిపాదించిన సవరణలు 7635. ఇందులో నుండి 2473 సవరణలు మాత్రమే చేసినారు.
8. రాజ్యాంగంపై ప్రజల అభిప్రాయానికి 8 నెలల సమయం ఇచ్చినారు.
9. రాజ్యాంగములోని ప్రతి అంశాన్ని చర్చల ద్వారా అభిప్రాయాల ద్వారా వివిధ దేశాల రాజ్యాంగాల పరిశీలనల ద్వారా రూపొందించబడినది.

**భారతరాజ్యాంగం :**

1. ప్రవేశిక, 2. లక్షణాలు, 3. సవరణలు

**ప్రవేశిక :**

1. సర్వసత్తాక, 2. సామ్యవాద, 3. లౌకిక, 4. గణతంత్ర, 5. జాతీయ సమైక్యత

**లక్షణాలు :-**

1. లిఖిత, సుదీర్ఘ రాజ్యాంగం, 2. పార్లమెంటరీ ప్రభుత్వం, 3. లౌకిక 4. ప్రాథమిక హక్కులు, 5. ఆదేశిక సూత్రాలు, 6. ధృడ అధృడ లక్షణాలు, 7. ఏక పౌరసత్వం, 8. సార్వత్రిక వయోజన ఓటు హక్కు, 9. స్వతంత్ర న్యాయ వ్యవస్థ, 10. ఏక కేంద్ర సమాఖ్య 11. మూడు అంచెల ప్రభుత్వాలు.


www.bestsocialteacher.com

**చట్టాలు చేసే అంశాల విభజన :**

1. కేంద్ర జాబితా, 2. రాష్ట్ర జాబితా, 3. ఉభయ జాబితా

ఎ) భారతదేశపు మరియు అమెరికా రాజ్యాంగాలు – పోలిక

| | భారతదేశము | అమెరికా |
|---|---|---|
| ఎ) | ద్వంద్వ రాజ్యతంత్రం (కేంద్ర ప్రభుత్వం– రాష్ట్ర ప్రభుత్వం) | ద్వంద్వ రాజ్యతంత్రం (ఫెడరల్ – రాష్ట్ర) |
| బి) | ఒకే పౌరసత్వం (దేశ పౌరసత్వం మాత్రమే) | ద్వంద్వ పౌర సత్వం (ఫెడరల్ – రాష్ట్ర) |
| సి) | ఒకే న్యాయ వ్యవస్థ (దేశానికే) | ద్వంద్వ న్యాయ వ్యవస్థ (సమైక్య – రాష్ట్ర) |
| డి) | చట్టాల్లో సారూప్యత (కేంద్ర, రాష్ట్ర, ఉమ్మడి జాబితా) | ద్వంద్వ చట్టాలు |
| ఇ) | అఖిల భారత సివిల్ సర్వీస్‌లు (సమాఖ్య) | ద్వంద్వ సివిల్ సర్వీస్‌లు (సమైక్య – రాష్ట్ర) |
| ఎఫ్) | మంత్రులు | సెక్రటరీలు |
| జి) | రాష్ట్రపతి (నామ మాత్రము) | (రాష్ట్రపతి సంపూర్ణ అధికారాలు) |

**రాజ్యాంగం అమలు నాటికి మన రాజ్యాంగంలోని అంశాలు ప్రస్తుత అంశాలు:**

| | 1950లో – | 2015 నాటికి |
|---|---|---|
| 1. | అధికరణలు 395 | 465 (అధికరణల సంఖ్య మారలేదు. కాని చేర్చిన అధికరణలతో కలిపి) |
| 2. | షెడ్యూల్స్ 8 | 12 |
| 3. | భాగాలు 22 | 25 |

**రాజ్యాంగ సభలోని – చర్చలు (విమర్శలు)**

1. మౌలానా హస్రత్ – విమర్శ : రాజ్యాంగం 1935 చట్టం నకలు
2. డి.ఎస్. సేథి : ఇందులోని సభ్యుల ఎన్నికపై గ్రామాలను విస్మరించినారు.
3. గాంధీజీ : అధికార కేంద్రీకృతము కంటే వికేంద్రీకరణ మంచిదని వాదించాడు.

**ప్రాథమిక హక్కులపై :**

1. ప్రమోద్ రంజన్ ఠాకూర్ అంటరానితనం – కుల వ్యవస్థన రద్దు గూర్చి చర్చ.
2. ఎస్.సి. బెనర్జీ – అంటరాని తనంపై వివరణ
3. రోహిణి కుమార్ చౌదరి :– అంటరాని తనంకు నిర్వచనం తెలిపాడు.


www.bestsocialteacher.com

4. కె.ఎమ్. మున్షీ : అంటరానితనం నిర్వచనానికి వ్యతిరేకం తెలిపాడు.

5. వీరేంద్రనాథ్ దత్త : "అంటారాని తనం" ఏ రూపంలో నైన నేరం.

చివరకు అంటరానితనం పై చట్టాలు చేయడం శాసనసభలకు వదిలివేసినారు.

**రాజ్యాంగం సామాజిక నిర్మాణం : మౌళిక సూత్రాలు**

1. అంటరానితనాన్ని నిషేదించటం.
2. ఎస్.సి., ఎస్.టి. లకు రిజర్వేషన్లను కల్పించడం
3. ఆదేశిక సూత్రాలు (ప్రభుత్వానికి)
4. అల్ప సంఖ్యాక వర్గానికి హక్కులు

(ఉదా: జర్మనీలో నాజీలు యూద్‌ల అణిచివేత నేపథ్యాన్ని తీసుకోవడం జరిగినది)

**ప్రస్తుత రాజ్యాంగం :- సవరణలు - అవలంబించే విధానాలు**

1. కొన్ని పార్లమెంటుచే మాత్రమే.
2. కొన్ని చట్టాలకు 2/3 వంతు మేజార్టీతో
3. కొన్ని చట్టాలకు 1/2 వంతు ద్వార
4. కొన్ని చట్టాలు రాష్ట్ర శాసనసభల ఆమోదం తరువాయి (జి.ఎస్.టి. బిల్)
5. ఏ చట్ట సవరణ అయినా రాష్ట్రపతి ఆమోద ముద్ర తప్పనిసరి.

**సుప్రీంకోర్టు రాజ్యాంగ సవరణలపై తీర్పు (వ్యాఖ్యానం)**

ఈ క్రింది అంశాలను సవరించడానికి వీలు లేదని తెలిపినది అవి:

1. ప్రాథమిక హక్కులు
2. ప్రభుత్వ విధానం
3. సమాఖ్య లక్షణం
4. సర్వ సత్తాక దేశం
5. న్యాయం
6. సంక్షేమ రాజ్యం
7. ఉన్నతమైన రాజ్యాంగం

(కేశవానంద భారతి కేసు ద్వారా పైన తెల్పిన విషయాలను సూచించారు.)

వ్యాఖ్యానించడం / అభిప్రాయం / సలహాలు సూచనలు / విశ్లేషణ

పేజి నెం. 240 పేరా 2 భారతదేశానికి మనం ……… 40 కోట్ల ప్రజలు


www.bestsocialteacher.com

పేజి నెం. 242 పేరా 2 రాజ్యాంగ ముసాయిదాలో ........ మౌళిక తేడాలున్నాయి

పేజి నెం. 243 పేరా 2 ఈ ద్వంద్వ .......... ప్రస్ఫుటంగా ఉన్నాయి

పేజి నెం. 244 పేరా 3 సమాఖ్య వ్యవస్థలోని ............ ద్వంద్వ న్యాయ వ్యవస్థలు లేవు.

పేజి నెం. 244/245 పేరా 4 పౌర వ్యాపార ........ సారూప్యతను కాపాడారు.

పేజి నెం. 247 "అంటరానితనాన్ని ఏ రూపంలో నైనా నిషేధిస్తున్నాం. దాని ఆధారంగా విధించే వివక్షతన నేరం అవుతుంది.

పేజి నెం. 249 గత రాజకీయ సామాజిక ............ నెహ్రూ పేర్కొన్నారు.

**సమాచార నైపుణ్యాలు :**

1. గ్రాఫ్ పేజీ నెం. 250.

**సమకాలీన అంశాలు :**

1. అంటరాని తనం
2. అల్ప సంఖ్యాకులకు హక్కులు
3. లౌకిక వాదం
4. స్వేచ్ఛ
5. సమానత్వం : (ఆర్థిక, సామాజిక, రాజకీయ మొ॥)

**పటనైపుణ్యాలు :** 1. నేపాల్, జపాన్, యుఎస్ఎ, జర్మనీ, భారతదేశం.

నిర్మాతలను ఆలోచింపవేసినది. (నాటి జర్మనీలో)


www.bestsocialteacher.com

# 18. స్వతంత్ర భారతదేశం (మొదటి ముప్పై సంవత్సరాలు)

స్వాతంత్ర్యానంతరం దేశ నాయకత్వం ముందున్న సవాళ్ళు

1. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటం
2. సామాజిక, ఆర్థిక మార్పులను తీసుకురావడం.
3. ప్రజాస్వామిక వ్యవస్థ పనిచేసేలా చూడటం.

మొదటి సార్వత్రిక ఎన్నికలు

- **సవాళ్ళు :** నిరక్షరాస్యులే ఎక్కువ, మహిళలకు స్వంత గుర్తింపులేదు. కొన్ని ప్రాంతాలలోనే ఓటర్ల జాబితా తయారీ.
- రోజువారీ జీవితంలో ఉపయోగించే కొన్ని గుర్తులు.
- గుర్తు అంటించిన వేరు వేరు బ్యాలెట్ బాక్యులు / పెట్టెలు.
- ఓటు వేసేలా పెద్దఎత్తున ప్రచారం.
- పరదా వ్యవస్థ ఉన్న ప్రాంతాలలో ప్రత్యేక మహిళా పోలింగ్ కేంద్రాలు.

## ఏకపార్టీ వ్యవస్థ

**1. మొదటి మూడు సార్వత్రిక ఎన్నికలు (1952,1957,1962)**

45% పోలయిన ఓట్లు. ఇందులో కాంగ్రెస్‌కే 47% ఓట్లు, మొత్తం 70%శాతం పైగా స్థానాలు.

**కాంగ్రెస్ పార్టీ పనితీరు:**

అంతర్గత బృందాలు, పార్టీ లక్ష్యాల పట్ల ఏకాభిప్రాయం, కొన్ని విధానాలల్లో విభేదాలు, విభిన్న దృక్పథాలు, ప్రయోజనాలకు ప్రాతినిధ్యం, నాయకత్వంపై బృందాల ఒత్తిడి.

**భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో బహుళ పార్టీ వ్యవస్థ ఏర్పడటానికి కారణం:**

- బలమైన రాజ్యాంగ చట్టం,
- స్వాతంత్ర్య ఉద్యమం వేసిన ప్రజాస్వామిక పునాదులు.

**రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ :**

- భద్రత, సుస్థిరత పట్ల అనుమానాలు, భయాలు
- తెలుగు ప్రజల ఉద్యమం
- తగిన సమయం కాదని నేతల అభిప్రాయం
- పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష (15-12-1952)

- రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం (ఆగష్టు 1953) : ఫజల్‌అలీ, కె.యం. ఫనిక్కర్, హృదయనాథ్ కుంగ్రు
- **రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం (1956)**
- 14 రాష్ట్రాలు 6 కేంద్రపాలిత ప్రాంతాలు.
- భాషాప్రయుక్త రాష్ట్రాల విభజన వల్ల దేశం మరింత బలపడింది.
- మాట్లాడే భాషలు మాత్రమే పరిగణించబడ్డాయి.

**సామాజిక, ఆర్థిక మార్పు – ప్రణాళికాబద్ధ అభివృద్ధి :**

- మంచి ఆర్థిక విధానమే కాక, మంచి రాజకీయాలుగా నెహ్రూ భావించాడు.
- **వ్యవసాయ అభివృద్ధి మొదటి ప్రణాళిక లక్ష్యం:**

గ్రామీణ రంగ రాజకీయ, సామాజిక, ఆర్థిక మార్పు

నెహ్రూ కోణం

భూసంస్కరణలు వ్యవసాయ సహకార సంఘాలు స్థానిక స్వపరిపాలన

జమీందారు వ్యవస్థరద్దు వ్యవసాయ సహకార సంఘాలు స్థానిక స్వపరిపాలన

కౌలు సంస్కరణలు విత్తనాలు స్థానిక సంస్థలకు ఎన్నికలు

భూ పరిమితి ఎరువులు

రసాయనాలు

- వెట్టిచాకిరీ నిర్మూలన
- అంటరానితనం నిషేదం జరిగాయి.

వాస్తవంగా జరిగిందేమిటి ?

1. భూ సంస్కరణల అమలు పూర్తిగా జరగలేదు.
2. భూమిలేని వారందరితో భూ పంపిణీ జరగలేదు.
3. అనేక ప్రాంతాలలో ధనికులు, శక్తివంతుల భూమి వారికే ఉంది.
4. దళితులు ఇంకా బలహీనులుగానే ఉన్నారు.

**మొదటి పంచవర్ష ప్రణాళిక :-**

1. పెద్ద ఆనకట్టల నిర్మాణం
2. విద్యుత్ ఉత్పత్తి, సాగునీటి కల్పన
3. వ్యవసాయ అభివృద్ధి


www.bestsocialteacher.com

**విదేశీ విధానం – యుద్ధాలు**

1. అలీన విధానం
2. పంచశీల
3. పాకిస్థాన్‌తో యుద్ధాలు – 1948, 1965, 1971
4. చైనాతో యుద్ధం – 1962

**లాల్ బహదూర్ శాస్త్రి ఎదుర్కొన్న సవాళ్లు :**

1. హిందీ వ్యతరేక ఉద్యమం
2. ఆహార కొరత
3. పాకిస్థాన్‌తో యుద్ధం (1965)

**హిందీ వ్యతిరేక ఉద్యమ ఫలితం :**

- ప్రతి రాష్ట్రం సొంత భాష కలిగి ఉండే హక్కు.
- పత్ర వ్యవహారాలు ఇంగ్లీషు అనువాదంతో ప్రాంతీయ భాషల్లో ఉండవచ్చు.
- కేంద్రం – రాష్ట్రాల మధ్య వ్యవహార భాషగా ఇంగ్లీషు.
- ఇంగ్లీషులో కూడా సివిల్ సర్వీసు పరీక్షలు

నెహ్రూ, శాస్త్రీలు తమ దృక్పథం కన్న దేశ ఐక్యత ముఖ్యమని చూపారు.

- హరిత విప్లవం (1964–67) : రాష్ట్రాల సహకారంతో ఆహార ఉత్పత్తి పెంచే ప్రయత్నాలు.

## 2. ప్రాంతీయ పార్టీలు – ప్రాంతీయ ఉద్యమాలు

### 1967 ఎన్నికలు

- గతంతో పోలిస్తే కాంగ్రెస్‌కు అతి తక్కువ ఆధిక్యత (28 స్థానాలు)
- బీహార్, ఉ.ప్ర. రాజస్థాన్, పంజాబ్, పశ్చిమ బెంగాల్, ఒడిషా, మద్రాస్, కేరళల్లో కాంగ్రెస్ ఓటమి.
- పోటీతో కూడిన బహుళపార్టీ వైపు ప్రజాస్వామ్య పయనం.
- రాష్ట్రాలలో కాంగ్రెస్ వ్యతిరేక సంకీర్ణాలు, ఎస్.వి.డి. (సంయుక్త విధాయకదళ్) ప్రభుత్వాలు ఏర్పడ్డాయి.

**ప్రాంతీయ భావాలు :-**

- 1969 లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం

- ఖాసి, జైంతియా, గారో తెగలతో మేఘాలయ రాష్ట్ర ఏర్పాటు.
- చండీఘర్ రాజధాని కోసం పంజాబ్ ఆందోళనలు
- కాశ్మీరు, నాగాలాండ్ ఉద్యమాలు
- బొంబాయి మహారాష్ట్ర వాసులకే అనే శివసేన వాదన.

## బంగ్లాదేశ్ యుద్ధం

**వామపక్ష పంథావైపు మలుపు :**

1. గరీభీ హఠావో
2. ప్రభుత్వ బ్యాంకుల జాతీయీకరణ
3. రాజభరణాల రద్దు

**అత్యవసర పరిస్థితికి దారితీసిన కారణాలు :**

- 1973 అరబ్ – ఇంగ్రాయెల్ యుద్ధం వలన చమురు ధరలపై పెరుగుదల
- ద్రవ్యోల్బణం – నిత్యావసర వస్తువుల పెరగుదల
- ఆహార కొరత
- నిరుద్యోగం
- అధికశాతం ప్రజలలో ప్రభుత్వంపై అసంతృప్తి
- జయప్రకాశ్ నారాయణ్ నేతృత్వంలో ప్రతిపక్షాల ఐక్యత – జె.పి. ఉద్యమం.
- 1971 ఎన్నికలలో గెలుపొందిన ఇందిరాగాంధీ ఎన్నికను రద్దు చేసిన అలహాబాద్ కోర్టు, తీర్పును నిలుపుదల చేసిన సుప్రీంకోర్టు.

**అత్యవసర పరిస్థితి ప్రభావం:**

- ప్రజాస్వామ్యం లేకుండా పోయింది.
- శాంతి భద్రతల పేరుతో ప్రభుత్వ అణచివేత
- ప్రాథమిక హక్కుల నిలుపుదల
- ఏ కారణం లేకుండా అరెస్టు చేయడం, హింసించడం.
- పౌర హక్కులకు భంగం.

**అత్యవసర పరిస్థితి సమయంలో**

| ప్రజలు స్వాగతించిన అంశాలు | వ్యతిరేకించిన అంశాలు |
|---|---|


www.bestsocialteacher.com

- ధరల నియంత్రణ
- నల్ల బజారుకు వ్యతిరేక ఉద్యమం
- వెట్టి చాకిరికి వ్యతిరేక ఉద్యమం
- మురికి వాడల తొలగింపు
- కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

**42వ రాజ్యాంగ సవరణ**

- ఎన్నికల వివాదాలలో న్యాయస్థానాలకు చోటు లేకుండా చేయడం.
- కేంద్ర ప్రభుత్వానికే ఎక్కువ అధికారాలు
- సామాజిక, ఆర్థిక మార్పుకు ఉద్దేశించిన చట్టాలకు న్యాయ స్థానాల రక్షణ.
- న్యాయ వ్యవస్థ పార్లమెంటుకు లోబడి ఉండాలి.

**స్వతంత్ర భారతదేశంలో మొదటి 30 సంవత్సరాలు**

**అనుకూల ఫలితాలు**

- స్థిరమైన ప్రజాస్వామ్యం
- భిన్న ప్రయోజనాలు కలిగిన పార్టీలతో బహుళ పార్టీ వ్యవస్థ
- స్వేచ్ఛాయుత, భయంలేని వాతావరణంలో క్రమంతప్పని ఎన్నికలు
- పౌరహక్కుల రక్షణకు వ్యవస్థాగత నిర్మాణం
- పాలనాధికారుల నిష్పక్షపాతవైఖరి
- సైనిక దళాలపై పౌరనియంత్రణ
- ఐక్యత, దేశ సమగ్రతలను కాపాడి నిలుపుదల చేయడం.

**ప్రతికూల ఫలితాలు**

- ప్రాంతాల మధ్య అసమాన అభివృద్ధి – ప్రాంతీయ అసమానతల పెరుగుదల
- ఉపాధి అవకాశాల కొరత
- ప్రాథమిక విద్య, ప్రజారోగ్యానికి తక్కువ ప్రాధాన్యత
- అంటరాని వారిపై ఇంకా కొనసాగుతున్న వివక్ష
- లింగ వివక్ష

**ఆర్థిక లక్ష్యాలు :-**

- ప్రణాళిక సంఘం
- సమతుల ప్రాంతీయ అభివృద్ధి
- ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాల పట్ల శ్రద్ధ


www.bestsocialteacher.com

- ఆహార స్వయం సమృద్ధి

**వ్యాఖ్యానించే పేరాగ్రాఫ్‌లు :-**

| | | |
|---|---|---|
| - | పేజి నెం. 256 | మత ఆధారంగా ............. భయపడసాగారు. |
| - | పేజి నెం. 257 | భాషా ప్రాతిపదికన ......... వాళ్ళు భావించారు. |
| - | పేజి నెం. 257 | ప్రణాళికా రచనను నెహ్రూ ......... ఆశించాడు. |
| - | పేజి నెం. 259 | దేశం ప్రగతి సాధించాలంటే ....... పరిశ్రమలవైపుకి మళ్లింది. |
| - | పేజి నెం. 260 | 1963లో ......... కొందరు భావించారు. |
| - | పేజి నెం. 260 | అభివృద్ధి వ్యూహానికి సంబంధించిన ........ ప్రభుత్వ నియంత్రణను వ్యతిరేకించింది. |

**సమకాలీన అంశాలు :-**

- దేశాభివృద్ధికి ఏకపార్టీ ఆధిపత్యం అవసరమా - సంకీర్ణ ప్రభుత్వామా ?
- అత్యవసర పరిస్థితి - ఎంత వరకు సమంజసం.
- న్యాయ స్థానాలది పైచేయా ? లేక పార్లమెంటుదా ?
- ఇందిరా గాంధీ వంటి బలమైన నాయకుల అవసరం ఉందా ?

ప్రశంస - సున్నితత్వం

| | | |
|---|---|---|
| - | **వ్యక్తులు** | సంస్థలు / ఉద్యమాలు |
| 1. | లాల్ బహుదూర్ శాస్త్రి | మొదటి సార్వత్రిక ఎన్నికలు |
| 2. | ఇందిరా గాంధీ | ఏకపార్టీ వ్యవస్థ |
| - | బహుళపార్టీ వ్యవస్థ | రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ |
| | | పంచవర్ష ప్రణాళికలు |
| | | అలీన విధానం |
| | | హరిత విప్లవం |

**కరపత్రం:**

1. వెనుబడిన వర్గాల అభివృద్ధి దిశగా పార్టీలకు పిలుపు.
2. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణను కోరుతూ పార్టీలకు
3. జాతీయ అత్యవసర పరిస్థితి సమయంలో ప్రజాస్వామ్యం ఎదుర్కొన్న ఇబ్బందులు - పునరావృతం కాకుండా.


www.bestsocialteacher.com

**నినాదాలు :** 1. ప్రజాస్వామ్య పరిరక్షణ, 2. సమతుల అభివృద్ధి.

## 19. రాజకీయ ధోరణుల ఆవిర్భావం

## (1977–2000)

### 1977 ఎన్నికలు :-

- మొదటిసారి జాతీయ స్థాయిలో కాంగ్రెస్ ఓటమి.
- జనతా పార్టీ (సంకీర్ణ) ప్రభుత్వం – మొరార్జీదేశాయ్ ప్రధాని.
- 9 రాష్ట్రాలలోని కాంగ్రెస్ ప్రభుత్వాలను తొలగించిన జనతా ప్రభుత్వం.
- అంతర్గత కుమ్ములాటల వల్ల పడిపోయిన ప్రభుత్వం.

### 1980 ఎన్నికలు :-

- కాంగ్రెస్ పార్టీ విజయం.
- 9 రాష్ట్రాలలోని కాంగ్రేతర, జనతా ప్రభుత్వాల రద్దు.
- తమిళనాడు, పశ్చిమబెంగాల్ మినహా అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ గెలుపు.

### ప్రాంతీయ ఆకాంక్షల ఆవిర్భావం

| ఆంధ్రప్రదేశ్ | అసోం | పంజాబ్ |
|---|---|---|
| – తెలుగు ప్రజల ఆత్మగౌరవం | – అసోం బెంగాలీల మధ్య వివాదాలు | –చంఢీగడ్ తమకే చెందాలని |
| –తెలుగు దేశంపార్టీ (ఎన్.టి.ఆర్) | –బంగ్లాదేశ్ నుండి వలసలు | – 1978లో ఎస్ఎడి ఏర్పాటు |
| – పేదలకు 2కి. బియ్యం | –ఎఎసియు స్థాపన | –రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలుండాలి |
| – పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం | – అసోంగణ పరిషత్ అధికారం | – 1980లో ఎస్ఎడి ప్రభుత్వ రద్దు |
| –మద్యపాన నిషేధం | – వలసల నివారణ సాధ్యంకాలేదు | – బింద్రేన్‌వాలా వేర్పాటువాదం |
| | –అల్పసంఖ్యాక వర్గాలకు ఇబ్బందులు | –గోల్డెన్ టెంపులు ఆక్రమణ భారతసైన్యం జోక్యం |
| | | – 1984లో ఇందిరాగాంధీ హత్య |

### రాజీవ్ గాంధీ కాలం

- శ్రీలంకలో శాంతి స్థాపనకు సైన్య సహకారం
- పంచాయితీ సంస్థలలో ప్రజల క్రియాశీల భాగస్వామ్యం.
- సరళీకృత ఆర్థిక విధానం వైపు పయనం – 1985 బడ్జెట్
- "టెలికాం విప్లవం" ప్రారంభం.

**మతతత్వం**

1. 1985 షాబానో కేసు
2. ఈ కేసుకు వ్యతిరేకంగా 1986లో కొత్త చట్టం.
3. అయోధ్య – బాబ్రీ మసీదు వివాదం.
4. రాజకీయేతర నాయకత్వం కింద అనేక ప్రజాఉద్యమాలు.
5. శతఘ్నుల ముడుపులు.

**సంకీర్ణ రాజకీయాల శకం**

1. జాతీయ, ప్రాంతీయ పార్టీల సిద్ధాంతాల కలయిక – కనీస ఒప్పందాలు.
2. రాజకీయాలు, విధానాలలో సున్నితమైన వ్యవహారాలు.
3. విధాన పక్షపాతం
4. అస్థిరమైన ప్రభుత్వాలు.

   బి.జె.పి. నేతృత్వంలో ఎన్.డి.ఎ., కాంగ్రెస్ నేతృత్వంలో – యుపిఎ
5. వ్యవస్థాగత మార్పుల కార్యక్రమం – ఐఎమ్ఎఫ్

**పశ్చిమ బెంగాల్‌లో వామపక్ష ప్రభుత్వం**

- భూ సంస్కరణలు అమలు
- ఆపరేషన్ బర్గా
- పంచాయితీ రాజ్ వ్యవస్థ అమలు
- వ్యవసాయం – ఉత్పత్తి పెరుగుదల, పేదరికం తగ్గుదల.

**20వ శతాబ్దపు చివరి దశకంలో సమస్యలు**

- మండల్ కమీషన్ నివేదిక – విపి సింగ్ ప్రభుత్వ అమలు ప్రకటన
- తక్కువ కులాలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సున్నిత స్పందన

**రాజకీయాలు – మత వినియోగం**

- లౌకిక స్వరూపంపై బి.జె.పి. కొత్త చర్చ.
- సోమనాథ్ నుంచి అయోధ్యకు "రథయాత్ర"
- వి.పి. సింగ్ ప్రభుత్వానికి బి.జె.పి. మద్ధతు ఉపసంహరణ.
- 1992లో బాబ్రీమసీదు ధ్వంసం – మతకల్లోలాలు.


www.bestsocialteacher.com

**సరళీకృత ఆర్థిక విధానాలు**

- విదేశీ మారక నిల్వల తీవ్రకొరత
- సరళీకృత ఆర్థిక విధానం
- వ్యవస్థాగత మార్పుల కార్యక్రమం
- విద్య, ఆరోగ్యం, రవాణా ప్రైవేటీకరణ
- భారతదేశం ప్రపంచ మార్కెట్‌లోకి ప్రవేశం.

**వ్యాఖ్యానించే పేరాగ్రాఫ్‌లు**

పేజీ 274 : ఘర్షణలు తగ్గించి ........... ప్రభుత్వం భావించింది.

పేజీ 274 : భారతదేశానికి ఇంకొకవైపున .......... చెందాలని కోరసాగారు.

పేజీ 274 : విభిన్న భాష ............. పోషించగలుగుతాయి.

పేజీ 276 : పంజాబ్‌తో తీవ్రవాదాన్ని .....మంది పరిశీలకులు భావించారు.

పేజి 283 : దేశంలో జాతీయతాభావం ఆధారంగా ....... చర్చను ప్రారంభించింది.

**సమకాలీన అంశాలు**

1. సంకీర్ణ ప్రభుత్వాలు – అనివార్యత
2. మతతత్వం – రాజకీయాలు
3. ప్రాంతీయ తత్వం – దేశ సమగ్రత
4. భాష – జాతీయత (హిందీ వ్యతిరేక ఉద్యమం)
5. రిజర్వేషన్లు
6. అయోధ్య – బాబ్రీ మసీదు
7. సరళీకృత – ఆర్థిక విధానాలు

**ప్రశంస – సున్నితత్వం**

1. నందమూరి తారక రామారావు


www.bestsocialteacher.com

2. రాజీవ్ గాంధీ – టెలికాం రెవెల్యూషన్

3. వి.పి. సింగ్ – మండల కమీషన్

4. ఆపరేషన్ బర్గా

5. సరళీకృత ఆర్థిక విధానం

## 20. ప్రపంచ యుద్దాల తరువాత ప్రపంచం, భారతదేశం

**రెండవ ప్రపంచయుద్ధం తరువాత :**

- యుఎస్ఎస్ఆర్, పోలాండ్, యుగోస్లావియా దేశాలలో తమ జనాభాలో 20 శాతం వరకు ప్రాణనష్టం.
- యుఎస్ఎస్ఆర్‌లో 1700 పట్టణాలు, 31,000 కర్మాగారాలు, 70,000 గ్రామాలు పూర్తిగా విధ్వంసం.
- అమెరికా భూభాగం మీద యుద్ధం జరగనందువల్ల దీనికి జరిగిన నష్టం తక్కువ.

**యుద్ధం తరువాత కొత్త ప్రక్రియలు :**

- ఐక్యరాజ్య సమితి ఏర్పాటు
- ప్రచ్ఛన్న యుద్ధం
- వలస పాలన నుంచి విముక్తి.

**ఐక్యరాజ్య సమితి :**

- యుద్ధం తరువాత బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా, రష్యా, చైనాలు ఐ.రా.స. ఏర్పాటుకు ఒక పత్రాన్ని తయారు చేశాయి.
- యుద్ధాలను నివారించి, శాంతిని నెలకొల్పడం, ప్రజలందరికి మానవహక్కులు, ప్రజాస్వామ్యం మరియు పేదరికం, ఆకలి అంతమయ్యేలా చేయడానికి ప్రాధాన్యత.
- ఐక్యరాజ్య సమితి ఏర్పడినపుడు (అక్టోబర్ 24, 1945) 51 దేశాలు సభ్యులుగా ఉండగా, ప్రస్తుతం 193 దేశాలు సభ్యులుగా ఉన్నాయి.

**ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థలు, వాటి ప్రధాన కార్యాలయాలు**

అంతర్జాతీయ న్యాయం స్థానం – దిహేగ్, నెదర్‌లాండ్స్

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్లూహెచ్ఓ)– జెనీవా, స్విట్జర్‌లాండ్

ఐక్యరాజ్య సమితి విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ (యునెస్కో) – పారిస్, ఫ్రాన్స్

ఐక్యరాజ్య సమితి బాలల అత్యవసర నిధి (యునెస్కో)– న్యూయార్క్, అమెరికా

**ప్రచ్ఛన్న యుద్ధం (1945–1991) :**

- యుఎస్ఎస్ఆర్ నేతృత్వంలో కమ్యూనిస్టు శిబిరం, అమెరికా నేతృత్వంలో పెట్టుబడిదారీ శిబిరం రెండు ఒకదానితో ఒకటి నేరుగా యుద్ధంలోకి దిగకుండా, వేరే రెండు దేశాల మధ్య ఘర్షణ తలెత్తినప్పుడు ఈ అగ్రరాజ్యాలు చెరొక పక్షం వహించి తీవ్రతరం చేసేవి. సంప్రదాయ యుద్ధాలలో మాదిరి నిజమైన పోరు లేదు కాబట్టి దీన్ని ప్రచ్ఛన్న యుద్ధం అన్నారు.

**సైనిక ఒప్పందాలు :**

- 1949 లో అమెరికా ఉత్తర అట్లాంటిక్ సంధి వ్యవస్థ (నాటో) ను, కమ్యూనిస్టు దేశాలు రష్యా నేతృత్వంలో వార్సా ఒప్పందంను కుదుర్చుకున్నాయి.

**అలీనోద్యమం :**

- ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాల మధ్య సాంస్కృతిక, ఆర్థిక సహకారాన్ని ప్రోత్సహించడం, రెండు అగ్రరాజ్యాలైన యుఎస్ఎస్ఆర్ మరియు యుఎస్ఎ సైనిక కూటములలో చేరకుండా ఉండడం.

**మధ్య ప్రాచ్యం :**

- యూరప్, ఆసియా మధ్య ప్రాంతాన్ని పశ్చిమ ఆసియా లేదా మధ్య ప్రాచ్యం అంటారు.

**పశ్చిమ ఆసియా సంక్షోభం :**

- అరబ్బులు, యూదుల మధ్య ఏర్పడిన ఘర్షణలను పశ్చిమ ఆసియా సంక్షోభం అంటారు.

**జియోనిస్ట్ ఉద్యమం :**

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న యూదులను ఏకంచేసి, తమ మాతృభూమి అయిన పాలస్తీనాను తిరిగిపొంది, యూదులకు ప్రత్యేక దేశాన్ని నిర్మించడానికి యూదులలో మొదలైన ఉద్యమం.

**పాలస్తీనా విముక్తి సంఘం (పిఎల్ఓ) :**

- 1964లో జోర్డాన్ లో అరబ్బు బృందాలన్నింటినీ ఏకం చేసి ఇజ్రాయెల్‌కు కోల్పోయిన భూమిని తిరిగి పొందడమనే లక్ష్యంతో ఏర్పడింది.

**చైనాతో భారతదేశ సంబంధాలు :**

- 1949లో చైనా కమ్యూనిస్ట్ గణతంత్ర రాజ్యం అయింది.
- చైనా కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని గుర్తించిన తొలిదేశాలలో భారతదేశం ఒకటి.
- ఐక్య రాజ్య సమితిలో చైనాకు శాశ్వత సభ్యత్వం లో మన దేశం మద్దతు.
- పంచశీల ఒప్పందం – చైనా, భారతదేశాల మధ్య ఏప్రిల్ 29, 1954న.
- భారతదేశం, చైనా సరిహద్దుగా మెక్ మోహన్‌రేఖ

- 1950లో టిబెట్‌ను ఆక్రమించిన చైనా
- లడఖ్‌లోని ఆక్సాయి- చిన్ ప్రాంతం, అరుణాచల్ ప్రదేశ్‌లోని చాలా ప్రాంతం తమదని చైనా వాదన.
- దలైలామాతో సహా వేలాది మంది టిబెటన్లు భారతదేశంలో ఆశ్రమం పొందడం.
- 1962 అక్టోబర్‌లో చైనా భారతదేశంపై దండయాత్ర.

**పాకిస్తాన్‌తో భారతదేశ సంబంధం :**

- 1947లో బ్రిటిష్ ఇండియా... పాకిస్తాన్, భారతదేశాలుగా విభజన.
- కాశ్మీర్ విషయంలో రెండు దేశాల మధ్య 1947-48లో మొదటిసారిగా యుద్ధం.
- 1965లో రెండవసారి కాశ్మీర్ విషయంలో యుద్ధం, పాకిస్థాన్ ఓటమి, 1966లో తాష్కెంట్‌లో రెండు దేశాల మధ్య ఒప్పందం.
- 1971 డిసెంబర్‌లో పాకిస్థాన్‌తో యుద్ధం - బంగ్లాదేశ్ ఏర్పాటు.
- ఇందిరాగాంధీ, జుల్ఫికర్ ఆలీ భుట్టో ల నేతృత్వంలో రెండుదేశాల మధ్య సిమ్లా ఒప్పందం.

**బంగ్లాదేశ్‌తో భారతదేశ సంబంధాలు :**

- 1971లో భారతదేశ సహాయంతో పాకిస్తాన్ నుంచి బంగ్లాదేశ్ ఏర్పాటు.
- అదే సంవత్సరం భారత్‌తో 25 సం॥ల శాంతి ఒప్పందంపై సంతకం.
- బ్రహ్మపుత్ర, గంగా నదీ జలాల పంపకంపై రెండు దేశాలమధ్య విభేదాలు.
- బంగ్లాదేశ్ నుంచి చట్టవిరుద్ధంగా భారత్‌కు రావడాన్ని నిరోధించడానికి భారత్ కంచె నిర్మాణం, బంగ్లాదేశ్ అభ్యంతరం.
- తీర ప్రాంతంలో భారతదేశ పాత్రపై బంగ్లాదేశ్ అభ్యంతరం
- ఆర్థిక రంగంలో రెండు దేశాల సహకారం.
- వైపరీత్యాల నిర్వహణలో రెండు దేశాల సహకారం.

**శ్రీలంకతో భారతదేశ సంబంధాలు :**

- 1948 శ్రీలంకకు స్వాతంత్ర్యం
- తమిళం మాట్లాడే అల్ప సంఖ్యాక ప్రజల పట్ల శ్రీలంక ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై ఇరుదేశాల మధ్య విభేదాలు
- శ్రీలంక తమిళ కాందిశీకులు పెద్ద సంఖ్యలో భారతదేశానికి రావటం.
- భారత ప్రభుత్వం, శ్రీలంక మరియు తమిళులతో ఒప్పందం


www.bestsocialteacher.com

- శ్రీలంకలో శాంతిని నెలకొల్పడానికి భారతదేశం సైన్యాన్ని పంపటం.
- రాజీవ్‌గాంధీ తమిళ తీవ్రవాదులచే హత్యగావించబడడం.

## 21. సమకాలీన సామాజిక ఉద్యమాలు

**నేపథ్యం :**

20 వ శతాబ్ది తొలిసగం – జాతీయ విముక్తి పోరాటాలు
– వలస దేశాలకు స్వతంత్రం
– ఆర్థిక ప్రగతి, సంపదల యుగం
– సమాన హక్కులు కోరుతూ ఉద్యమాలు

1960 లలో అమెరికాలోని పౌరహక్కుల ఉద్యమం :

**1. ఉద్యమ కారణాలు :**

నల్లజాతి అమెరికన్లు (లేదా) ఆఫ్రో అమెరికన్ల పట్ల వివక్షత

పాఠశాలలు

బస్సులు

బహిరంగ ప్రదేశాలలో

వేరుగా ఉంచటం

**2. వేరు వేరు పాఠశాలలను వ్యతిరేకించడం :**

ఉద్యమ పద్ధతులు

సమానత్వం కొరకు

ప్రదర్శనలు

ఊరేగింపులు

పౌర నిరాకరణ (వివక్షచూపే చట్టాలను శాంతియుతంగా ఉల్లంఘించటం)

మార్టిన్ లూథర్‌కింగ్ 1 సం॥పాటు బస్సుల బహిష్కరణ

పౌరహక్కుల చట్టం

మహిళలు పాల్గొనడం అధిక సంఖ్యలో

వివక్షతతో కూడిన సేవల బహిష్కరణ (బస్సులలో వేరు వేరు సీట్లు)


www.bestsocialteacher.com

1956 బస్సులలో వివక్షతను న్యాయస్థానాలు నిషేధించాయి.

1963 ఆగష్టు 28న 2 లక్షల మంది వాషింగ్టన్‌కు ప్రదర్శనగా వెళ్లి పౌరహక్కుల చట్టం చేయాలని కోరారు.

**3. ఉద్యమ డిమాండ్లు :**

1. ఉపాధి కల్పన కార్యక్రమాలు
2. పూర్తి న్యాయమైన ఉపాధి
3. మంచి గృహ వసతి
4. ఓటు హక్కు
5. శ్వేత జాతి, నల్లజాతి పిల్లలు కలిసి చదువుకునే సమ్మిళిత విద్యా సదుపాయాలు

**4. ఉద్యమ ఫలితాలు :**

1. బస్సులలో వివక్షత నిషేధం
2. నల్లజాతీయుల హక్కులకోసం చట్టాలు తయారీ, వాటి అమలు.
3. సంస్కరణలు, మార్పుకోసం ప్రపంచ వ్యాప్త ఉద్యమాలకు ప్రేరణ
4. ఆధునిక అమెరికా బలమైన సమానత్వ ఉద్యమానికి దోహదం.

**5. ఉద్యమంలోని భిన్న దృష్టికోణాలు :**

1. శాంతియుత మార్గాలు – మార్టిన్ లూథర్ కింగ్.
2. సాయుధ ఘర్షణలు – మాల్కం ఎక్స్

**యుఎస్ఎస్ఆర్‌లో మానవ హక్కుల ఉద్యమం**

**1. ఉద్యమ కారణాలు – యుఎస్ఎస్ఆర్, తూర్పు యూరప్‌దేశాలలో :**

- స్వేచ్ఛాపూరిత బహుళపార్టీ ఎన్నికలు.
- పత్రికలకు స్వేచ్ఛ
- ప్రసార సాధనాలు అనుమతించలేదు
- ప్రజల స్వేచ్ఛాపూరిత భావ ప్రకటన
- ప్రజల కదలికలు
- ప్రజల అన్ని కార్యకలాపాలపై నియంత్రణ, నిఘా
- ప్రజలు విసిగిపోయారు.

**2. ఉద్యమ డిమాండ్లు :**

- కదలికలకు స్వేచ్ఛ
- పత్రికా స్వేచ్ఛ
- మానవ హక్కులు
- హంగేరీ, చెకొస్లవేకియా
- పోలండ్ దేశాలు యుఎస్ఎస్ఆర్
- పెత్తనం నుంచి స్వేచ్ఛ

అమెరికా, ఇంగ్లాడుతో సహా కమ్యూనిస్టు వ్యతిరేక దేశాలు ఉద్యమానికి మద్ధతు.

**3. భిన్న ధోరణులు :**

- సాధారణ ప్రజలకు మరింత స్వేచ్ఛ
- సోషలిస్టు వ్యవస్థకు అంతం పలకడం,

1. అలెగ్జాండర్ సోల్జ్ నిత్సిన్, 2. అణుశాస్త్రవేత్త-ఆంద్రే సఖరోవ్

**4. ఫలితాలు :**

1. యుఎస్ఎస్ఆర్ లో గోర్బచేవ్ నాయకత్వంలో కొత్త నాయకత్వం
2. ప్రజలకు మరింత స్వేచ్ఛ కల్పించే గ్లాస్‌నోస్ట్ సంస్కరణలు

**అణువ్యతిరేక, యుద్ధ వ్యతిరేక ఉద్యమాలు**

**ఉద్యమాలు :**

1. 1945 ఆగష్టులో హిరోషిమా, నాగసాకిలపై అణుబాంబులు
2. యుఎస్ఎ, యుఎస్ఎస్ఆర్, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి అగ్రరాజ్యాలు అణ్వాయుధ నిల్వలను పెంచటం
3. భయం గుప్పిట్లో ప్రపంచం.
4. వియత్నాం యుద్ధం
5. అమెరికా, యుఎస్ఎస్ఆర్ ల మధ్య ఆయుధ పోటీ

**ఉద్యమ పద్ధతులు :**

1. అణ్వాయుధ నిల్వలు తగ్గించాల్సిందిగా ప్రభుత్వాలపై ఒత్తిడి
2. శాంతి చర్చలు ప్రారంభించడానికి ఒత్తిడి

**చర్చలు :**


www.bestsocialteacher.com

SALT - Strategic Arms Limitation Talks

వ్యూహాత్మక ఆయుధ పరిమితి చర్యలు

**ఒప్పందాలు :**

SALT చర్చలు విఫలం

1991 START Strategic Arms Reduction Treaty

వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు ఒప్పందం

- చరిత్రలో అత్యంత పెద్ద, సంక్లిష్ట ఆయుధ నియంత్రణ ఒప్పందం
- 2001లో అమలు – 80% అణ్వాయుధాల తొలగింపు.

**ఫలితాలు :**

- 80% అణ్వాయుధాల తొలగింపు
- యుఎస్ఎస్ఆర్ రద్దు, కొత్తగా రష్యా దేశం ఏర్పాటు
- ప్రచ్ఛన్న యుద్ధానికి తెర
- మరొక ప్రపంచ యుద్ధ భయం తొలగిపోయింది.

**పర్యావరణ ఉద్యమాలు – యూరప్‌లో గ్రీన్‌పీస్ ఉద్యమం**

**గ్రీన్‌పీస్ :**

- ఒక పడవపేరు
- ముఖ్యమైన అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ
- 1971 అలాస్కా దగ్గర సముద్ర గర్భంలో అమెరికా చేపట్టిన అణుపరీక్షలకు వ్యతిరేకంగా ఉద్యమం మొదలు.
- ప్రస్తుతం 40 దేశాలలో విస్తరించి ఉంది
- ప్రధాన కార్యాలయం – ఆమ్‌స్టర్‌డాం (హాలండ్)
- వాతావరణ మార్పుపై పలు దేశాలలో ఉద్యమం

**ఉద్దేశం :**

- "అనంత వైవిధ్యతతో కూడిన జీవాన్ని భూమి పోషించే శక్తిని కాపాడటం"
- "సుస్థిర అభివృద్ధి" భావన


www.bestsocialteacher.com

- అభివృద్ధి చెందిన, చెందని దేశాల ప్రజలందరికీ న్యాయంగా ఉండే, పర్యావరణ రీత్యా దీర్ఘకాలం మనగలిగే అభివృద్ధిని కోరుకుంటోంది.

**వాతావరణ మార్పు ప్రభావం :-**

- కాలుష్యం వల్ల భూమి ఉష్ణోగ్రతలు పెరగటం
- ధ్రువ ప్రాంతాల మంచు కరిగి సముద్ర మట్టాలు పెరగటం
- తీర ప్రాంతాలు ముంపు
- వర్షపాతంలో తేడాలు (అకాల వర్షాలు, అధిక వర్షాలు, కరువులు)
- పంటనష్టం,
- వ్యవసాయాధారిత దేశాలు, ప్రజలు ప్రభావితం

## భోపాల్ గ్యాస్ దుర్ఘటన, సంబంధిత ఉద్యమాలు

**సంఘటన :**

- 1984లో భోపాల్ – యూనియన్ కార్బైడ్ కంపెనీ నుండి ఒక రాత్రి విషవాయువు ఎమ్ఐసి వెలువడి వేలాది మంది చనిపోయారు. ఇప్పటికీ వేలాది మంది బాధపడుతున్నారు.

**ఉద్యమ కారుల డిమాండ్లు :**

1. ప్రమాదానికి గురైన వాళ్ళకు వైద్య సౌకర్యం
2. అంతర్జాతీయ ప్రామాణికాల ఆధారంగా నష్టపరిహారం
3. యాజమాన్యాన్ని నేరానికి బాధ్యులుగా చేయటం
4. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా చూడటం.

**డిమాండ్ల అమలు :**

1. పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసినా, ప్రభావితమైన వ్యక్తులు ఇంకా అనారోగ్యంతో బాధపడుతున్నారు.
2. నష్టపరిహారం అంతర్జాతీయ ప్రామాణికాల ప్రకారం అందించలేదు.
3. కంపెనీ యాజమాన్యాన్ని శిక్షించలేదు.
4. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూడటానికి సరైన విధానాలు కానీ, తగినంత, నిష్పక్షపాత తనిఖీ వ్యవస్థకాని లేవు.

**నిరసనలు :**

- యూనియలన్ కార్బైడ్ (ప్రస్తుతం డౌ) కంపెనీ అమెరికాలో ఉండటం వల్ల నిరసనలు

తెలుపడం కష్టమయింది.

- అంతర్జాతీయ చట్టాలు ఉపయోగించాల్సి రావడం
- లండన్ ఒలంపిక్స్‌కు డౌ కంపెనీ స్పాన్సర్ చెయ్యడానికి వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రజల సంతకాల సేకరణ
- ఒలంపిక్ సంఘం, డౌ కంపెనీ అనైతిక సంబంధాన్ని ప్రపంచంలోని అనేక సంస్థలు ఎత్తి చూపుతున్నాయి.

### నర్మదా నదిపై ఆనకట్టలకు వ్యతిరేకంగా ఉద్యమాలు

**నర్మదా బచావో ఆందోళన్ :**

- సర్ధార్ సరోవర్ ఆనకట్ట నిర్మాణానికి వ్యతిరేకంగా తీవ్ర నిరసనలు
- అంతర్జాతీయ ఉద్యమాల వల్ల ప్రపంచ బ్యాంకు దీనికి నిధులు ఇవ్వరాదని నిర్ణయించుకుంది.

**ఫలితాలు :**ఆనకట్టలు పేదల ప్రయోజనాలకా ? ధనికులు, శక్తివంతుల కొరకా? ఆలోచింపజేసింది

- ఆనకట్ట నిర్మాణాన్ని ఆపలేక పోయినప్పటికీ అందరూ అభివృద్ధి స్వభావం గురించి ఆలోచించేలా చేసింది.
- పెద్ద కట్టడాల ప్రయోజనాల గురించి ఆలోచించేలా చేసింది.
- అభివృద్ధి వల్ల నిర్వాసితులైన ప్రజలకు తగినంత, గౌరవ ప్రదమైన నష్టపరిహారం చెల్లించే దిశలో ప్రభుత్వాన్ని ఆలోచింపచేసింది.

**ధోరణులు :**

- మూలవాసీ ప్రజల ఉద్యమం
- నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమం
- భూములు కాపాడు కోవడానికి రైతులు చేస్తున్న ఉద్యమం

### సైలెంట్ వ్యాలీ ఉద్యమం (1973-85)

- కేరళ పశ్చిమ కనుమలలో సైలెంట్ వ్యాలీ (నిశ్శబ్ద (కీచురాళ్ళు లేవు) లోయ)లో ప్రవహించే 2 నదులపై ఆనకట్ట నిర్మాణం కొరకు ప్రతిపాదన.
- అరుదైన మొక్కలు, జంతువులు అంతరించి పోతాయని విద్యావంతులు
- అరుదైన సింహపు తోకకోతి (లయన్ టేల్డ్ మకాక్)

**సంస్థ :**

- కెఎస్ఎస్‌పి - కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ - ప్రజల సమీకరణ- కోర్టుకు


www.bestsocialteacher.com

**తీర్పు :**

- కేరళ హైకోర్టు చెట్లు నరకటాన్ని ఆపేసింది

**ఫలితం :**

- ప్రభుత్వం ఆనకట్టల నిర్మాణాన్ని విరమించుకుని, సైలెంట్ వ్యాలీని 1985లో జాతీయ పార్కుగా ప్రకటించింది.

**మహిళా ఉద్యమాలు**

- ఆంధ్రప్రదేశ్ సారావ్యతిరేక ఉద్యమం
- మణిపురి మహిళా ఉద్యమం

**మానవ హక్కులు ముఖ్య అధికరణాలు :**

- అధికరణం 3 –జీవితపు, స్వేచ్ఛ, వ్యక్తిగత భద్రత హక్కు
- అధికరణం 5 –ఎవరినీ హింసకు, అవమానానికి గురి చేయకూడదు.
- అధికరణం 7 – చట్టం ముందు అందరూ సమానులే
- అధికరణం 9 – ఎవరినీ ఆకారణంగా అరెస్టు, బహిష్కారం చేయకూడదు.
- అధికరణం 10 – నిష్పక్షపాత విచారణ పొందే హక్కు
- అధికరణం 12 – ఎవరి ఏకాంతానికి, పరువు మర్యాదలకు భంగం కలిగించకూడదు.
- అధికరణం 13 (1) – దేశంలోపల సంచరించే, నివసించే హక్కు
- అధికరణం 13 (2) – సొంత దేశాన్ని వీడే హక్కు, తిరిగి చేరే హక్కు.

**మానవ హక్కుల ఉద్యమం – మణిపూర్ :**

- 1891లో మణిపూర్‌పై బ్రిటిష్ వారి నియంత్రణ
- మణిపూర్‌రాజు 1949లో మణిపూర్‌ను భారతదేశంలో విలీనం చేస్తూ ఒప్పందం. వ్యతిరేకించిన అనేక గిరిజన తెగలు
- భారతదేశంలో విలీనంను వ్యతిరేకించే వారిని నియంత్రించడానికి భారత ప్రభుత్వం సైన్యాన్ని పంపింది.
- సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం, 1958ని మణిపూర్‌లో అమలు చేసింది.
- దీని ప్రకారం వ్యక్తిపై అనుమానం వస్తే అరెస్టు చేయడానికి లేదా కాల్చిచంపడానికి భద్రతా దళాలకు అధికారం.
- నిర్భంధంలో చనిపోయిన తంగజం మనోరమ, రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు.
- మైటై భాషలో 'మైరాపైబీ' అంటే కాగడాలు పట్టుకున్న వాళ్ళు అని అర్థం.


www.bestsocialteacher.com

- ఈ ఉద్యమం 1970 చివరి కాలంలో బజారుల్లో గొడవ చెయ్యకుండా నివారించడానికి మొదలైయింది.
- ఈ ఉద్యమంలో పాల్గొన్న వారందరూ కూడా సాధారణ మహిళలే.
- సాయుధ దళాల ప్రత్యేక చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తుంది.
- సాయుధ దళాల ప్రత్యేక చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్న మహిళ 'ఇరోం షర్మిల'
- ఈ చట్టాన్ని రద్దు పరచడానికి ఉన్న అవకాశాలను పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయిన బి.పి. జీవన్‌రెడ్డిని నియమించింది.

**సామాజిక ఉద్యమంలో సారూప్య అంశాలు:**

- అన్ని వర్గాల ప్రజలు పాల్గొనడం
- ప్రత్యేక ఆశయం కోసం
- రాజకీయ పార్టీలకు దూరంగా
- తమపై రుద్దిన మార్పులకు వ్యతిరేకంగా
- సమానత్వం
- మానవ హక్కులు
- పర్యావరణం
- మార్పుకోసం

## 22. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం

**భారతదేశంలో హైదరాబాద్ రాష్ట్ర కలయిక :**

- భారతదేశానికి 1947లో బ్రిటిష్ పాలకులు స్వాతంత్ర్యం ప్రకటించిన తర్వాత హైదరాబాద్ రాష్ట్రం లేదా నిజాం సంస్థానాన్ని స్వతంత్ర రాజ్యంగా ఏర్పరచాలని నిజాం రాజు తలపోశాడు.
- 1948 సెప్టెంబర్ 13-17 మధ్య భారత ప్రభుత్వం నిజాం సంస్థానంపై 'పోలీస్ చర్య' చేపట్టి భారతదేశంలో హైదరాబాద్ రాష్ట్రం కలిసేటట్టు చేశారు.
- 1952లో హైదరాబాద్ రాష్ట్రం ప్రజాస్వామిక విధానంలో పౌరప్రభుత్వాన్ని ఏర్పరచటం జరిగింది. బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా నియామకం.
- 1953లో మద్రాస్ రాష్ట్రం నుండి ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు

**పెద్దమనుష్యుల ఒప్పందం :**

- హైదరాబాద్ రాష్ట్రం, ఆంధ్ర రాష్ట్రాలలో ఉన్న తెలుగు మాట్లాడే ప్రాంతాలను ఏకంచేయ్యాలనే ఉద్యమం.


www.bestsocialteacher.com

- కేంద్ర ప్రభుత్వ చొరవతో రెండు రాష్ట్రాల నాయకులు ఢిల్లీలో సమావేశం అయ్యి ఫిబ్రవరి 20 1956లో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు.
- ఈ ఒప్పందంపై తెలంగాణ (హైదరాబాద్ రాష్ట్రం)ను బూర్గుల రామకృష్ణారావు, ఎమ్. చెన్నారెడ్డి, జె.వి. నర్సింగరావు, కె.వి. రంగారెడ్డి, ఆంధ్ర ప్రాంతంనుండి బి. గోపాల్‌రెడ్డి, ఎన్. సంజీవరెడ్డి, జి. లచ్చన్న, ఎ. సత్యనారాయణరాజులు సంతకాలు చేశారు.
- 14 అంశాలపై మౌళికలంగా ఒప్పందం.

**ముఖ్యాంశాలు :**

1. పరిపాలనా ఖర్చు రెండు ప్రాంతాలు ఆయా నిష్పత్తిలో, తెలంగాణ రెవెన్యూ మిగులును తెలంగాణలోనే ఖర్చు చేయాలి.
2. తెలంగాణలోని విద్యా సౌకర్యాలు తెలంగాణ విద్యార్థులకు మాత్రమే.
3. 12 సం॥ల పాటు తెలంగాణలో నివసిస్తేనే ముల్కీ (స్థానికుడు)గా
4. తెలంగాణ అభివృద్ధికి 20 మంది శాసన సభ్యులచే తెలంగాణ ప్రాంతీయ మండలి ఏర్పాటు.
5. తెలంగాణలో వ్యవసాయ భూమి అమ్మకాలను ఈ ప్రాంతీయ సంఘం నియంత్రణ
6. ఉమ్మడి రాష్ట్ర మంత్రిమండలిలో 40 శాతం తెలంగాణ నుంచి 60 శాతం ఆంధ్ర నుంచి ఉండాలి.
7. ముఖ్యమంత్రి ఆంధ్రప్రాంతం నుంచి ఉంటే ఉపముఖ్యమంత్రి తెలంగాణ నుండి ఉండాలి.

**1969 ఉద్యమం :**

**1969 ఉద్యమం కారణాలు**

- పెద్దమనుష్యుల ఒప్పందం ఉల్లంఘన
- రెవెన్యూ మిగులు ఆంధ్రప్రాంతానికి తరలించటం
- ముల్కీ నిబంధనల ఉల్లంఘన
- ప్రభుత్వ రంగంలో వివక్షత

**ఉద్యమ తీరుతెన్నులు :-**

- 1969 తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల కీలకపాత్ర
- ప్రదర్శనలు, సమ్మెలు, ఆమరణ నిరాహార దీక్షలు
- వేలాది ప్రజలతో పెద్దపెద్ద ప్రదర్శనలు
- ప్రదర్శన కారులపై పోలీసుల కాల్పులు


www.bestsocialteacher.com

- అధికార సమాచారం ప్రకారం 370 మంది ప్రాణాలు కోల్పోయారు.
- తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం తెలంగాణ ప్రజాసమితి ఏర్పాటు.
- కేంద్ర ప్రభుత్వం ఎనిమిది అంశాల ప్రణాళిక విడుదల
- 1972 ఆంధ్ర ప్రాంతంలో 'జై ఆంధ్ర' ఉద్యమం
- 1973 కేంద్ర ప్రభుత్వం ఆరు సూత్రాల విధానాన్ని రూపొందించింది. పర్యవసానంగా ముల్కీ నిబంధనలు తెలంగాణ ప్రాంతీయ కమిటీలు నిలిపివేత.

**1990 తర్వాత ఉద్యమం :**

- 1989లో తెలంగాణ సమాచార ట్రస్టు ఏర్పాటు.
- 1997లో తెలంగాణ జనసభ, తెలంగాణ మహాసభ ఏర్పాటు
- 2001లో తెలంగాణ రాష్ట్రసమితి ఏర్పాటు

**కె. చంద్రశేఖరరావు నిరాహార దీక్ష –2009 :**

- 2009 నవంబర్ 29న తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షుడు కె. చంద్రశేఖరరావు సిద్ధిపేటలో ఆమరణ నిరాహార దీక్ష ప్రకటన, అరెస్ట్ చేసి జైలుకి తరలింపు.
- చంద్రశేఖర్‌రావు నవంబర్ 29నుంచి డిసెంబర్ 9 వరకు 10 రోజుల పాటు నిరాహార దీక్ష
- 2009 డిసెంబర్9న కేంద్ర హెూం మంత్రి 'ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను' ప్రారంభిస్తామని ప్రకటన.
- దాంతో చంద్రశేఖర రావు దీక్ష విరమణ
- ఆంధ్ర రాజకీయ నాయకుల ఒత్తిడితో 2009 డిసెంబర్ 23న కేంద్రం రాష్ట్ర ప్రకటన ఉపసంహరణ.
- రాష్ట్రాన్ని సాధించుకోవడానికి సామన్య ప్రజలను సమీకరిస్తూ స్వయం ప్రతిపత్తిగల, పార్టీయేతర అనేక సంస్థలు తమ కార్యకలాపాలను కొనసాగించాయి. ఇవన్నీ సమాజంలోని వివిధ వర్గాల ప్రజలను ఉద్యమంలోకి తెచ్చాయి.
- అన్ని పార్టీలను సంస్థలను ఐక్యం చేసి ఒక తాటిమీదకు తీసుకురావడానికి తెలంగాణ ఐక్య కార్యాచరణ సంస్థగా (టిజెఎసి)గా ఏర్పడ్డారు.

**టి జె ఎ సి నేతృత్వంలో చేపట్టిన ముఖ్యమైన ఆందోళనలు**

- సహాయ నిరాకరణ ఉద్యమం
- మిలియన్ మార్చ్
- సకల జనుల సమ్మె (42 రోజుల పాటు)


www.bestsocialteacher.com

- సాగర హారం (హుస్సేన్‌సాగర్ చుట్టూ మానవహారం)
- సంసద్ యాత్ర (ఛలో పార్లమెంట్)
- చలో అసెంబ్లీ

**తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు :**

- 2013లో కేంద్రంలోని యుపిఎ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించింది.
- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని విభజిస్తూ పార్లమెంట్ బిల్లుని ఆమోదించి 2014 జూన్ 2ను తెలంగాణ ఆవిర్భావ దినంగా ప్రకటించింది.

## మాదిరి ప్రశ్నలు

### 1.భారతదేశం: భౌగోళిక స్వరూపాలు

1.హిమాలయాలకు భారతదేశ శీతోష్ణస్థితికి మధ్యగల అవినాభావ సంబంధాన్ని వివరించండి.

2.థార్ ఎడారిలో మీరు నివసిస్తున్నట్లుగా ఊహించుకొని అక్కడి వాతావరణాన్ని వివరించండి.

3. మైదానాలే ప్రజలు నివసించడానికి అనుకూలంగా ఉంటాయా? వివరించండి.

4. టెరాయి ప్రాంతంలో ఉన్న అడవులు తగ్గిపోవడానికి గల కారణాలేవి?

### 2.అభివృద్ధి భావనలు

5.వ్యక్తులకు ఆదాయం మాత్రమే కాకుండా ఇతర లక్ష్యాలు ఎందుకు అవసరమవుతాయి?

6.మానవాభివృద్ధి నివేదిక జాతీయాదాయానికి ఏవిధంగా భిన్నమైనది?

7.పురోగతిలో అభివృద్ధిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర విద్యావ్యవస్థ మెరుగుకోసం నీవిచ్చే సూచనలేవి?

8.హిమాచల్ ప్రదేశ్ లోని పిల్లలు పాఠశాలలకు ఉత్సాహంగా రావడానికి గల కారణాలను తెల్పుము.

### 3.ఉత్పత్తి, ఉపాధి

9.స్థూల దేశీయోత్పత్తిని అంచనా వేసేటప్పుడు అంత్య వస్తువుల విలువనే ఎందుకు తీసుకోవాలి?

10.ఇటీవలి కాలంలో మన దేశంలో వ్యవసాయ రంగం క్షీణించి పారిశ్రామిక సేవారంగాలు అభివృద్ధి కావడానికి గల కారణాలేవి?

11.ప్రజలు వ్యవస్థీకృత రంగంలో పనిచేయాలని కోరుకుంటారా లేదా అవ్యవస్థీకృత రంగం లోనా?మీ కారణాలను తెల్పండి.

12.మన దేశంలోని ప్రజలందరికీ ఉపాధి అవకాశాలు కల్పించడానికి నీవిచ్చే సూచనలేవి?


www.bestsocialteacher.com

## 4. భారతదేశ శీతోష్ణస్థితి

13. వ్యాపార పవనాల వల్ల ఏర్పడే పరిణామాలేవి? వివరించండి.

14. భారతదేశంలో శీతాకాలంలో వాతావరణం ఏవిధంగా ఉంటుందో వివరించండి.

15. బంగాళాఖాతంలో అల్పపీడన పరిస్థితులు ఎప్పుడు ఏర్పడుతాయి? వాటివల్ల ఎదురయ్యే పరిణామాలేవి?

16. మానవకారణంగా భూగోళం వేడెక్కడం వల్ల భారతదేశం ఎదుర్కోబోయే సమస్యలను పేర్కొనుము.

## 5. నదులు నీటివనరులు

17. హిమాలయ నదులు ద్వీపకల్ప నదులకు మధ్యగల ప్రధాన తేడాలేవి? వివరించండి.

18. నీటి నిల్వలకు భూఅంతర్భాగంలో ప్రవహించే నీటికి గల సంబంధాన్ని తెల్పండి.

19. తుంగభద్ర నది నీటి వినియోగంలో జరిగిన ప్రధాన లోపాలేవి? వివరించండి.

20. మీ ప్రాంతంలో నీటి హేతుబద్ధ, సమ వినియోగానికి తగిన సూచనలిమ్ము.

## 6. భారతదేశం – ప్రజలు

21. లింగనిష్పత్తిలోని తేడాలకు, స్త్రీల పట్ల వివక్షతకు మధ్య ఏమైనా సంబంధమున్నదా? వివరించండి.

22. భారతదేశంలో మరణాల శాతం ఘననీయంగా తగ్గడానికి గల కారణాలేవి?

23. ఫెర్టిలిటీ శాతం అంటే ఏమిటి?

24. భారతదేశంలో అధిక జనసాంద్రత గల ప్రాంతాలకు ఉదాహరణలివ్వండి.

## 7. ప్రజలు నివాస ప్రాంతాలు

25. వృత్తి పనివారిని పట్టణ ప్రాంతాలలో నివసించేలా పాలకులు ప్రోత్సహించడానికి గల కారణాలేవి?

26. ఢిల్లీ వంటి పట్టణాలలో మాస్టర్ ప్రణాళికలను ఎందువల్ల అమలుపరచలేకపోయారు?

27. పట్టణీకరణ వల్ల ఎదురయ్యే సమస్యలేవి? వాటి నివారణకు నీవు సూచించే పరిష్కార మార్గాలను తెలుపుము.

## 8. ప్రజలు–వలసలు

28. కుటుంబం వలస వెళ్లడం వలన పిల్లల చదువుపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతుంది?

29. గ్రామీణ ప్రాంతాలనుంచి పట్టణ ప్రాంతాలకు వలసలను ఆపడానికి నీవిచ్చే సూచనలేవి?


www.bestsocialteacher.com

30. భారతదేశం నుంచి అంతర్జాతీయ వలసలు వెళ్లేవారు తీసుకోఫవాలసిన జాగ్రత్తలేవి?

31. దేశ సరిహద్దుల వెంబడి జరిగే అంతర్జాతీయ వలసలవల్ల దేశం ఎలాంటి సమస్యలను ఎదుర్కొంటుంది? వివరించండి .

### 9. రాంపురం: గ్రామ ఆర్థికవ్యవస్థ

32. రాంపురం గ్రామంలోని రైతులు చిన్నకమతాలలోనే సాగును ఎందుకు నిర్వహిస్తున్నారు?

33. రాంపురం గ్రామం లోని రైతులతో మీ ప్రాంత రైతులను పోల్చి వారు వ్యవసాయానికి పెట్టుబడిని ఎలా సమకూర్చుకుంటున్నారో తెలియజేయండి.

34. గ్రామాలలో వ్యవసాయేతర పనులు రైతులకు ఎలా ఉపయోగకరంగా ఉంటాయి? వివరించండి.

### 10. ప్రపంచీకరణ

35. బహుళజాతి సంస్థలు ఉత్పత్తిని ఎలా అనుసంధానం చేస్తాయో వివరించండి.

36. ప్రపంచీకరణలో సాంకేతిక పరిజ్ఞానం యొక్క పాత్రను విశ్లేషించండి.

37. న్యాయమైన ప్రంచీకరణకోసం పోరాటం ఎందుకు అనివార్యమైంది?

### 11. ఆహారభద్రత

38. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో ఆహారఉత్పత్తి పెరిగింది. కానీ అందరికీ ఆహారం అందుబాటులోకి రాలేదు. దీనికి గల కారణాలను తెల్పండి.

39. వ్యవసాయ వైవిధ్యీకరణకు ఆహార అందుబాటుకు గల సంభందమేమిటి?

40. పోషకాహార లోపాలను నివారించడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవాలి?

### 12.సుస్థిర అభివృద్ధి – సమానత

41. దేశ అభివృద్ధిని కొలవడంలో మానవాభివృద్ధి నివేదిక తలసరి ఆదాయం కంటే ఏవిధంగా భిన్నమైనది.

42. పర్యావరణం – ప్రజలు – అభివృద్ధికి మధ్యగల సంబంధాన్ని వివరించండి.

43. సమానతతో కూడిన సుస్థిర అభివృద్ధికై నీవిచ్చే సూచనలేవి?

## 13. ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం (1900–1950)–I

1. రెండవ ప్రపంచ యుద్ధానికి బీజాలు వర్సెయిల్స్ ఒప్పందంలోనే పడ్డాయి. దీనిని నీవు సమర్థిస్తావా? ఎందుకు?
2. జర్మనీకి, రష్యాకు మధ్య సిద్ధాంత వైరుధ్యాలలో గల తేడాలేవి?
3. ఐక్యరాజ్య సమితి కూడా బలమైన దేశాల చేతిలో కీలు బొమ్మగా మారకుండా ఉండడానికి నీవిచ్చే సూచనలేవి?

## 14. ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం (1900–1950)–II

4. అక్టోబర్ విప్లవం ఆనుకోకుండా జరిగింది కాదు అనడానికి కారణాలను తెల్పండి.
5. సోవియెట్లు, బోల్షివిక్కులకు మధ్య తేడా ఏమిటి?
6. సోవియెట్ రష్యా ను బలమైన శక్తిగా రూపొందించడంలో స్టాలిన్ పంథా లెనిన్ కు భిన్నంగా ఎలా ఉంది?
7. ఆర్థిక మాంద్య పునరావాస కార్యక్రమాలు సంక్షేమ రాజ్యం అన్న భావనను ఎలా పెంపొందించాయి?

## 15. వలస పాలిత ప్రాంతాలలో జాతి విముక్తి ఉద్యమాలు

8. సన్‌యెట్‌సేన్ భావాలు మావో జెడాంగ్ భావాలకు మధ్య సైద్ధాంతిక భేదాలేవి?
9. వియత్నాం పోరాటంలో విద్య ప్రధాన భూమికను ఎలా పోషించింది?
10. స్వాతంత్ర్య పోరాటానంతరం నైజీరియా వలసపాలనలోకి వెళ్లడానికి దారి తీసిన పరిస్థితులను పేర్కొనండి.

## 16. భారతదేశ జాతీయోద్యమం –దేశవిభజన, స్వాతంత్ర్యం: 1939–947

11. నౌకాదళ కేంద్రీయ సమ్మె సంఘం డిమాండ్లు ఏవి?
12. ముస్లిం లీగు పాకిస్తాన్ కోసం దారితీసిన పరిస్థితులను వివరించుము.
13. ముస్లిం లీగు పాకిస్తాన్ కోసం డిమాండ్ చేసిన సమయంలో కాంగ్రెస్ వైఖరిని వివరించండి.

## 17. స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం

14. రాజ్యాంగం ఏయే విధులను నిర్వర్తిస్తుంది?
15. భారతరాజ్యాంగం ప్రకారం భారతదేశం సామాఖ్య వ్యవస్థను కలిగి ఉందా లేదా ఏకకేంద్ర వ్యవస్థను కలిగి ఉందా? వివరించండి.
16. రాజ్యాంగం లోని ఏ భాగాన్నైనా సవరించవచ్చునా? ఎందుకు? వివరించండి.

## 18. స్వతంత్ర భారతదేశం (మొదటి ముప్పై సంవత్సరాలు 1947–1977)

17. మొదటి పంచవర్ష ప్రణాళికలో నెహ్రూ గారు వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేయాలని కాంక్షించడానికి గల కారణాలేవి?

18. మొరార్జీదేశాయ్ గారు దేశ ప్రధాని కాగానే ఎదుర్కొన్న ప్రధాన సమస్యలేవి?

19. ఇందిరాగాంధీ గారి వైఖరి వామపక్ష పంథావైపు మరలడం వల్ల ఎలాంటి ఫలితాలను సాధించింది?

## 19. రాజకీయధోరణుల ఆవిర్భావం : 1977–2000

20. అత్యవసర పరిస్థితి అనంతరం భారత సమాఖ్య వ్యవస్థకు విఘాతం కలిగించిన అంశాలేవి?

21. అసోం ఉద్యమానికి పంజాబ్ ఉద్యమానికి మధ్యగల ప్రధాన తేడాలేవి?

22. ఉన్నతస్థాయిలో అవినీతి భారత ప్రజాస్వామ్య స్ఫూర్తిని ఎలా దెబ్బతీస్తుందో వివరించండి.

:

## 20. ప్రపంచ యుద్ధాల తరువాత ప్రపంచం, భారతదేశం

23. పశ్చిమాసియా సంక్షోభ పరిష్కారానికి నీవిచ్చే సూచనలేవి?

24. భారతదేశం పొరుగు దేశాలతో సంబంధాలలో నీకు నచ్చిన అంశాలేవి? ఎందుకు?

25. అగ్రరాజ్యాలు రెండుగా చీలిన సమయంలో అలీనోద్యమం ప్రపంచశాంతి స్థాపనకు ఏమైనా కారణభూతమయ్యిందా లేదా? వివరించండి.

## 21. సమకాలీన సామాజిక ఉద్యమాలు

26. అమెరికాలో నల్లజాతి అమెరికన్లు సమకాలీన హక్కుల సాధనలో ఎలా విజయవంతమయ్యారో వివరించండి.

27. వియత్నాం యుద్ధాన్ని అమెరికా ప్రజలు కూడా వ్యతిరేకించడానికి గల కారణాలేవి?

28. గ్రీన్‌పీస్ ఉద్యమ లక్ష్యాలేవి?

## 22. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం

29. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1969 లో తెలంగాణ ఉద్యమం చెలరేగడానికి గల కారణాలను వివరించండి.

30. మలిదశ తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజల ఆశలు ఆకాంక్షలను పేర్కొనుము.

31. తెలంగాణ ఉద్యమ సమయంలో ఏర్పడిన జెఎసి ల ఆవిర్భావాన్ని తెల్పండి.

32. తెలంగాణ ఉద్యమంలో కవులు కళాకారులు నిర్వహించిన పాత్రను వివరించండి.


www.bestsocialteacher.com

**మ్యాప్ డ్రాయింగ్ కై సూచనలు**: భారతదేశ పటం లేదా తెలంగాణ పటం పై సమాన కొలతలుగల చతురస్రాలను గీసి వాటిని గమనిస్తూ గీయాలి. సాధ్యమైనంతవరకు 5 గళ్లకన్నా ఎక్కువ కాకుండా చూసుకోవాలి. ఒక చతురస్రం లో నుండి మరొక చతురస్రంలోకి గీతలు ఏవధంగా కదులుతున్నాయో బాగా గుర్తుంచుకోవాలి. ఆ విధంగా సరియైన కొలతలు గల పటాన్ని గీయవచ్చును.